# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక




సంపుటి : 01 | సంచిక : 10 | బుధవారం,- ఆగస్టు -19 -,2026 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | పేజీలు: 12 | వెల: అమూల్యం/-

## 'ఎక్స్' వేదికగా విషెస్ తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



దేశ ప్రగతికి మీరే మార్గదర్శి.. నిర్మలా సీతారామన్‌కు

సీఎం చంద్రబాబు బర్త్‌డే విషెస్

దేశ ప్రగతికి మీ మార్గనిర్దేశం కొనసాగాలని ఆకాంక్ష

సంపూర్ణ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రార్థన

ఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నేడు ఆమె పుట్టినరోజు సందర్భంగా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన ఓ ప్రత్యేక సందేశాన్ని పోస్ట్ చేశారు. నిర్మలా సీతారామన్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ చంద్రబాబు ట్వీట్ చేశారు. "గౌరవనీయ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు అచంచలమైన మిగతా..2లో

## మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి



రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని మండిపాటు

పెద్ద తప్పు చేసి క్షమాపణల చెబితే ప్రజల బాధలు తీరవని వ్యాఖ్య

కల్యాణలక్ష్మి పథకాన్ని సంతానలక్ష్మి పథకంగా మార్చేశారని మండిపాటు

హైదరాబాద్: సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో మిగతా..2లో

## హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో వర్షం ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణకు వర్ష సూచన



- జూబ్లీహిల్స్ , బంజారాహిల్స్ , ఫిల్మ్ నగర్ , పంజాగుట్ట వర్షం
- ఉత్తర తెలంగాణలో ఇవాళ, రేపు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు
- గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు

ఢిల్లి : ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై హైదరాబాద్ నగరంలో పలుచోట్ల వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్ , బంజారాహిల్స్ , ఫిల్మ్ నగర్, పంజాగుట్ట, బోరబండ, ఎర్రగడ్డ, అమీర్ పేట్ , ఎస్ .ఆర్ .నగర్, సనత్ నగర్, యూసఫ్ గూడ, కృష్ణానగర్, మధురానగర్ సహా పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. సాయంత్రం ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది కలిగింది. పలుచోట్ల వాహనాలు నెమ్మదిగా ముందుకు కదిలాయి. ఉత్తర తెలంగాణకు వర్షసూచన : ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఇవాళ, రేపు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

# బీజేపీకి అనుబంధ సంస్థగా మారిన ఎన్నికల సంఘం

- 2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ
- కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు.
- ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు.



హైదరాబాద్, ఆగస్టు18: 2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు. ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్‌తో చాలా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసీ ఉదాసీనంగా చూడటం కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ 3.38 కోట్ల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. ఎఎస్‌బీడీల పేరుతో 22 శాతం ఓట్లు తొలగించారని చెప్పారు. ఓట్ల తొలగింపునకు ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని అన్నారు. పేద ప్రజల ఓట్లు తొలగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలను 35 వేల మందిని నియమించిందని తెలిపారు. మిగతా..2లో

## మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇస్తాం



- భూ లక్ష్మి పథకం కింద పేదలకు ఎకరం చొప్పున ఇస్తామన్న కవిత
- రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలేనని విమర్శ
- రాష్ట్రంలో రేవంత్, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ సాగుతోందని ఆరోపణ

హైదరాబాద్ : తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కావచ్చు కానీ, పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి అంటే పంచప్రాణాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా పేదల అసైన్డ్ భూములనే లాక్కుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాహిల్స్‌లోని మిగతా..2లో

## నీట్' విద్యార్థులపై పోలీసు చర్యలు విచారణకు హైపవర్ కమిటీ ఏర్పాటు



- నీట్ నిరసనల వేళ విద్యార్థులపై పోలీసు చర్యలు
- విచారణకు హైపవర్ కమిటీ ఏర్పాటు చేయనున్న సుప్రీంకోర్టు

ఢిల్లి : దిల్లీలో నీట్ నిరసనల సందర్భంగా విద్యార్థులను చెదరగొట్టేందుకు పోలీసులు అతిగా చర్యలు తీసుకున్నారనే ఆరోపణలపై విచారణ చేసేందుకు ఒక హైపవర్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సుప్రీంకోర్టు మంగళవారం తెలిపింది. ఇందులో రిటైర్డ్ న్యాయమూర్తులు,

## 2027 అసెంబ్లీ ఎన్నికల వేళ యూపీ, పంజాబ్ , గుజరాత్‌కు బీజేపీ ఇన్‌ఛార్జ్‌లు

- పంజాబ్ బాధ్యతలు సతీశ్ పూనియాకు- గుజరాత్ ఇన్‌ఛార్జ్‌గా తరుణ్ చుగ్
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ కీలక నియామకాలు



ఢిల్లి : వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ ఇప్పటి నుంచి వ్యూహాలను పదును పెడుతోంది. ఉత్తర్ ప్రదేశ్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మంగళవారం ఆయా రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌లు, కో-ఇన్‌ఛార్జ్‌లను నియమించారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ వెల్లడించింది. ఈ మేరకు బీజేపీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఉత్తర్‌ప్రదేశ్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా రాజ్యసభ ఎంపీ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డేను నియమించారు. కో-ఇన్‌ఛార్జ్‌గా జాతీయ కార్యదర్శి జగదీశ్ ఈశ్వర్‌భాయ్ పటేల్‌కు బాధ్యతలు అప్పగించారు. దేశ రాజకీయాల్లో కీలక రాష్ట్రంగా ఉన్న యూపీలో 2027 అసెంబ్లీ ఎన్నికల నేథ్యంలో సంస్థాగత వ్యవహారాలు, పార్టీ శ్రేణుల సమన్వయం, ఎన్నికల వ్యూహంపై తావ్డే బృందం దృష్టి పెట్టనుంది. ఇక పంజాబ్ రాష్ట్ర భాజపా ఇన్‌చార్జ్‌గా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సతీశ్ పూనియాను నియమించారు. అలాగే గుజరాత్ బాధ్యతలను రాజ్యసభ సభ్యుడు, మిగతా..2లో

# విద్యార్థుల మాట ప్రభుత్వం వినడం సంతోషకరంగా ఉంది

- విద్యార్థులు, ఝార్ఖండ్ ప్రభుత్వం మధ్య ఏకాభిప్రాయం కుదరడంపై రాహుల్ గాంధీ హర్షం
- విద్యార్థుల భవిష్యత్తుకు న్యాయం జరిగేలా దేశవ్యాప్తంగా వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉందని వెల్లడి



ఢిల్లి : ఝార్ఖండ్ ప్రభుత్వం, విద్యార్థుల మధ్య చర్చలు సఫలం కావడం పట్ల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ చర్చల మార్గాన్ని ఎంచుకోవడం, విద్యార్థులు సంయమనం పాటించి తమ డిమాండ్లను ఆమోదించేలా చేసుకోవడం సరైన విధానమని ప్రశంసించారు. విద్యార్థులను వెనక్కి లాగడానికి బదులుగా వారిని ముందుకు నడిపించే వ్యవస్థను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. "ఝార్ఖండ్ విద్యార్థులు మిగతా..2లో

## డ్రోన్ సిటీతో ప్రత్యక్షంగా 5 వేలు, పరోక్షంగా 25 వేల ఉద్యోగాలు

మంత్రి రామ్మోహన్ నాయుడు



- డ్రోన్ సిటీ ఏర్పాటుకు ఇప్పటివరకు రూ. 130 కోట్ల పెట్టుబడులు
- రెండు, మూడు సంవత్సరాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసే దిశగా చర్యలు
- డ్రోన్ సిటీ ఏర్పాటుతో యువతకు చాలా అవకాశాలు

అమరావతి : కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పాలకొలను వద్ద ఏర్పాటు చేస్తున్న డ్రోన్ సిటీలో పెట్టుబడులు, పరిశ్రమలపై కేంద్ర విమానయాన శాఖ మంత్రి

## అక్టోబర్‌లోగా స్థానిక సంస్థల ఎన్నికలు

# బీసీ రిజర్వేషన్ల అమలుకు కేబినెట్ ఆమోదం

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలే ప్రధాన అజెండాగా భేటీ
- పరిశ్రమలు, ఐటీ, ఇంధనం, పర్యాటక రంగాలపై చర్చ



అమరావతి : స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.1 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించింది. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన సుమారు రూ.16,500 కోట్ల నిధులు మురిగిపోకుండా అక్టోబర్‌లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఏపీ పంచాయతీరాజ్ చట్టం-1994 నిబంధనల ప్రకారం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. న్యాయపరమైన అంశాల్లో ఉన్న 23 మునిసిపాలిటీల విలీనాన్ని తర్వాత పరిశీలిద్దామని, ముందుగా అన్ని స్థానిక సంస్థల్లో ఎన్నికలు నిర్వహిద్దామని స్పష్టం చేశారు. మేయర్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని, పాత విధానంలో ఒక్క డిప్యూటీ మేయర్ పదవికే పరిమితం కావాలని నిర్ణయం తీసుకుంది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు ఉండదని, ప్రస్తుతం అమల్లో ఉన్న రిజర్వేషన్లే కొనసాగుతాయని స్పష్టం చేసింది. బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ మిగతా..2లో

## పెట్టుబడుల్లో ఏపీ దూకుడు..

# దేశంలోనే 2వ స్థానం

### చంద్రబాబు విజన్ వల్లేనన్న మంత్రి లోకేశ్



- నూతన పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీకి దేశంలో 2వ స్థానం
- కేవలం 24 నెలల్లోనే 9వ స్థానం నుంచి రెండో ర్యాంకుకు చేరిన రాష్ట్రం
- సీఎం చంద్రబాబు నాయకత్వమే కారణమన్న మంత్రి లోకేశ్
- స్పష్టమైన విజన్, పారదర్శక పాలనే విజయానికి మూలమని వెల్లడి
- ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టి ఇప్పుడు ఏపీపై ఉందని వ్యాఖ్య

అమరావతి : నూతన పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## పెట్టుబడుల్లో ఏపీ దూకుడు.. దేశంలోనే 2వ స్థానం

దేశంలోనే రెండో స్థానానికి చేరుకుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కేవలం 24 నెలల వ్యవధిలోనే రాష్ట్రం 9వ స్థానం నుంచి 2వ స్థానానికి ఎగబాకిందని ఆయన వెల్లడించారు. ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వం వల్లే సాధ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్, పారదర్శక పాలన, వ్యాపార నిర్వహణలో వేగం (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) వంటి అంశాలే ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి మూలస్తంభాలుగా నిలుస్తున్నాయి" అని వివరించారు. రాష్ట్రం వేగంగా పారిశ్రామిక శక్తిగా ఎదుగుతుండటం గర్వకారణమని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సానుకూల వాతావరణంతో ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని లోకేశ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఫలితాలను అందిస్తుండటంతో, ఇప్పుడు ప్రపంచం చూపు ఏపీ వైపు ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

## బీజేపీకి అనుబంధ సంస్థగా మారిన ఎన్నికల సంఘం

కానీ ఈసీ మాత్రం13,100 మందిని ఇచ్చినట్లు చూపిస్తుందని చెప్పారు. సామాన్యుడి ఓటు తొలగించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా ఈసీపై నిప్పులు చెరిగారు. 2002లో ఓటు వేసి ఉండాలని కండిషన్‌తో చాలా మంది ఎనుమరేషన్ పామ్స్ ఇవ్వలేక పోయారని చెప్పుకొచ్చారు. దీంతో వారిని కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని వివరించారు. అన్ మ్యాపుడ్ ఓట్లు 32,37000 ఉన్నాయని అన్నారు. అలాగే 60,50,000 ఓట్లు సందేహంగా ఉన్నాయని చూపిస్తున్నారని పేర్కొన్నారు. దాంతో 92 లక్షల ఓట్లు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదనతో అన్నారు. 1.60 కోట్ల ఓట్లు ఎందుకు క్వచ్చన్ మార్క్ పెట్టారో చెప్పాలంటూ ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. దేశంలో ఓటు హక్కును తొలగించే అధికారం మీకు ఎవరు ఇచ్చారంటూ ఈసీని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రతి పౌరుడి ఓటు కాపాడాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోందని అన్నారు. తెలంగాణలో ఎస్ఐఆర్‌కు ఇంకా సమయం ఇవ్వాలని ఈసీని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పించాలని ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు.

## మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇస్తాం

పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సోదరులు, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ, రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం దాదాపు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కుందని, ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లుగా పేదల అసైన్డ్ భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి 'మేకవన్నె పులి' లాంటి వారని... ఆయన చెప్పేది సామాజిక న్యాయం అయితే, చేసేది ఆటవిక న్యాయమని విమర్శించారు. కేబినెట్ తో పాటు ప్రభుత్వ సలహాదారులు, ఆర్టీఐ కమిషనర్ల నియామకాల వరకు బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయం నడుస్తోందని మండిపడ్డారు.

## మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి

జరిగిన పెద్ద తప్పిదానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించకపోతే... ముఖ్యమంత్రి, మంత్రులు కలిసే ఈ భూదందా చేశారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయని వ్యాఖ్యానించారు. పెద్ద తప్పు చేసి ఇప్పుడు క్షమాపణలు చెబితే ప్రజల బాధలు తీరవని, అసలు ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చమని ఆదేశించింది ఎవరో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పులను అధికారుల మీదికి నెట్టి తప్పించుకోవాలని చూడటం సరికాదని, వారు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ కూడా పనిచేయడం లేదని విమర్శించారు. భూములను నిషేధిత జాబితాలో పెట్టింది ప్రభుత్వమే కాబట్టి, ప్రజల నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకోకుండా వెంటనే ఆ జాబితా నుంచి తొలగించాలని హరీశ్ రావు స్పష్టం చేశారు. 2008లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యూఎల్సీని రద్దు చేయడంతో ఆ స్థలాలు పట్టా భూములుగా మారాయని... అలాగే జీఓల ద్వారా మినహాయింపు పొందిన హెచ్ఎండీఏ, హుడా భూములను కూడా ఇప్పుడు 22 లో చేర్చి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కల్యాణలక్ష్మి పథకం 'సంతానలక్ష్మి'గా మారిపోయిందని, పెళ్లి సమయానికి అందాల్సిన సాయం పిల్లలు పుట్టిన తర్వాత గానీ రావడం లేదని ఎద్దేవా చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తప్పు చేసిన కాంగ్రెస్ నేతలను చట్టపరంగా బాధ్యులను చేస్తామని హెచ్చరిస్తూ, 22ఏ భూముల అంశంపై కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీ వేదికగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

## హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో వర్షం - ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణకు వర్ష సూచన

కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడే అవకాశమున్నట్టు తెలిపింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఎల్లుండి అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. రాగల రెండు రోజులు కింది స్థాయి ఉపరితల గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని వెల్లడించింది.

## 'ఎక్స్' వేదికగా విషెస్ తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

శక్తితో దేశ ప్రగతికి మార్గనిర్దేశం చేస్తూ, సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ప్రార్థిస్తున్నాను" అని చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. నిర్మలా సీతారామన్ పుట్టినరోజు కావడంతో ప్రధానమంత్రితో పాటు పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ, వ్యాపార రంగ ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## 'నేను ఎమ్మెల్యే అయ్యేనాటికి అమిత్ షా పుట్టనేలేదు'- ఖర్గే ఘాటు వ్యాఖ్యలు

**అమిత్ షాపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు- తాను ఎమ్మెల్యే అయ్యే నాటికి అమిత్ షా చిన్నపిల్లాడు అంటూ వ్యంగ్యాస్త్రాలు- స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర ఏంటని ప్రశ్న**

ఢిల్లీ : బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు చేశారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయానికి అమిత్ షా ఇంకా పుట్టలేదని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ నేతల పాత్రను గుర్తుచేస్తూ, దేశభక్తి గురించి తమకు పాఠాలు చెప్పే హక్కు బీజేపీకి లేదని వ్యాఖ్యనించారు. దక్షిణ గోవాలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఖర్గే ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'బీజేపీ పదేపదే గాంధీ కుటుంబం సోనియా గాంధీ గురించి ప్రస్తావిస్తోంది. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికే అమిత్ షా ఇంకా పుట్టలేదు. ఆయన వయసెంత? 57 లేదా 58 ఏళ్లా? 56-58 ఏళ్ల వయసున్న నాయకులు మాకు దేశభక్తి గురించి చెబుతున్నారు. గాంధీజీ తన జీవితాన్నే దేశ స్వాతంత్ర్యం కోసం అంకితం చేశారు. నెహ్రూ 14 ఏళ్ల పాటు జైలులో గడిపారు. అలాంటి చరిత్ర కాంగ్రెస్‌కు ఉంది. దేశ స్వాతంత్ర్యం కోసం తమ నాయకులు పోరాడారు. మరి బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ నుంచి ఏ నాయకుడు స్వాతంత్ర్యం కోసం పోరాడారు? దేశభక్తి ఉంటే ఐక్యత గురించి బీజేపీ మాట్లాడాలి. ప్రజలను విడదీయడం, ఘర్షణలకు కారణమవడం దేశభక్తి కాదు. మత సామరస్యం, లౌకికవాదం, ప్రజల మధ్య ఐక్యతను బలోపేతం చేయడమే నిజమైన దేశభక్తి' అని ఖర్గే వ్యాఖ్యానించారు. 'మతం పేరుతో విభజన సరికాదు' లో తన బహిరంగ సభ జరిగిన ప్రాంతంలో శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించడాన్ని కూడా ఖర్గే ప్రస్తావించారు. లక్షలాది మంది సమక్షంలో తాను ప్రసంగించిన తర్వాత అక్కడ శుద్ధీకరణ చేయడమేంటని ప్రశ్నించారు. ఇది ఏ మతం బోధించే విలువ అని నిలదీశారు. మతరం పేరుతో ప్రజల మధ్య విభజన సృష్టించకూడదని అన్నారు. ఆర్ ఎస్ ఎస్ సిద్ధాంతకర్త ఎంఎస్ గోల్వాల్కర్, ఇతర గురువులు ఇలాంటివే బోధించరా అని ప్రశ్నించారు.

### '56 ఏళ్ల ప్రజాజీవితం కాంగ్రెస్ వల్లే'

తాను దాదాపు 56 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉన్నానని ఖర్గే తెలిపారు.తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, నాలుగుసార్లు లోక్ సభ సభ్యుడిగా, రెండు సార్లు రాజ్యసభ ఎంపీగా పనిచేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇదంతా తనకు కాంగ్రెస్ వల్లే వచ్చిందని తెలిపారు. చిన్నతనంలోనే తల్లి, సోదరుడు, సోదరిని కోల్పోయానని చెప్పారు. తన ఇల్లు కూడా దగ్ధమైందని, అయినప్పటికీ తాను వెనక్కి తగ్గకుండా ప్రజాజీవితంలో కొనసాగుతున్నానని అన్నారు. తనకు లభించిన అన్ని రాజకీయ అవకాశాలు కాంగ్రెస్ పార్టీ వల్లేనని పేర్కొన్నారు.

### 'గోవాలో ఫిరాయింపులతో ప్రభుత్వం'

ఇక గోవా రాజకీయలాపై కూడా ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలను పార్టీ మార్పించి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆరోపించారు. ప్రజల తీర్పు గౌరవించకుండా ఫిరాయింపులకు ప్రోత్సహించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రజలను అవమానించే, దోచుకునే నాయకులను తిరస్కరించాలని గోవా ఓటర్లకు పిలుపునిచ్చారు. గోవా సంస్కృతిని గౌరవించే పర్యాటకులకు రాష్ట్రంలో స్వాగతం ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే రాజకీయాలను అంగీకరించకూడదని అన్నారు.

## డ్రోన్ సిటీతో ప్రత్యక్షంగా 5 వేలు, పరోక్షంగా 25 వేల ఉద్యోగాలు : మంత్రి రామ్మోహన్ నాయుడు

మొదటి పేజి తరువాయి

రామ్మోహన్ నాయుడు చర్చించారు. రాష్ట్రంలోని వివిధ డ్రోన్ కంపెనీలకు చెందిన సీఈవోలతో కేంద్ర మంత్రి రౌండ్ టేబుల్ సమావేశం అయ్యారు. దాదాపు 70 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి రోడ్ మార్గాన డ్రోన్ సిటీకి చేరుకున్న కేంద్ర మంత్రి ముందుగా వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన డ్రోన్ స్టాళ్లను పరిశీలించారు. అడ్వాన్స్ టెక్నాలజీ తయారు చేసిన డ్రోన్ లు వాటి పనితీరును రామ్మోహన్ నాయుడు అడిగి తెలుసుకున్నారు. డ్రోన్ సిటీలో పెట్టుబడులు, అభివృద్ధి, కావాల్సిన మౌలిక సదుపాయాలపై కేంద్ర మంత్రి చర్చించారు. 2004 డ్రోన్ పాలసీలో భాగంగా ఇక్కడ డ్రోన్ సిటీ ఏర్పాటు కానుంది. డ్రోన్ సిటీతో ప్రత్యక్షంగా 5వేలు, పరోక్షంగా 25 వేల ఉద్యోగాలు: మంత్రి



రామ్మోహన్ నాయుడు 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో కేంద్రం సాయంతో రాష్ట్రానికి ఎన్నో గొప్ప ప్రాజెక్టులు తీసుకొచ్చాం. నేడు పెట్టుబడులు పెట్టాలనుకునే పెద్ద పెద్ద కంపెనీలు ముందు ఆంధ్రప్రదేశ్ వైపే చూస్తున్నాయి. దీనంతటికీ కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది. వికసిత్ భారత్ దిశగా రాష్ట్రం పరుగు తీస్తుంది. చంద్రబాబు నాయుడు డ్రోన్ సిటీ ఏర్పాటుకు ఎంతో ఆసక్తి కనబరిచారు. ఎప్పటికప్పుడు దీని ఏర్పాటు పనులను సమీక్షిస్తున్నారు. డ్రోన్ కార్పోరేషన్ కూడా ఎంతో సహకరిస్తుంది. డ్రోన్ సిటీ ఏర్పాటుకు ఇప్పటివరకు రూ. 130 కోట్ల పెట్టుబడులు పెట్టాం. ఇది మొత్తంగా పూర్తవడానికి కనీసం రూ. 5 వేల కోట్ల పెట్టుబడులు అవుతాయని అంచనా వేస్తున్నాం. డ్రోన్ సిటీ పూర్తైతే ప్రత్యక్షంగా 5వేలు, పరోక్షంగా 25వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. రెండు, మూడు సంవత్సరాల్లో ఇక్కడ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. డ్రోన్ సిటీ ఏర్పాటుతో యువతకు చాలా అవకాశాలు లభించనున్నాయి.'

## అక్టోబర్‌లోగా స్థానిక సంస్థల ఎన్నికలు - బీసీ రిజర్వేషన్ల అమలుకు కేబినెట్ ఆమోదం

మొదటి పేజి తరువాయి

కమిషన్ ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు కేబినెట్‌కు వివరించారు. ప్రస్తుతం ఉన్న 13 జెడ్పీలను జిల్లాల పునర్విభజనకు అనుగుణంగా 28 జిల్లా పరిషత్‌లుగా ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. మొత్తం 57 అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జాబ్ క్యాలెండర్‌పై కీలక నిర్ణయం: ఉద్యోగాల కల్పన, పరిశ్రమలు, ఐటీ, ఇంధనం, పర్యాటక రంగాలకు సంబంధించిన కీలక ప్రతిపాదనలపై నిర్ణయాలు తీసుకున్నారు. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్‌పై కీలక నిర్ణయం తీసుకున్నారు. బీసీ విద్యార్థులకు ××-జీజుజు, చీజుజు కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు బిల్లు, ఉన్నత విద్యలో ఫీజుల నిర్ణయానికి కొత్త కమిషన్ బిల్లుపై చర్చించింది. మద్యం బ్రాండ్లకు పిచ్చిపిచ్చి పేర్లు పెట్టొద్దు: మంత్రివర్గ అజెండా అంశాలపై చర్చ పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ పరిణామాలపై మంత్రులు, అధికారులతో చర్చించారు. ద్రవ్యోల్బణం పెరుగుతున్న నేపథ్యంలో ధరల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో వస్తున్న నెగిటివ్ కామెంట్లపై ధీటుగా స్పందించాలని సూచించారు. మద్యం బ్రాండ్లకు పిచ్చిపిచ్చి పేర్లు పెట్టకుండా కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అక్రమంగా కంటైనర్లలో ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



## విద్యార్థుల మాట ప్రభుత్వం వినడం సంతోషకరంగా ఉంది

మొదటి పేజి తరువాయి





రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. విద్యార్థులు తమ నిరాహార దీక్షను విరమించారు. ఈ వార్త వినడం సంతోషాన్ని ఇచ్చింది. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఝార్ఖండ్ ప్రభుత్వం చర్చల మార్గాన్ని ఎంచుకుని పరిష్కారాన్ని కనుగొన్నారు. విద్యార్థులు సంయమనం పాటించి తమ డిమాండ్లను ఆమోదించేలా చేసుకున్నారు. ఇదే సరైన మార్గం. విద్యార్థులు ప్రశ్నలు అడిగినప్పుడు వారికి సమాధానాలు లభించాలి. మేము దేశంలోని ప్రతి విద్యార్థికి అండగా ఉంటాము. ప్రతి విద్యార్థికి వారి కష్టానికి తగిన ప్రతిఫలం, న్యాయమైన పోటీలో పాల్గొనేలా ఈ వ్యవస్థను పూర్తిగా మారుస్తాం" అని రాహుల్ గాంధీ తెలిపారు.

### జేఎస్ఎస్‌సీ-సీజీఎల్ పరీక్ష రద్దు

విద్యార్థుల డిమాండ్ల నేపథ్యంలో ఝార్ఖండ్ ప్రభుత్వం జేఎస్ఎస్‌సీ-సీజీఎల్ పరీక్షను రద్దు చేయాలని నిర్ణయించింది. అలాగే టీడీపీఎల్ సంస్థ నిర్వహించిన పరీక్షలు, వెలువడిన ఫలితాలు, ఆ ప్రక్రియ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు సంబంధించిన చర్యలన్నింటినీ రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. 2014 నుంచి రాష్ట్రంలో నిర్వహించిన వివిధ నియామక పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణకు కూడా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే రాంచీలోని సదర్ ఆసుపత్రిలో విద్యార్థి నేత దేవేంద్రనాథ్ మహతో నిరాహార దీక్ష విరమించారు. రాష్ట్ర మంత్రులు దీపికా పాండే సింగ్, ఇర్ఫాన్ అన్సారీ సమక్షంలో ఆయన దీక్షను ముగించారు. రాష్ట్రంలో నియామక పరీక్షల నిర్వహణ, పారదర్శకత, అవకతవకలపై విద్యార్థులు చాలాకాలంగా ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలో మహతో నిరాహార దీక్షకు దిగారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కీలక నిర్ణయాలు ప్రకటించడంతో ప్రభుత్వం-విద్యార్థుల మధ్య చర్చలు కొలిక్కి వచ్చాయి.

### జేపీఎస్‌సీ పరీక్షలపైనా విచారణ

ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్‌సీ) సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో అవకతవకల ఆరోపణలపైనా సమగ్ర విచారణ చేపట్టనున్నట్లు సీఎం హేమంత్ సోరెన్ ప్రకటించారు. ఈ దర్యాప్తును రిటైర్డ్ న్యాయమూర్తి పర్యవేక్షణలో నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఎస్ఐటీ, సీఐడీ ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నాయని, విచారణలో పలు దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయని సోరెన్ తెలిపారు. జేపీఎస్‌సీ ద్వారా నియమితులైన కొందరిని పరీక్షల్లో అక్రమాలకు సంబంధించిన కేసుల్లో అరెస్టు చేసినట్లు కూడా పేర్కొన్నారు. యువత ప్రధానంగా జేపీఎస్‌సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలపై స్పష్టత కోరుతోందని సోరెన్ తెలిపారు. ఈ అంశంపై ఇప్పటికే ప్రభుత్వం తరఫున ఓ మంత్రి దర్యాప్తు జరుగుతోందని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం చెప్పిందే సరైనదిగా అనిపిస్తుందని, మరికొన్ని సందర్భాల్లో విద్యార్థుల వాదనలో నిజం కనిపిస్తుందని అన్నారు. రెండు వైపుల వాదనల్లో వాస్తవాన్ని తేల్చేందుకు సమగ్ర విచారణ అవసరమని సీఎం పేర్కొన్నారు.

### పరీక్ష రద్దుతో కొత్తగా మరో ఆందోళన

ఒకవైపు విద్యార్థుల ఆందోళనకు పరిష్కారం లభించినప్పటికీ, మరోవైపు జేఎస్ఎస్‌సీ-సీజీఎల్ ద్వారా ఇప్పటికే నియమితులైన ఉద్యోగులు కొత్త సమస్యను ఎదుర్కొంటున్నారు. పరీక్ష రద్దు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పలువురు ఉద్యోగులు రాంచీలోని ప్రాజెక్ట్ భవన్ వద్ద ఆందోళనకు దిగారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గొడుగులు పట్టుకుని, తాత్కాలిక టార్పాలిన్ కింద నిలబడి నిరసన తెలిపారు. పోటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, అధికారికంగా నియామక ఉత్తర్వులు పొందిన తర్వాత మొత్తం ప్రక్రియను రద్దు చేయడం తమను అన్యాయంగా శిక్షించడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఉద్యోగ హోదాపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని, పరీక్ష రద్దు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు.

## నీట్' విద్యార్థులపై పోలీసు చర్యలు- విచారణకు హైపవర్ కమిటీ ఏర్పాటు

మొదటి పేజి తరువాయి

మాజీ డీజీపీ, మాజీ సీబీఐ డైరెక్టర్లు ఉంటారని స్పష్టం చేసింది. ఇంకా ఈ కమిటీలో చేర్చాల్సిన ఇతర సభ్యుల గురించి వివిధ పక్షాల నుంచి సూచనలు అందిన తర్వాత, కమిటీ ఏర్పాటుకు సంబంధించిన ఉత్తర్వులను బుధవారం విడుదల చేస్తామని తెలిపింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్జీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణ చేపట్టింది. జులై 20న ఢిల్లీలో జరిగిన పార్లమెంట్ మార్చ్ సందర్భంగా జరిగిన హింసకు సంబంధించిన వీడియో ఫుటేజీ, సీసీటీవీ రికార్డింగ్ లను, తాము ఏర్పాటు చేయనున్న హైపవర్ కమిటీకి అందజేయాలని ఆదేశించనున్నట్లు పేర్కొంది. ఢిల్లీ సహా ఇతర ప్రాంతాల్లో జరిగిన నిరసనల్లో పాల్గొన్న మహిళల ఫిర్యాదులను, ఆరోపణలను కూడా ఈ కమిటీ పరిశీలిస్తుందని స్పష్టం చేసింది. విద్యార్థి నిరసనకారులపై నమోదైన ఎఫ్ ఐఆర్ లను రద్దు చేయడానికి వీలుగా వాటి వివరాలను సమర్పించాలని ధర్మాసనం సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను కోరింది. ఈ విషయంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద కోర్టు తనకున్న సంపూర్ణ అధికారాలను ఉపయోగించుకోవచ్చని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా, విద్యార్థులు, నిరసనకారులు క్షమాపణలు చెప్పకుండా వారిపై ఉన్న కేసులను రద్దు చేయడాన్ని ఓ న్యాయవాది వ్యతిరేకించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ, "ఇక్కడ



విద్యార్థుల జీవితాలు పణంగా ఉన్నాయి. దీనిని మనం పరిగణనలోకి తీసుకోవాలి. వారికి చాలా భవిష్యత్తు ఉంది. ఆర్టికల్ 19 ప్రకారం నిరసన తెలిపే హక్కు వారికి ఉంది" అని స్పష్టం చేసింది.

### అసాంఘిక శక్తులపై కేసులు తీసేయలేం!

మరోవైపు, నీట్ నిరసనల సమయంలో జరిగిన హింసకు సంఘ వ్యతిరేక శక్తులు కారణమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు చెప్పారు. జులై 20 నిరసనల సమయంలో 2800 మందికిపైగా ఘోరమైన నేరచరిత్ర కలిగిన వ్యక్తులను పోలీసులు గుర్తించినట్లు ఆయన తెలిపారు. వాస్తవానికి సర్వోన్నత న్యాయస్థానం ఆగస్టు 3వ తేదీనే 'నేర చరిత్ర' (క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్) అనే పదం గురించి స్పష్టత నిచ్చింది. విద్యార్థి నిరసనకారుల విడుదలకు సంబంధించిన ఉత్తర్వుల్లో 'నేర చరిత్ర' అనే పదం కేవలం ఘోరమైన, క్రూరమైన నేరాల్లో పాలుపంచుకున్నవారికి మాత్రమే వర్తిస్తుందని తేల్చిచెప్పింది. మిగిలిన విద్యార్థులపై ఉన్న ఎఫ్ ఐఆర్లను చట్టప్రకారం మూసివేయవచ్చని లేదా ఉపసంహరించుకోవచ్చని రాష్ట్రాలకు తెలిపింది. జులై 20న ఢిల్లీలో జరిగిన పార్లమెంట్ మార్చ్ సహా, నీట్ పేపర్ లీక్ నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులకు ఎలాంటి నేర చరిత్ర లేకపోతే, వారిపై నమోదైన ఎఫ్ ఐఆర్ లను కొనసాగించకూడదని తాము నిర్ణయించినట్లు కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. అంతేకాదు, కేవలం ఆందోళనలు జరుగుతున్నంత మాత్రాన పోలీసులు అతిగా చర్యలు తీసుకోవడాన్ని, లాఠీ ఛార్జ్ చేయడాన్ని సమర్థించలేమని గతంలోనే సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు అందరికీ ఉందని స్పష్టం చేసింది. జులై 20న ఢిల్లీ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో సంసద్ ఛలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిరసనకారులకు, భద్రతా సిబ్బందికి మధ్య ఘర్షణ చెలరేగింది. దీనితో పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి, బాష్పవాయువు ప్రయోగించారు. ఈ ఘటనలో చాలా మంది పోలీసులు, నిరసనకారులు గాయపడ్డారు.

## 2027 అసెంబ్లీ ఎన్నికల వేళ యూపీ, పంజాబ్ , గుజరాత్‌కు బీజేపీ ఇన్‌ఛార్జ్‌లు

మొదటి పేజి తరువాయి

బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్‌కు అప్పగించారు. ఇతర రాష్ట్రాలకు ఇన్‌చార్జ్‌ల నియామకాలను త్వరలో చేపడతామని బీజేపీ తెలిపింది. అప్పటివరకు ఆయా రాష్ట్రాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభారీ వ్యవస్థ యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేసింది.

### కొత్త టీమ్‌తో ఎన్నికల వ్యూహం

ఇదిలా ఉండగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కొత్త టీమ్‌ను సోమవారం ప్రకటించారు. అనుభవజ్ఞులతో పాటు యువ నాయకులకు ప్రాధాన్యం కల్పిస్తూ కొత్త బృందాన్ని రూపొందించారు. జాతీయ ప్రధాన కార్యదర్శులుగా మాజీ అమేఠీ ఎంపీ స్మృతి ఇరానీ, మాజీ త్రిపుర ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ దేబ్, సునీల్ బన్సల్, వినోద్ తావ్డే, గజేంద్ర పటేల్, సతీశ్ పూనియా, హరీశ్ ద్వివేది, సంజయ్ భాటియాలకు కీలక బాధ్యతలు అప్పగించారు. అదే సమయంలో పలువురు సీనియర్ నేతలను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించారు. మాజీ రాజస్థాన్ సీఎం వసుంధరా రాజే, మాజీ ఉత్తరాఖండ్ సీఎం తీరథ్ సింగ్ రావత్, రామ్ మాధవ్, బైజయంత్ పాండా, డీ పురందేశ్వరి తదితరులకు ఈ జాబితాలో చోటు దక్కింది. మొత్తం 13 మంది కొత్త ఉపాధ్యక్షుల్లో ఆరుగురు మహిళలు ఉండటం విశేషం.

### విస్తృత ప్రాతినిధ్యంతో జాతీయ కార్యదర్శులు

జాతీయ కార్యదర్శుల నియామకాల్లోనూ దేశవ్యాప్తంగా భౌగోళిక



ప్రాతినిధ్యానికి బీజేపీ ప్రాధాన్యం ఇచ్చింది. మధ్యప్రదేశ్‌కు చెందిన కవితా పటిదార్, కేరళకు చెందిన కె. సురేంద్రన్, యూపీకి చెందిన డాక్టర్ భోలా సింగ్, ఝార్ఖండ్‌కు చెందిన ప్రదీప్ వర్మ, గుజరాత్‌కు చెందిన జగదీశ్ పటేల్, ఢిల్లీకి చెందిన సందీప్ పాఠక్ తదితరులకు జాతీయ కార్యదర్శులుగా బాధ్యతలు అప్పగించారు. నాగాలాండ్‌కు చెందిన ఫాంగ్నోన్ కొన్యాక్, కేరళకు చెందిన అనిల్ ఆంటోనీ, తమిళనాడుకు చెందిన ఎం. వెంకటేశన్, పశ్చిమ్ బెంగాల్‌కు చెందిన మనోజ్ తిగ్గా, బిహార్‌కు చెందిన సిద్ధార్థ్ శంభు, ఢిల్లీకి చెందిన స్వదేశ్ సింగ్, అసోంకు చెందిన మృగాంక దేవ్ బర్మన్, గుజరాత్‌కు చెందిన రోహన్ గుప్తా, ఢిల్లీకి చెందిన జై ప్రకాశ్ తదితరులు ఈ జాబితాలో ఉన్నారు.

### కీలక విభాగాలకూ కొత్త బాధ్యతలు

కేంద్ర ఆర్థిక వ్యవహారాల్లో కీలకమైన జాతీయ కోశాధికారి బాధ్యతలను పీయూశ్ గోయల్‌కు మరోసారి అప్పగించారు. తరుణ్ చుగ్‌ను బీజేపీ కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జ్‌గా నియమించారు.

# నాగార్జునసాగర్‌కు తగ్గిన వరద ఉద్ధృతి



ట్రై నెట్ న్యూస్18 ఆగస్టు 2026.

నాగార్జునసాగర్ జలాశయానికి వస్తున్న వరద ఉద్ధృతి క్రమంగా తగ్గుముఖం పట్టింది. గత కొన్ని రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో కృష్ణా నదికి వరద ప్రవాహం పెరగడంతో జలాశయానికి పెద్దఎత్తున నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొంత తగ్గడంతో సాగర్‌కు చేరుతున్న వరద నీటి ప్రవాహంలో కూడా తగ్గుదల కనిపిస్తోంది.జలాశయం నీటిమట్టం, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లోలనుఅధికారులునిరంతరంపర్యవేక్షిస్తున్నారు. ప్రాజెక్టులోకి వచ్చే నీటి పరిమాణాన్ని బట్టి గేట్ల నిర్వహణ, నీటి విడుదలపైనిర్ణయాలుతీసుకుంటున్నారుదిగువప్రాంతాలప్రజలకుఎలాంటిఇబ్బందులుతలెత్తకుండాముందస్తుజాగ్రత్తలుతీసుకుంటున్నారు.

**అప్రమత్తంగా అధికారులు**

వరద ఉద్ధృతి తగ్గుతున్నప్పటికీ అధికారులు అప్రమత్తతను కొనసాగిస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో మళ్లీ భారీ వర్షాలు కురిస్తే సాగర్‌కు వచ్చే నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉండటంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

జలాశయానికి వచ్చే వరదను అంచనా వేసేందుకు ఎగువ ప్రాజెక్టుల నీటి విడుదలలు, కృష్ణా నది ప్రవాహాన్ని కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. నీటి నిల్వలు పెరగడం వల్ల సాగునీటి అవసరాలకు కొంత భరోసా ఏర్పడిందని రైతులు భావిస్తున్నారు.

**సాగునీటికి ఊరట**

నాగార్జునసాగర్ నీటిపై ఆధారపడే నల్గొండ, సూర్యాపేట, పల్నాడు, గుంటూరు ప్రాంతాల్లోని రైతులకు జలాశయంలో నీటి లభ్యత ఎంతో కీలకం. ప్రస్తుత వరదల కారణంగా సాగర్‌లో నీటి నిల్వలు మెరుగుపడటంతో సాగునీటి అవసరాలకు ఊరట లభించే పరిస్థితి ఏర్పడింది.అయితే నీటి వినియోగంలో అధికారులు నిర్ణయించే ప్రాధాన్యతా క్రమాన్ని పాటించాల్సి ఉంటుంది. జలాశయంలో ఉన్న నీటిని వ్యవసాయం, తాగునీరు, ఇతర అవసరాలకు సమతుల్యంగా వినియోగించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

**ప్రజలు జాగ్రత్తగా ఉండాలి**

వరద ప్రవాహం తగ్గుతున్నప్పటికీ నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. నదులు, వాగులు, ప్రాజెక్టుల దిగువ ప్రాంతాల్లోకి అవసరం లేకుండా వెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, యువత నదీ ప్రవాహాల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రస్తుతంనాగార్జునసాగర్‌లోపరిస్థితి అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతోంది. వరద ఉద్ధృతి తగ్గడం ప్రజలకు కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, రానున్న రోజుల్లో వాతావరణ పరిస్థితులను బట్టి నీటి ప్రవాహాల్లో మార్పులు ఉండే అవకాశం ఉంది.

వరద తగ్గుముఖం పట్టడంతో నాగార్జునసాగర్ పరివాహక ప్రాంతాల్లో ఊరట కనిపిస్తోంది. అయితే అధికారులు సూచించే భద్రతా చర్యలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని కోరుతున్నారు.

# అమలాపురం మట్టిలో పుట్టి జాతీయ రాజకీయాల్లో కీలక స్థాయికి రామ్ మాధవ్



ట్రైన్ నెట్ న్యూస్ 18 ఆగస్టు 2026

అమలాపురం నుంచి జాతీయ రాజకీయాల వరకు ప్రత్యేక ప్రస్థానం

అమలాపురం: భారతీయ జనతా పార్టీ జాతీయ రాజకీయాల్లో మరోసారి కీలక బాధ్యతను చేపట్టిన వారణాసి రామ్ మాధవ్ గారికి హృదయపూర్వక అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ప్రకటించిన నూతన జాతీయ బృందంలో రామ్ మాధవ్‌ను జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమించారు. తాజా జాతీయ కార్యవర్గంలో 13 మంది ఉపాధ్యక్షులకు అవకాశం కల్పించారు.

జమ్మూ--కాశ్మీర్ వ్యవహారాలపై లోతైన అవగాహన కలిగిన నాయకుడిగా రామ్ మాధవ్‌కు జాతీయ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. గతంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆయన పార్టీ వ్యూహాత్మక వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించారు. జాతీయ భద్రత, రాజకీయ పరిణామాలు, అంతర్జాతీయ వ్యవహారాలపై ఆయనకు ఉన్న అవగాహన రాజకీయ వర్గాల్లో ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది.

రామ్ మాధవ్ గారి స్వస్థలం అమలాపురం. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రాంతానికి చెందిన ఆయన జాతీయ స్థాయిలో కీలక రాజకీయ బాధ్యతను చేపట్టడం ఆ ప్రాంత ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. గోదావరి ప్రాంతం నుంచి అనేక మంది విద్యావేత్తలు, రచయితలు, సామాజికవేత్తలు, రాజకీయ నాయకులు జాతీయ స్థాయికి ఎదిగారు. ఆ పరంపరలో రామ్ మాధవ్ గారి ప్రస్థానం ప్రత్యేకమైనదిగా చెప్పవచ్చు. రామ్ మాధవ్ గారు రాజకీయ నాయకుడిగానే కాకుండా రచయితగా, ఆలోచనాపరుడిగా, రాజకీయ విశ్లేషకుడిగా కూడా తనదైన ముద్ర వేశారు. దేశ రాజకీయాలు, జాతీయ భద్రత, అంతర్జాతీయ పరిణామాలపై ఆయనకు ఉన్న అవగాహన, విశ్లేషణాత్మక దృష్టి ఆయన రాజకీయ ప్రస్థానానికి బలంగా నిలిచాయి.

ఈ సందర్భంగా రామ్ మాధవ్ గారి కుటుంబ నేపథ్యం కూడా ప్రత్యేకంగా ప్రస్తావించదగినది. ఆయన తల్లి శ్రీమతి వారణాసి జానకీ దేవి గారు విద్యారంగంతో అనుబంధం కలిగిన వ్యక్తి. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, సంస్కారం, సమాజం పట్ల బాధ్యత వంటి అంశాలను అందించే కుటుంబ వాతావరణం ఒక వ్యక్తి వ్యక్తిత్వ నిర్మాణంలో ఎంతో ప్రభావం చూపుతుంది.

ఒకప్పుడు విద్యార్థులకు విద్యాబోధన చేసిన కుటుంబం నుంచి ఒక వ్యక్తి జాతీయ రాజకీయాల్లో ఉన్నత స్థాయికి ఎదిగి, దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలలో ఒకటైన భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం అభినందించదగిన పరిణామం.

రామ్ మాధవ్‌కు అప్పగించిన తాజా బాధ్యత గత రాజకీయ అనుభవానికి, సంస్థాగత పరిజ్ఞానానికి, వ్యూహాత్మక ఆలోచనా విధానానికి లభించిన గుర్తింపుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాబోయే ఎన్నికలు, పార్టీ విస్తరణ, జాతీయ స్థాయి సంస్థాగత వ్యవహారాల్లో ఆయన అనుభవం పార్టీకి ఉపయోగపడే అవకాశం ఉంది.అమలాపురం మట్టిలో పుట్టి జాతీయ రాజకీయాల్లో కీలక స్థాయికి ఎదిగిన రామ్ మాధవ్ గారి ప్రస్థానం యువతకు స్ఫూర్తిదాయకం. కృషి, పట్టుదల, ఆలోచనా విధానం, రాజకీయ అనుభవంతో జాతీయ స్థాయిలో తనదైన గుర్తింపును సంపాదించుకున్న ఆయనకు లభించిన కొత్త బాధ్యత మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది.

జాతీయ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వారణాసి రామ్ మాధవ్ గారు మరింత విజయవంతంగా పనిచేసి దేశానికి, పార్టీకి సేవ చేయాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము.

# ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు కు గవర్నర్కు ఆహ్వానం.

హైదరాబాద్, ఆగస్టు, 18:

హైదరాబాదులో రెండు రోజులు పాటు జరిగే ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభిస్తారు.

మంగళవారం నాడు లోక భవన్లో గవర్నర్ శివప్రతాప్ శుక్ల గారిని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల నేతృత్వంలో ప్రతినిధి బృందం కలిసింది. జాతీయ స్థాయిలో జరిగే ఈ కాంక్లేవ్ ప్రారంభ ఆహ్వాన విందుకు హాజరవుతానని గవర్నర్ తన అంగీకారం తెలిపారు. జాతీయస్థాయిలో మీడియా పోకడలు ఎదుర్కొంటున్న సవాళ్లు, జర్నలిస్టుల పనితీరుపై గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సందేశం ఇస్తారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఏ. రాజేష్, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధిల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, కార్యవర్గ సభ్యులు ఎన్ .శ్రీనివాస్ రెడ్డి తదితరులు గవర్నర్ గారిని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఇదే సందర్భంగా గవర్నర్కు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ డైరీని పాలక మండలి అందజేసింది. గవర్నర్కు పూల మొక్కను అందజేసి సత్కరించారు. ఈనెల 21 తేదీన



తాజ్ కృష్ణ హోటల్లో జరిగే ఈ సదస్సు ప్రారంభ ఆహ్వాన విందు కార్యక్రమానికి గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. దేశం నలుమూలల నుంచి సీనియర్ జర్నలిస్టులు ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రెండు రోజుల సదస్సుకు హాజరవుతారు.

# ఆకుల వెంకటేశ్వర్లుకు పొన్నాడ పరామర్శ



యజ్ఞ న్యూస్ తాళ్లరేవు

ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, తాళ్లరేవు మాజీ గ్రామ కమిటీ కన్వీనర్ ఆకుల వెంకటేశ్వర్లును మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ తదితరులు పరామర్శించారు. తాళ్లరేవు శివారు శ్రీ రంగనాయకపురం గ్రామంలో వెంకటేశ్వర్లు స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జడ్పీటిసి సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్, పార్టీ రాష్ట్ర నాయకులు వల్లబుని దొరబాబు, కాటం శెట్టి రామ్మూర్తి, పోలేకురు మాజీ సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, నాయకులు పొన్నాడ చంటి, బొంతు మోహన్, అద్దంకి లక్ష్మీనారాయణ, పోతాబత్తుల నూకరాజు, కొల్లు శ్రీను, నేల శ్రీను, వినకోటి రామకృష్ణ, మోకా మధు తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల.

ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర పునఃపరిశీలనప్రక్రియలో కీలక ఘట్టం పూర్తయింది.రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర పునఃపరిశీలనద్వారాసిద్ధంచేసిన ముసాయిదా ఓటర్ల జాబితా ఆగస్టు 17న విడుదలైంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లు తమ పేర్లు, చిరునామా, పోలింగ్ కేంద్రం తదితర వివరాలను పరిశీలించుకోవడం అత్యంత కీలకంగా మారింది.

ఈప్రత్యేక సమగ్ర పునఃపరిశీలన తెలంగాణలో గత 24 సంవత్సరాల్లో చేపట్టిన అత్యంత ముఖ్యమైన ఓటర్ల జాబితా పరిశీలనకార్యక్రమాల్లో ఒకటిగా నిలుస్తోంది. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించడం,పాత వివరాలతో సరిపోల్చడం, ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదై ఉందా, మరణించిన వారి పేర్లు కొనసాగుతున్నాయా, నివాసం మారిన వారి పేర్లు పాత ప్రాంతంలో ఉన్నాయా అనే అంశాలను అధికారులు పరిశీలించారు.

**73 లక్షలకు పైగా పేర్లు ముసాయిదాలో కనిపించవు**

ఈ ప్రక్రియలో మొత్తం 73,39,234 మంది ఓటర్లకు సంబంధించిన నమోదు పత్రాలు అందుబాటులో లేకపోవడం లేదా సేకరించలేకపోవడం గుర్తించారు. ఇది మొత్తం ఓటర్లలో సుమారు 21.70 శాతంగా ఉంది. ఈ పేర్లను ప్రస్తుతం ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చలేదు. అయితే పేరు ముసాయిదాలో లేకపోవడం అంటే ఓటు శాశ్వతంగాతొలగిపోయినట్లుభావించకూడదు . సంబంధిత వ్యక్తులకు తమ హక్కును తిరిగి పొందేందుకు దరఖాస్తు, అభ్యంతరం తెలిపే అవకాశం ఉంటుంది.

అధికారుల పరిశీలనలో గైర్హాజరు, నివాసం మారడం, మరణం, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదు వంటి కారణాలతో అనుమానాస్పదంగా గుర్తించిన పేర్లు ప్రత్యేక జాబితాలో ఉంచారు. ఈ జాబితాను సాధారణంగాగైర్హాజరు,మారిన, మరణించిన, ద్వంద్వ నమోదులుగా గుర్తించిన ఓటర్ల వివరాలతో రూపొందించారు.



**ఓటర్లు తప్పనిసరిగా పరిశీలించాలి**

ముసాయిదా జాబితా విడుదలైన నేపథ్యంలో ప్రతి ఓటరు తన పేరు ఉందో లేదో ఒకసారి పరిశీలించుకోవాలి.పేరు మాత్రమే కాకుండా వయస్సు, చిరునామా, నియోజకవర్గం, పోలింగ్ కేంద్రం వంటి వివరాలను కూడా సరిచూసుకోవాలి. ముఖ్యంగా గతంలో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి నివాసం మార్చుకున్న వారు తమ ప్రస్తుత చిరునామా సరైనదిగా నమోదై ఉందో లేదో తెలుసుకోవాలి.ముసాయిదా జాబితాలో పేరు కనిపించకపోతేవెంటనేఆందోళనచెందకుండా ఎన్నికల అధికారులను లేదా సంబంధిత బూత్ స్థాయి అధికారిని సంప్రదించి కారణాన్ని తెలుసుకోవాలి. అవసరమైన పత్రాలతో నిర్ణీత విధానంలో అభ్యంతరం లేదా దరఖాస్తు సమర్పించవచ్చు.

**92 లక్షల మందికి నోటీసులు**

ఎన్నికలజాబితాలోకొన్నిరకాల అసమానతలు, వివరాల సరిపోలికలో సమస్యలు ఉన్న సుమారు 92 లక్షల మంది ఓటర్లకు నోటీసులు పంపే ప్రక్రియ కూడా చేపట్టనున్నట్లు సమాచారం. ఈ నోటీసుల ఉద్దేశ్యం అర్హులైన ఓటర్లను తొలగించడం కాదు;వారి వివరాలను పరిశీలించి జాబితానుమరింతఖచ్చితంగారూపొందించడమే.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగ హక్కు. అందువల్ల అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరు కూడా అనవసరంగాజాబితానుంచి తొలగిపోకుండా చూడాల్సినబాధ్యత ఎన్నికల యంత్రాంగంతో పాటు రాజకీయ పార్టీలపై, ప్రజలపై కూడా ఉంది.

**రాజకీయ పార్టీల్లోనూ అప్రమత్తత**

ఎస్ఐఆర్ ప్రక్రియ నేపథ్యంలో తెలంగాణ రాజకీయాల్లోనూ ఓటర్ల జాబితా అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు తమ తమ స్థాయిలో ఓటర్ల వివరాలను పరిశీలించాలని కార్యకర్తలకు సూచిస్తున్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చూడాలని, అనర్హుల పేర్లు ఉంటే వాటిపై ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యంతరాలు తెలియజేయాలని రాజకీయ పార్టీలు కోరుతున్నాయి.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఓటర్ల జాబితా విషయంలో అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అర్హులైన ఓటర్ల హక్కు కాపాడటంతో పాటు జాబితా పారదర్శకంగా ఉండాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు.

**తుది జాబితా వరకు అవకాశం**

ముసాయిదా జాబితా విడుదలతో ప్రక్రియ పూర్తయినట్లు కాదు. ముసాయిదాపై అభ్యంతరాలు, దావాలు స్వీకరించి వాటిని పరిశీలించిన తర్వాత తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. అందువల్ల ప్రస్తుతం ముసాయిదాలో పేరు లేకపోయినా సంబంధిత ఓటర్లు తమ హక్కును వినియోగించుకునేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవాలి.

ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశ్యం అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం, అనర్హమైన లేదా తప్పుగా నమోదైన పేర్లను సరిచేయడం. ఈ ప్రక్రియలో ప్రజల సహకారం ఎంతో అవసరం.అందువల్ల తెలంగాణ ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా తమ ఓటు వివరాలను స్వయంగా పరిశీలించుకోవాలి. పేరు లేకపోతే కారణాన్ని తెలుసుకుని వెంటనే తగిన విధంగా దరఖాస్తు చేసుకోవాలి. ఎందుకంటే ఎన్నికల సమయంలో ఓటు వేయడానికి ముందే ఓటర్ల జాబితాలో మన పేరు ఉండటం అత్యంత ముఖ్యమైన విషయం.

ఓటు హక్కు మన ప్రజాస్వామ్య బలం. పేరు జాబితాలో ఉందా లేదా తెలుసుకోవడం ప్రతి ఓటరి బాధ్యత.

## సంపాదకీయం

# పుణ్యమే నీతోడు... మిగిలినదంతా ఇక్కడే మిగిలిపోతుంది

మనిషి ఈ లోకంలోకి వచ్చేటప్పుడు ఏమీ తీసుకురాడు. వెళ్లిపోయేటప్పుడు కూడా ఏమీ తీసుకెళ్లడు. పుట్టుకతో ఖాళీ చేతులతో వచ్చినమనిషి,జీవితమంతాసంపాదించుకుంటూ, దాచుకుంటూ, అనుభవిస్తూ చివరకు ఖాళీ చేతులతోనే వెళ్లిపోతాడు. అయితే అతనితో పాటు వెళ్లేది ఒక్కటే---అతను చేసిన మంచి పనుల ఫలితం, అతని పుణ్యం, అతను ఇతరులకు చేసిన సేవ, పంచిన ప్రేమ, చూపిన మానవత్వం.

అందుకే జీవిత సత్యాన్ని గుర్తు చేసే ఒక గొప్ప మాట ఉంది---

“దాచిపెట్టిన ధనం అప్పులపాలు...
అందమైన దేహం అగ్గిపాలు...
ఆస్తులన్నీ ఇతరుల పాలు...
నీవు ఇష్టంగా వాడిన...
వస్తువులన్నీ పరులపాలు...
కానీ నీవు చేసిన పుణ్యం మాత్రమే నీ పాలు.

ఈ మాటల్లో మనిషి జీవితానికి సంబంధించిన గొప్ప తాత్విక సత్యం దాగి ఉంది.

దాచిపెట్టిన ధనం అప్పుల పాలు

మనిషిజీవితమంతా డబ్బు సంపాదించడానికి కష్టపడతాడు. ఇల్లు కట్టుకుంటాడు. భూములు కొనుగోలు చేస్తాడు. బంగారం దాచుకుంటాడు. బ్యాంకు ఖాతాల్లో డబ్బు పెంచుకుంటాడు. తన భవిష్యత్తు కోసం, పిల్లల భవిష్యత్తు కోసం, మనవళ్ల భవిష్యత్తు కోసం సంపాదిస్తూనే ఉంటాడు.

సంపాదించడం తప్పు కాదు. కుటుంబాన్ని పోషించడం,పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వడం, కష్టకాలానికి కొంత పొదుపు చేసుకోవడంఅవసరమేకానీ సంపాదించడమే జీవిత లక్ష్యంగా మారినప్పుడు సమస్య మొదలవుతుంది.

మనిషి తన జీవితంలో ఎంత సంపాదించినా, ఒక రోజు ఈ ప్రపంచాన్ని విడిచిపెట్టాల్సిందే. తాను కూడబెట్టిన సంపదను వెంట తీసుకెళ్లలేడు. తాను ఎంతో ప్రేమగా దాచుకున్న ఆస్తి చివరకు వారసుల చేతుల్లోకి వెళ్తుంది.అందుకే ధనం ఉన్నప్పుడే దానిలో కొంతభాగాన్ని అవసరమైన వారికి సహాయం చేయడం, విద్యకు తోడ్పడటం, పేదలకు అండగానిలవడం,సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకువినియోగించడం ఉత్తమమైన మార్గం.

**అందమైన దేహం అగ్గిపాలు**

మనిషి తన శరీరాన్ని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటాడు. అందంగా కనిపించేందుకు అలంకరణలు చేసుకుంటాడు. ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామం చేస్తాడు. ఖరీదైన వస్త్రాలు ధరిస్తాడు. కానీ ఈ శరీరం శాశ్వతం కాదు.జీవితం ముగిసిన తర్వాత ఎంత అందమైన దేహమైనా చివరకు పంచభూతాల్లో కలిసిపోవాల్సిందే. శరీరం అగ్నికి ఆహుతవుతుంది. మనం ఎంతో ప్రేమించినరూపంకొద్దిసేపటిలోనేమట్టిలోనో, అగ్నిలోనో కలిసిపోతుంది.

అందుకే శరీర సౌందర్యం కంటే మనసు సౌందర్యం గొప్పది. మన మాటలతో ఎవరికైనా ధైర్యం చెప్పామా? మన చేతులతో ఎవరికైనా సహాయం చేశామా? మన వల్ల ఎవరి జీవితంలోనైనా చిన్న వెలుగు వచ్చిందా? ఇవే మనిషి అసలైన అందానికి కొలమానాలు.

**ఆస్తులన్నీ ఇతరుల పాలు**

ఇల్లు మనది అని అంటాం. పొలం మనది అంటాం. వ్యాపారం మనది అంటాం. ఆస్తి పత్రాలపై మన పేరు ఉంటుంది. కానీ ఆ పేరు శాశ్వతం కాదు.

మనిషి వెళ్లిపోయిన తర్వాత అతని ఆస్తి కుటుంబ సభ్యులకు, వారసులకు చెందుతుంది. కొన్నిసార్లు మనిషి జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్తి కోసం వారసుల మధ్య గొడవలు కూడా జరుగుతాయి.

అందుకే ఆస్తి సంపాదించడమే కాదు, ఆస్తి ఉన్నప్పుడే దాని విలువను సమాజానికి తెలియజేసేలా ఉపయోగించడం ముఖ్యం.

ఒక పేద విద్యార్థి చదువుకు సహాయం చేస్తే అది జీవితాంతం గుర్తుండే సంపద. ఒక నిరుపేద కుటుంబానికి ఆహారం అందిస్తే అది మానవత్వానికి నిదర్శనం. ఒక పాఠశాలకు అవసరమైన వస్తువులు అందిస్తే భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుంది.

**ఇష్టంగా వాడిన వస్తువులన్నీ పరులపాలు**

మనిషి జీవితంలో ఎన్నో వస్తువులను ఎంతో ఇష్టంగా ఉపయోగిస్తాడు. ఖరీదైన కారు, మంచి ఇల్లు, విలువైన ఫర్నిచర్, దుస్తులు, ఆభరణాలు, పరికరాలు---ఇవన్నీ మనకు అవసరమైనంతకాలం మనతో ఉంటాయి.

కానీ మనం లేని తర్వాత అవన్నీ ఇతరులవుతాయి. మనం ఎంతో ప్రేమగా చూసుకున్న వస్తువులను మరొకరు ఉపయోగిస్తారు.

అయితే మనం ఇతరులకు ఇచ్చిన మంచి మాట మాత్రం వారి హృదయంలో నిలిచిపోతుంది. మనం చేసిన సహాయం వారి జీవితాన్ని మార్చవచ్చు. మనం ఇచ్చిన ప్రోత్సాహం ఒకరి విజయానికి కారణం కావచ్చు.

**కానీ పుణ్యం మాత్రమే నీ పాలు**

ఇక్కడే జీవితానికి అసలైన అర్థం దాగి ఉంది. మనిషి సంపాదించిన ధనం అతనితో రాదు. అతని ఆస్తులు రావు. అతని శరీరం రావు. అతని వస్తువులు రావు. కానీ అతను చేసిన మంచి పనుల జ్ఞాపకం, అతని సేవ, అతని దయ, అతని మానవత్వం మాత్రం ఈ ప్రపంచంలో నిలిచిపోతాయి.

ఒక ఆకలితో ఉన్న వ్యక్తికి అన్నం పెట్టడం పుణ్యం.

ఒక నిరాశలో ఉన్న వ్యక్తికి ధైర్యం చెప్పడం పుణ్యం.

ఒక విద్యార్థికి చదువుకు సహాయం చేయడం పుణ్యం.

ఒక చెట్టు నాటడం పుణ్యం.

అనాథకు అండగా నిలవడం పుణ్యం.

వృద్ధుడికి సహాయం చేయడం పుణ్యం.

ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తిని ఆదుకోవడం పుణ్యం.

సమాజానికి ఉపయోగపడే పని చేయడం పుణ్యం.

పుణ్యం అంటే కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయడం మాత్రమే కాదు. మన వల్ల మరొకరి జీవితంలో మంచి మార్పు రావడం కూడా పుణ్యమే.

జీవితానికి నిజమైన పెట్టుబడి

మనిషి బ్యాంకులో డబ్బు దాచుకుంటాడు. భవిష్యత్తు కోసం బంగారం కొనుగోలు చేస్తాడు. పిల్లల కోసం ఆస్తులు సంపాదిస్తాడు. కానీ జీవితానికి నిజమైన పెట్టుబడి మంచి పనులే.

మనం ఎంతకాలం జీవించామన్నది అంత ముఖ్యమైన విషయం కాదు. ఎంతమందికి ఉపయోగపడ్డామన్నదే ముఖ్యమైనది.

మన మరణం తర్వాత మన గురించి ఎంతమంది మంచి మాటలు మాట్లాడతారో అదే మన జీవితానికి అసలైన కొలమానం. మనం వెళ్లిపోయిన తర్వాత కూడా మన సేవా కార్యక్రమాలు కొనసాగితే, మనం చేసిన సహాయం వల్ల ఒక కుటుంబం నిలబడితే, మన ప్రోత్సాహంతో ఒక యువకుడు ఎదిగితే---అదే మనిషి జీవితానికి నిజమైన విజయం.

అందుకే జీవితంలో సంపాదించండి. కుటుంబాన్ని కాపాడండి. భవిష్యత్తు కోసం పొదుపు చేయండి. కానీ అదే సమయంలో పుణ్యాన్ని కూడా సంపాదించండి.

ఎందుకంటే చివరకు---

ధనం ఇక్కడే మిగులుతుంది...
దేహం ఇక్కడే మిగులుతుంది...
ఆస్తులు ఇతరులవుతాయి...
వస్తువులు ఇతరుల పాలు అవుతాయి...
కానీ మనం చేసిన మంచి పని మాత్రం మన పేరును చిరస్థాయిగా నిలబెడుతుంది.

జీవితం ఉన్నప్పుడే మంచి చేయాలి.
అవకాశం ఉన్నప్పుడే సేవ చేయాలి.
సంపద ఉన్నప్పుడే పంచాలి.
శక్తి ఉన్నప్పుడే తోడుగా నిలవాలి.

ఎందుకంటే మనిషికి చివరికి తోడుగా నిలిచేది ధనం కాదు... ఆస్తి కాదు... దేహం కాదు...
అతను సంపాదించిన పుణ్యమే!

ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
బుధవారం ,ఆగస్టు19, 2026
www.trinetnews.com

# జగిత్యాల్ నుండి ఖానాపూర్ వరకు బోర్నపల్లి ద్వారా బస్సు నడపాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను కోరిన గ్రామ సర్పంచ్ కొడిపెల్లి రాజవ్వ

ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామానికి అదనపు బస్సు కావాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్సంజయ్కుమార్కి విన్నవించగా సానుకూలంగా స్పందించినారు వెంటనే జగిత్యాల డిఎంతో మాట్లాడి బస్సు వేయవలసిందిగా విన్నవించినారు

ఈ సందర్భంగా ఈ బోర్నపల్లి గ్రామానికి బస్సు సమస్య చాలా రోజుల నుండి సుదీర్ఘమైన సమస్యగా ఉన్నది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి తప్పకుండా బస్సు నడపాలి అని అలాగే మద్దిపడగ


లింగాపూర్ మీదుగా ఖానాపూర్ వరకు మరొక బస్సు నడపాలని జగిత్యాల డిఎం తో మాట్లాడినారు

ఈ సందర్భంగా బోర్నపల్లి సర్పంచ్ కోడిపెల్లి రాజవ్వ (అంజనేయులు )చింతలూరు సర్పంచ్ వనితా రమేష్ మంక్తత్య నాయక్ తండా సర్పంచ్ మాలోతి తిరుపతి ధావన్ పల్లి సర్పంచ్ ( రాయికల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు )ప్రసాద్ రాయికల్ మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు,ఎక్స్ఎంపీటీసీ కోల శ్రీనివాస్ రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి లోకేశ్ వివరణతో… డీఎస్సీపై వైసీపీనేతల ఆరోపణలు, అర్ధరహితం, అనాలోచితమని తేలిపోయింది : ప్రత్తిపాటి

ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

గుడ్డెద్దు పంటపొలం నాశనం చేసినట్టు…. గొడ్డలిపార్టీ నాయకులు తమ మూర్ఖపు వాదనలతో డీఎస్సీ-2025 నియామకాల్ని భ్రష్టుపట్టిస్తున్నారు.స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసం, కష్టపడి ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయుల్నిరోడ్డుకులాగుతున్నారు.

"డీఎస్సీ-2025పైజగన్..వైసీపీనేతలఆరోపణలు…అర్ధ రహితం..అనాలోచితమని అసెంబ్లీలో నేడు మంత్రి లోకేశ్ ఇచ్చిన వివరణతో తేలిపోయింది. పారదర్శక పరీక్ష విధానంపై పదేపదే నిరాధారఆరోపణలతో, ప్రజలతో ఛీ కొట్టించుకోవడం, ఉపాధ్యాయులతో చీవాట్లుతినడం..వైసీపీదినచర్యగామారింది.

భూమిగుండ్రంగాఉండటంఎంతనిజమో..కూటమిప్రభుత్వంనిర్వహించినమెగాడీఎస్సీపారదర్శకంగాజరిగిందన్నది అంతే నిజం. ఐదేళ్ల ఒక్కటంటే ఒక్క డీఎస్సీ నిర్వహించని అసమర్థులు..అవినీతిపరులు, 148 రోజుల్లో 16,347 పోస్టులు భర్తీచేసిన లోకేశ్ ను



నిందించడం..మతిలేని విమర్శలు చేయడం సిగ్గుచేటు. డీఎస్సీకి ఎంపికైన ఉపాధ్యాయులు తామెంత కష్టపడి ఉద్యోగుల సాధించింది కళ్లకు కట్టినట్టు వివరిస్తున్నా.. వైసీపీనేతలకు వాస్తవాలు మింగుడు పడటం లేదు.. డీఎస్సీ నిర్వహణ విధానాలు.. మార్గదర్శకాలపై వైసీపీకి అవగాహన శూన్యం..టీసీఎస్ ప్లాట్ ఫామ్ ద్వారా పరీక్షల నిర్వహణ..జిల్లాస్థాయిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్, కోర్టు మార్గదర్శకాలతో కూడిన రిజర్వేషన్ల విధానం అమలు.. మెగా డీఎస్సీ పారదర్శక నిర్వహణకు ప్రత్యక్ష నిదర్శనాలనే చెప్పాలి. వర్టికల్, హారిజాంటల్ విధానంపై వైసీపీ అజ్ఞానమే.. డీఎస్సీపై ఆ పార్టీ విషప్రచారానికి అసలు కారణం. స్పోర్ట్స్ కోటాపైకూడా వారికి కనీస అవగాహన లేకపోవడం నిజంగా దురదృష్టకరం. కులాల వారీగా స్థానాల కేటాయింపు,మహిళలు, క్రీడాకారులు, దివ్యాంగ అభ్యర్థులకు ప్రత్యేక రిజర్వేషన్ అమలుపై వైసీపీ నేతలుఏమాత్రంఅవగాహనలేకుండామాట్లాడుతున్నారు .గుడ్డెద్దు పంటపొలం నాశనం చేసినట్టు…. గొడ్డలిపార్టీ నాయకులు తమ మూర్ఖపు వాదనలతో డీఎస్సీ-2025 నియామకాల్ని భ్రష్టుపట్టిస్తున్నారు. తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసం, కష్టపడి ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయుల్ని రోడ్డుకు లాగుతున్నారు. ప్రజా సమస్యలపై అవగాహన లేకే.. జగన్, వైసీపీనేతలు పారదర్శక నియామకాల్లో తప్పులు వెతుకుతూ కాలక్షేపం చేస్తున్నారు." అని ప్రత్తిపాటి సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# జగిత్యాల కలెక్టరేట్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య కుటుంబంలో జన్మించి, తన కాలంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను ప్రశ్నిస్తూ, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడిగా చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు.

పాపన్న కేవలం ఒక యుద్ధ వీరుడు కాదు. కోటలను జయించిన సైనిక నాయకుడిగా మాత్రమే ఆయనను



చూడటం ఆయన చారిత్రక ప్రాధాన్యతను పరిమితం చేయడమే అవుతుంది. గోల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తిగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలను సమీకరించి, అప్పటి ఆధిపత్య వ్యవస్థలను సవాలు చేసిన ప్రజా నాయకుడిగా ఆయన తెలంగాణ ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచారు. ఆయన గాథలో ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా భాగస్వామ్యం, అధికారంలో భాగస్వామ్యం వంటి విలువలు అంతర్లీనంగా కనిపిస్తాయి. 17వ శతాబ్దంలోనే సామాజికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల ప్రజలను ఏకం చేసి తన పోరాటానికి పునాది వేసిన పాపన్నడు అధికారం కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండాల్సిన అవసరం లేదని తన కార్యాచరణ ద్వారా చాటిచెప్పిన ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు.

ఈసందర్భంగా ఆయన పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, డి ఆర్ వో ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కొండగట్టు రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

జగిత్యాల్ జిల్లా కొండగట్టు వద్ద కరీంనగర్జగిత్యాల ప్రధాన రహదారిపై నిన్న సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు.ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్పీ , ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, రహదారి పరిస్థితి, వాహనాల కదలిక, వాహన వేగం తదితర అంశాలపై సంబంధిత పోలీసు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను అన్ని కోణాల్లో విచారించి, సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను



ఆదేశించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

ప్రమాదానికి సంబంధించిన ప్రతి అంశాన్ని పరిశీలించి, వాస్తవాలను వెలికితీసే విధంగా దర్యాప్తు చేపట్టాలని అధికారులకు సూచించారు.వాహనదారులు అధిక వేగంతో వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముందున్న వాహనాలను ఓవర్ టేక్ చేసే సమయంలో జాగ్రత్తగా నడుపుతూ, ముందున్న వాహనాలకు తగిన దూరం పాటించాలని, ప్రధాన రహదారులపై మరింత అప్రమత్తంగా ప్రయాణించాలని తెలిపారు.ఎస్పి వెంట డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, డిటిఓ మహమ్మద్ సందాని, మల్యాల సీ.ఐ రాజ్ కుమార్, ఎన్.హెచ్ అదికారులు ఉన్నారు.

# కొండగట్టు ఘోర రోడ్డు ప్రమాదం బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి జనసేన పార్టీ జగిత్యాల జిల్లా సీనియర్ నాయకులు బెక్కం జనార్దన్ డిమాండ్

ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా కొండగట్టు సమీపంలో ఆర్టీసీ బస్సులారీ ఢీకొని పలువురు ప్రయాణికులు గాయపడిన ఘటన తీవ్రంగా కలచివేసిందని జనసేన పార్టీ జగిత్యాల జిల్లా సీనియర్ నాయాకులు బెక్కం జనార్దన్ అన్నారు. ప్రమాదంలో గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, చికిత్స ఖర్చులను ప్రభుత్వం పూర్తిగా భరించాలని బెక్కం జనార్దన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి తక్షణమే ప్రత్యేక వైద్య సహాయం, అవసరమైన అత్యవసర




చికిత్స అందించాలని కోరారు. అలాగే ప్రమాదానికి అసలు కారణాలను పూర్తిస్థాయిలో విచారించి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కొండగట్టుజగిత్యాలకరీంనగర్ ప్రధాన రహదారిపైరోడ్డు భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రమాద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి, అవసరమైన



ఆర్థిక సహాయం అందించాలని కోరారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు అధికారికంగావివరాలువెల్లడించాల అన్నారు."ప్రమాద బాధితులనుఆదుకోవడంప్రభుత్వబాధ్యత.క్షతగాత్రులకు మెరుగైన వైద్యం, బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించే వరకు జనసేన పార్టీ ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటుంది" అని బెక్కం జనార్దన్ స్పష్టం చేశారు.

# ఏపీలో జూనియర్ డాక్టర్ల సమ్మె ఉధృతం




ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్లో జూనియర్ డాక్టర్ల ఆందోళనలు మరింత ఉధృత రూపం దాల్చాయి. వైద్య విద్యార్థులు మరియు జూనియర్ డాక్టర్లు తమ దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను తీవ్రతరం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులు, వైద్య కళాశాలల ఎదుట జూనియర్ డాక్టర్లు పెద్దఎత్తున నిరసన దీక్షలు చేపట్టారు. అత్యవసర సేవల మినహా మిగతా సేవలను బహిష్కరించి తమ నిరసనను తెలియజేస్తున్నారు.

ప్రధానంగా తమ స్టైఫండ్ను తక్షణమే 30 శాతం పెంచి, ఆ పెంపును జనవరి నుంచి అమలు చేయాలని వారు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. గత 2024 సంవత్సరంలో చివరిసారిగా స్టైఫండ్ పెంచారని, అప్పటి నుంచి ఇప్పటివరకు ధరలు పెరుగుతున్నప్పటికీ వేతనాల్లో ఎలాంటి పెంపు లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాలతో పోలిస్తే ఇక్కడ వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని, ఇతర రాష్ట్రాలు 30 శాతం వరకు స్టైఫండ్ పెంచుతున్నాయని గుర్తుచేశారు. ప్రభుత్వ స్పందనను బట్టి కనీసం తమకు 15 శాతమైనా స్టైఫండ్ పెంచాలని, పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వానికి స్పష్టం చేశారు.

# రెండో రోజు ప్రారంభమైన ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు

ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు అత్యంత కీలకమైన అంశాల నడుమ రెండో రోజు మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభమైన వెంటనే ప్రశ్నోత్తరాల కాలంలో సభ్యులు అడిగిన పలు ప్రశ్నలపై మంత్రులు సమాధానాలు ఇచ్చారు.

ఈ సమావేశాల ప్రధాన ఏజెండాలో భాగంగా, బీసీ రిజర్వేషన్ల అమలుపై ఏర్పాటైన డెడికేటెడ్ కమిషన్ నివేదికను సభ ముందు ఉంచి సమగ్రంగా చర్చించనున్నారు.

దీనిపై సభ్యుల నుంచి అభిప్రాయాలు సేకరించి అధికారిక ఆమోదం తెలపనున్నారు. అలాగే, పట్టణ ప్రాంతాల్లో పరిపాలనా సౌలభ్యం కోసం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మరియు మున్సిపల్ చైర్మన్లను



నేరుగా ప్రజలే ఎన్నుకునేలా (ప్రత్యక్ష ఎన్నికల విధానం) రూపొందించిన కీలకమైన బిల్లుతో పాటు, మరికొన్ని చట్టసవరణ బిల్లులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపనుంది. అసెంబ్లీ లైవ్ ప్రసారాలను వీక్షించడానికి పైన ఉన్న బటన్ను క్లిక్ చేయగలరు.

# సుప్రియ స్పిన్నింగ్ మిల్ క్వార్టర్స్లో వలస కార్మికుడి ఆత్మహత్య



ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

యడ్లపాడు మండలం బోయపాలెంలోని సుప్రియ స్పిన్నింగ్ మిల్ క్వార్టర్స్లో ఒడిశాకు చెందిన వలస కార్మికుడు గంగా బెహరా (36) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సుమారు రెండేళ్లుగా ఇక్కడే పనిచేస్తున్న ఇతను, మద్యానికి బానిసై నిన్న డ్యూటీకి వెళ్లకుండా గదిలోనే ఉన్నాడు. పిల్లలు సమీపంలోని తెలిసిన వారి క్వార్టర్లో ఉండగా, రాత్రి గదిలో ఒంటరిగా ఉన్న సమయంలో ఉరివేసుకున్నాడు. ఈరోజు ఉదయం డ్యూటీకి పిలిచేందుకు టైం కీపర్ వెళ్లి చూడటంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న యడ్లపాడు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అర్బన్ హౌసింగ్ కాలనీ అపరిశుభ్రత పెరిగి ప్రజల ఇబ్బందులు తెలుసుకొని,మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందితొ పనులు చేపట్టగా పరిశీలించిన.

## -జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్





ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నీ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అర్బన్ హౌసింగ్ కాలని లో అపరిశుభ్రత పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి రాగా జగిత్యాల మున్సిపల్ నుండి 8 జేసీబీ లు 8 బ్లేడ్ ట్రాక్టర్ లు,120మంది మున్సిపల్ లేబర్ లతో పారిశుధ్య పనులు చేపట్ట గా పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ వర్గాలకు పార్టీలకు అతీతంగా కాలని అభివృద్ధి.

అర్బన్ హౌసింగ్ కాలని ప్రజల మౌలిక సదుపాయాలు కల్పన అంతిమ లక్ష్యం గా కృషి చేస్తున్నామని, ప్రభుత్వానికి అండగా ఉండాలని,అర్బన్ కాలని అభివృద్ధి కోసమే జగిత్యాల పురపాలక సంఘం లో విలీనం చేయటం జరిగింది అని,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రెవెన్యూ పరిధి కూడా విలీనం చేయటానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఆలయాలు చర్చి మజీద్ శ్మశాన వాటికల అభివృద్ధి కి కృషి చేస్తున్నామని,డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని అన్నారు.కాలని లో ఎలాంటి పన్నులు వసూలు లేకుండా ప్రభుత్వం నిధులు కేటాయించి వసతులు కల్పిస్తుందని అన్నారు.

విద్య అభివృద్ధి కి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు, 6.5కోట్ల తో ప్రధాన రహదారి నిర్మాణం చేసే విదంగా కృషి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్,మున్సిపల్ ఛైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివ ఆర్డీవో మధుసూదన్, కమిషనర్ సత్య ప్రణవ్,హౌసింగ్ డిఈ భాస్కర్, డీస్పీపురుషోత్తం,కౌన్సిలర్లుచీటిలక్ష్మీనారాయణ,రామకృష్ణ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కోలగాని సత్యం,నాయకులు, అధికారులుతదితరులు పాల్గొన్నారు

అలాగే జగిత్యాల పట్టణ నాయకులు లవంగ రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా రాజేందర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు

# నర్సింగాపూర్ లో 10 లక్షల నిధులతో లక్ష్మి మహిళా సంఘ భవన నిర్మాణశీకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

జగిత్యాల రూరల్ మండలం నర్సింగ పూర్ గ్రామంలో 10లక్షల నిధులతో లక్ష్మి మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళా సమైక్యలకు అనేక విధాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయోజనాలు చేకూర్చుతున్నాడని మహిళలు కోటీశ్వరులు కావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య,ఎఎంసి చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, సర్పంచ్ వంశీ ,ఉప సర్పంచ్ సంతోష్,సమిండ్ల శ్రీనివాస్,ఎంపిడిఓ రమాదేవి, తాసిల్దార్ హకీమ్,ఎంపీవో రవి బాబు,మాజీ సర్పంచులు బాల ముకుందం, సరోజన మల్లారెడ్డి,నరేష్,సర్పంచులు గంగమల్లయ్యా,ప్రకాశ్,మాజీ ఎంపీటీసీ లు కూడుకల లక్ష్మణ్, రాజ నర్సయ్య, ఏఈ విజయ్,ఏపీఎం రాజు,తిరుపతి,శేఖర్ రెడ్డి,మహిళ సంఘ నాయకులు దివ్య,భాగ్య లక్ష్మీ,పద్మ,గడ్డం లక్ష్మీ, వార్డు సభ్యులు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఎ

## రాయికల్ ఉత్తమ అవార్డుకు ఎంపిక కైనా తహశీల్దార్ నాగార్జునను సన్మానించిన పట్టణ సింగిల్ విండో అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు



ట్రై నెట్ న్యూస్ి 18 ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా స్థాయి ఉత్తమ తహసిల్దార్ గా అవార్డుకు ఎంపికైన రాయికల్ తాసిల్దార్ నాగార్జునసాగర్ నుమర్యాదపూర్వకంగా కలిసి పూలగుచ్చశీ మిచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన రాయికల్ సింగల్ విండో అధ్యక్షులు ఏన్గు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు, మునిసిపల్ ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,చెర్లకొండపూర్ సర్పంచ్ అల్లాకొండ సుదర్శన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వాసం రాజేందర్ లు శుభాకాంక్షలు తెలిపారు

## భైంసాలో ఘనంగా 376వ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు





ట్రై నెట్ న్యూస్ి 18 ఆగస్టు 2026

భైంసా పట్టణంలోని గురుకృపా వొకేషనల్ కాలేజీలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డా. ముష్కం రామకృష్ణ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భైంసా మున్సిపాలిటీ చైర్మన్ తూమొల్ల దత్తు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్, సుభాష్,అడ్వకేట్ ప్రవీణ్ కుమార్,తెలంగాణ గౌడ సంఘం నాయకులు గంగాధర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,బిజెపి నాయకులు భోస్లే బాజీరావు పటేల్, డా. మహిపాల్,హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు పెండపు కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆలోచనలు, ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఐక్యత, ఆత్మగౌరవం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

సమాజ అభ్యున్నతి కోసం యువత ఐక్యంగా పనిచేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, యువత, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చీర్యాలలో దుమ్మురేపిన పాపన్నగౌడ్ జయంతి వేడుకలు..!

ట్రై నెట్ న్యూస్ి 18 ఆగస్టు 2026



మేడ్చల్ జిల్లా కీసర మండలం చీర్యాల గ్రామంలో వీరుడు, ధీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. శివలింగాల. వెంకటేష్ గౌడ. సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ కులస్తులు. భారీగా తరలివచ్చారు.

సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తి.. నేటి తరానికి ఆదర్శం అంటూ నినాదాలు చేశారు.

**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..**

పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. ఆయన ధైర్యం, తెగువ, పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

పాపన్నగౌడ్ ఆశయాలు చిరస్మరణీయం..

ఆయన పోరాట స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకం అని అన్నారు. గ్రామంలో పండుగ వాతావరణంలో జరిగిన జయంతి వేడుకలు యువతలో ఉత్సాహాన్ని నింపాయి...

## కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రను నిలిపివేయాలని బాన్సువాడ నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం మరియు RDO గారికి వినతిపత్రం అందజేత





ట్రై నెట్ న్యూస్ి 18 ఆగస్టు 2026

బాన్సువాడ: బాన్సువాడ నియోజకవర్గ కేంద్రంలో BRS వర్కింగ్ ప్రెసిడెంట్ KTR గారి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ బాజిరెడ్డి గోవర్ధన్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు సభ్యత్వ నమోదు ఇంచార్జ్ తోట ఆగన్న గారు, మరియు మాజీ ఎంఎల్సి, ఉమ్మడి జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ VG గౌడ్ గారు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా తోట ఆగన్న గారు మాట్లాడుతూ..**

పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఈ పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ప్రయోజనం అందేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పేదల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సంక్షేమ పథకాలను కాపాడేందుకు ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తామని తోట ఆగన్న గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు అంజిరెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, రత్నాకుమార్, సాయిబాబా, రమేష్, మోరేల్ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పణపల్లిలో పులి కలకలం.



ట్రై నెట్ న్యూస్ి 18 ఆగస్టు 2026

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో పులి సంచరించిందంటూ వస్తున్న వార్తలతో కలకలం చోటు చేసుకుంది.

గ్రామస్తులతోపాటు, సమీప గ్రామాల ప్రజలలో కూడా భయాందోళన నెలకొంది.

అర్పణపల్లి గ్రామానికి చెందిన రైతు గండికోట కుమార్ తన పొలం వద్ద పులిని ప్రత్యక్షంగా చూసినట్లు చెపుతున్నాడు.కుమార్ మాట్లాడుతూ.. సాయంత్రం పొలానికి వెళ్లినప్పుడు పొదల్లో ఏదో కదలిక కనిపించింది. దగ్గరకు వెళ్లి చూడగా పెద్దపులి ఉంది. భయంతో వెంటనే పరుగెత్తుకుని వచ్చి గ్రామంలో చెప్పాను" అని తెలిపారు. గ్రామస్తులు ఆప్రాంతంలో పరిశీలించి చూడగా అక్కడ కొన్ని పాదముద్రలు కనిపించాయి. అవి పెద్దపులి అడుగులే అని ప్రజలు భావిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి పెద్దపులిని పెట్టుకోవాలని సమీప గ్రామాల ప్రజలంతా కోరుతున్నారు. అర్పణపల్లి లో పులి కలకలం పై పూర్తి వాస్తవాలను అటవీశాఖ అధికారులే తేల్చాల్సిఉంది.

## సౌదీ అరేబియా రియాద్ లో జిఐఓ 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ట్రై నెట్ న్యూస్ి 18 ఆగస్టు 2026





గ్లోబల్ ఇండియా ఆర్గనైజేషన్ సౌదీ అరేబియా రియాద్ ఆధ్వర్యంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, భారతీయ సంస్కృతి, వినోదంతో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భారతీయ కుటుంబాలు, చిన్నారులు, కమ్యూనిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.జిఐఓ రియాద్ నాయకత్వం & కోర్ టీమ్ అధ్యక్షురాలు శ్రీమతి ప్రీతి చౌహాన్ ఈ సందర్భంగా అధ్యక్షురాలు శ్రీమతి ప్రీతి చౌహాన్ ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె జి ఐ ఓ గురించి, సంస్థ లక్ష్యాలు మరియు భవిష్యత్ దృష్టికోణాన్ని వివరించారు. మహిళా సాధికారత, యువతలో అవగాహన, కమ్యూనిటీ అభివృద్ధి, విద్య, సాంకేతికతతో పాటు భారతీయ సమాజానికి మరిన్ని అర్థవంతమైన అవకాశాలను కల్పించడమే మా లక్ష్యమని ఆమె తెలిపారు.

**కల్చరల్ & కమ్యూనిటీ హెడ్ శ్రీమతి నీలిమా నాయక్**

కల్చరల్ & కమ్యూనిటీ హెడ్ శ్రీమతి నీలిమా నాయక్ ప్రసంగంతో కార్యక్రమం ముగిసింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సాంస్కృతిక ప్రాధాన్యతను, భారతీయ సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. అలాగే భారత్‌సౌదీ అరేబియా దేశాల మధ్య ఉన్న స్నేహపూర్వక, సుహృద్భావ సంబంధాలను కూడా ప్రస్తావించారు.

జనరల్ సెక్రటరీ శ్రీ విశాల్ కొయిరాలా కోశాధికారి, జాబ్స్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కౌన్సిల్ శ్రీ రమేష్ చౌదరి వైస్ ప్రెసిడెంట్ (విమెన్) శ్రీమతి హర్షలా వాఘ్

యూత్ కౌన్సిల్ శ్రీమతి షగుఫ్తా ఖురేషి ప్రత్యేక వాలంటీర్లు & సహాయక సభ్యులు శ్రీ రామ్ రిలాంగి

శ్రీమతి అర్పిశ్రీ ఓవైస్ కార్యక్రమంలోని ముఖ్య ఆకర్షణగా నిలిచారు ఈ వేడుకల్లో చిన్నారుల కోసం డ్రాయింగ్ పోటీ నిర్వహించడంతో పాటు, భారతీయ సమాజంలోని ప్రతిభను, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా అద్భుతమైన నృత్య, సంగీత మరియు గాన ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి.

ప్రత్యేకంగా, చిన్నారులతో కలిసి కార్యక్రమానికి హాజరైన వారందరూ వేదికపై "వందే మాతరం" ఆలపించిన సందర్భం ఎంతో దేశభక్తి భావాన్ని నింపింది. ఈ క్షణం వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చిరస్మరణీయంగా నిలిచింది.

అనంతరం వివిధ వినోదాత్మక కమ్యూనిటీ కార్యక్రమాలు, హౌసీ ఆటలు నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి హాజరైన సభ్యులు, అతిథుల కోసం విందు కూడా ఏర్పాటు చేశారు.

జి ఐ ఓ రియాద్ కోర్ టీమ్, వాలంటీర్లు, కళాకారులు, ప్రదర్శనకారులు మరియు కమ్యూనిటీ సభ్యుల సమిష్టి కృషితోఈవేడుకలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. రియాద్ ఐక్యత, సంస్కృతి మరియు సేవ ద్వారా భారతీయ సమాజాన్ని ఒక్కటిగా కలుపుతూ ముందుకు సాగుతోంది అని సాట శ్రీనివాస్ మచ్చ తెలిపారు

## దమ్మాయిగూడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ట్రై నెట్ న్యూస్ి 18 ఆగస్టు 2026



దమ్మాయిగూడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కీసర సర్కిల్01 పరిధిలోని దమ్మైగూడ మున్సిపల్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం దమ్మైగూడ వార్డు కార్యాలయం సమీపంలోని వాటర్ ట్యాంక్ వద్ద నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా కమిటీ నాయకులు బంగారు నర్సింగరావు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలుతెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక హక్కులు, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మిక వ్యతిరేకవిధానాలనుఅవలంబిస్తున్నాయనిఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలకు ఐక్య కార్మిక పోరాటాలే పరిష్కారమని అన్నారు.కార్మిక హక్కులు, చట్టాలను కాపాడుకోవడంతో పాటు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకునేలాకార్మికులుఐక్యంగాపోరాటాల ఎనిర్వహించాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ

వర్కింగ్ ప్రెసిడెంట్: దప్పు కృష్ణ,అధ్యక్షులు: బంగారు నర్సింగరావు,ఉపాధ్యక్షులు: ముక్కెర కృష్ణ, సి. వీరేష్, కోటపల్లి లావణ్య, గడ్డం అశోక్,ప్రధాన కార్యదర్శి: బోడ వెంకటేష్,సహాయ కార్యదర్శులు: ఎడవట్ల దేవేందర్, మాసపాక యాదమ్మ, మడిపడిగే దశరథ్, మాసపాక పరుశురాం,కోశాధికారి: మోత్కుపల్లి రాములమ్మ సంయుక్త కార్యదర్శులు: కొలిపాక బిక్షపతి, మోత్కుపల్లి రవి, మునిగడప జయమ్మ, సుగుణ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు: నర్సింగరావు, స్వామి, హరిప్రసాద్, రాణి, మాతమ్మ, అనిత, నవనీత, రాజేశ్వరి, మనోహర తదితరులు. నూతన కమిటీ సభ్యులను కార్మికులు అభినందించారు.

## సీతారామ ప్రాజెక్టుపై ప్రభుత్వ నిర్లక్ష్యం

- **రైతుల ప్రయోజనాలకు తీవ్ర నష్టం**
- **సీతమ్మ సాగర్ బ్యారేజీని వెంటనే పూర్తి చేయాలి..**
- **ఆర్భాటపు ప్రకటనలు తప్ప.. ప్రాజెక్టులపై చర్యలు శూన్యం**
- **సీతారామ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలి...**
- **సీపీఎం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు**

ట్రై నెట్ న్యూస్ి 18 ఆగస్టు 2026





ప్రభుత్వం మీనమేషాలు లెక్కించకుండా సీతమ్మ బ్యారేజీ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని సీపీఎం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మండలంలో సిపిఎం పార్టీ రాష్ట్ర జిల్లా నాయకత్వం పర్యటించి సీతమ్మసాగర్ బ్యారేజీ సీతారామ ప్రాజెక్టు కెనాల్, పంప్ హౌస్, మారెళ్ళపాడు ఎత్తిపోతల పథకంను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కెనాళ్లను ఫీల్డ్ చానల్స్, చెరువులతో అనుసంధానం చేసి రైతులకు సాగునీరు అందిస్తామని, ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన ప్రకటనలు ఆచరణలో కనిపించడం లేదని విమర్శించింది.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాజకీయ ప్రయోజనాల కోసం ప్రకటనలు చేయడం సరికాదని, వాస్తవ పరిస్థితులను రైతాంగానికి వివరించేందుకే ఉమ్మడి ఖమ్మం జిల్లా సీపీఎం బృందం ఈ పర్యటన చేపట్టిందని తెలిపింది. సీతారామ ప్రాజెక్టు పూర్తి కోసం ఈ పర్యటనను మహా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉందని, ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది. 2026 ఆగస్టు 15 నాటికి నీళ్లు ఇస్తామన్నారు.. హామీ ఏమైంది అన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తే లక్షలాది ఎకరాలకుసాగునీరుఅందుతుందిఅన్నారు.ప్రాజెక్టుల పేరు తోరైతులనుమోసంచేయొద్దు అనిసీతమ్మ సాగర్, సీతారామ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రూ.2 వేల కోట్లు కేటాయిస్తే 53 వేలఎకరాలకు సాగునీరు ప్రగళ్లపల్లి లిఫ్ట్‌తో 30 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. సీతారామ ప్రాజెక్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకే కాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తలమానికమైన ప్రాజెక్టు అని పేర్కొంటూ, ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న ప్రజలను సీపీఎం అభినందించింది. కుమ్మరిగూడెం, అమ్మగారిపల్లి ప్రాంతాల ప్రజలు ఇప్పటికే పలుమార్లు భూములు కోల్పోయారని, ఇప్పటికీ నిర్వాసితుల సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేసింది.

అమ్మగారిపల్లిలో ఇంకా సుమారు 3435 మంది నిర్వాసితులకు కోర్టు తీర్పు అనుకూలంగా ఉన్నప్పటికీ, వారికి న్యాయం జరగాల్సి ఉందని పేర్కొంది. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన ప్రతి నిర్వాసిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసింది. సీతారామ ప్రాజెక్టు ద్వారా మణుగూరు మండలానికి కూడా సాగునీరు అందే అవకాశం ఉందని, దాదాపు 20 వేల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపింది. తుమ్మలచెరువు పూర్తయినప్పటికీ దాని కింద సుమారు8 వేల ఎకరాలకు సాగునీరు అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ప్రభుత్వం నీరు ఇస్తామని చెప్పినందునే రైతులు నార్లు పోశారని, ఇప్పుడు నీరు అందక పంటలు ఎండిపోతుంటే ఈ నష్టానికి బాధ్యత ఎవరిదని ప్రశ్నించింది.

పాల్వంచ రూరల్, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, జూలూరుపాడు తదితర మండలాల్లో భూముల సర్వేలు చేసినప్పటికీ, రైతులకు నష్టపరిహారం అందించే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోలేదని విమర్శించింది. భూములు సేకరించే ముందు రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తామని హామీ ఇచ్చి, ఆ తర్వాత పట్టించుకోకపోవడం రైతులను మోసం చేయడమేనని ఆరోపించింది.

ప్రాజెక్టు పనులు, కాలువల నిర్మాణం, భూసేకరణ, నష్టపరిహారం తదితర అంశాల్లో అనేక అనుమానాలు, అవకతవకల ఆరోపణలు వస్తున్నాయని, ప్రభుత్వం వాటిపై పారదర్శకంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది. రాజీవ్ సాగర్ కెనాల్‌కు నిధులు విడుదల చేసి ఖర్చు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం, సీతమ్మ బ్యారేజీతో పాటు అనుబంధ కాలువల పనులను కూడా వేగంగా పూర్తి చేసి రైతులకు సాగునీరు సీఅందించాలని కోరింది.సీతారామ ప్రాజెక్టు కాలువలను చెరువులు, ఫీల్డ్ చానల్స్‌తో అనుసంధానం చేయాలి..

నిర్వాసితులకున్యాయమైన పరిహారం అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో పోతినేని సుదర్శన్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి. నున్నా నాగేశ్వరరావు. సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు , మాచర్ల భారతి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అన్నవరపు కనకయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై విక్రం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.బండి పద్మ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలుఎర్ర శ్రీనివాసరావు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సభ్యులు మడిపల్లి గోపాలరావు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు.మెరుగు సత్యనారాయణ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి వంశీకృష్ణ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు.భూక్యా రమేష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు.మర్మం చంద్రయ్య జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు .పాయం నరసింహారావు సిపిఎం మండల కార్యదర్శి.సిపిఎం సీనియర్ నాయకులు సర్గం బాలనర్సయ్య,వాసిరెడ్డి వరప్రసాద్.కుమ్మరిగూడెం మాజీ సర్పంచ్ పాయం భద్రయ్య,అశ్వాపురం సిపిఎం మండల కమిటీసభ్యులుఅశోక్‌రెడ్డి,శంబిరెడ్డిశంబిరెడ్డి,సాంబశివరావు,దండి రాములు, మోకాళ్ళ రమేష్,పాయం విజయ, బొడ్డు రాములు,బొమ్మరాతి రామయ్య, మోహన్ రెడ్డి,నరసింహాచారి,పాయం జానకమ్మ, మణుగూరు మండల కమిటీ సభ్యులు కొడిశాల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం.

త్రి నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

ప్రభుత్వబాలికలజూనియర్ కళాశాల మహబూబాద్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం" కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందంలి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాలలో చదివే దాదాపు 550 మంది విద్యార్థులు పేద బడుగు బలహీన వర్గాల వారికి సేవ చేయాలన్న ఉద్దేశంతోటిఅన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఆరోగ్యకరమైన సమస్యలుకు పరిష్కారం చూపడం కోసం అడగగానే మేమున్నామని ముందుకు వచ్చిన వెన్నెల తల్లి పిల్ల హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ కళ్యాణ్ జోష్ణ రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మహబూబాద్ జిల్లాలో ఉన్న ఏకైక ప్రభుత్వ బాలికల కళాశాలలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూసద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నవాళ్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇలాంటి కళాశాలలో చేరడం ద్వారా అనేక ప్రయోజనాలు పొందుతారని , ఇలాంటి మంచి అవకాశాలు మీ దగ్గరికే వస్తాయని, ప్రభుత్వం కూడా పేదవారికి విద్య వైద్యం ఉచితంగా అందించే బహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రతి ఒక్కరు వాటిని వినియోగించుకుని విజయాలు పొంది ఉన్నత స్థానం ను అధిరోహించాలని సూచించారు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం







వెన్నెల తల్లి పిల్లల హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ కళ్లెం జ్యోత్స్న రెడ్డి కళాశాలలోని దాదాపు 500 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఎవరైతే సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ జ్యోత్స్న మాట్లాడుతూ ప్రతి ఆడపిల్ల యవ్వన దశలో వచ్చే మార్పులను వచ్చే ఇబ్బందులను ఎవరికీ చెప్పకపోవడం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని అలా కాకుండా చిన్న సమస్య ఎదురైన వెంటనే తల్లిదండ్రులకు కానీ మిత్రులకు కానీ చెప్పి డాక్టర్ని సంప్రదించి సరైన సలహాలు సూచనలు పాటిస్తే ఆరోగ్య సమస్యలు తొలుగుతాయని వివరించారు. కౌమార వయసులో అమ్మాయిలు ఎక్కువగా 8 రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారని వాటిలో ప్రధానమైనవి పిసిఒడి, పిసిఓఎస్ వల్ల హార్మోన్స్ ఇన్ బ్యాలెన్స్ అవడం అనిమియా, బలహీనత, తల తిరగడం, పోషకాహార లోపాలు, రుతు సమస్యలు, అన్న బాడీ నొప్పులు,ఎక్కువ తక్కువ కావడం వల్ల బ్లీడింగ్ కావడం, ఊబకాయం లేదా సన్నబడడం, చర్మసంబంధిత సమస్యలు, మానసిక ఒత్తిడి, వల్ల ఆందోళన, పరిశుభ్రత లోపం వల్ల అనారోగ్యం పాలు కావడం ప్రస్తుతం ప్రతి ఆడపిల్ల ఎదుర్కొంటున్నసమస్యలనుధైర్యంగా సిగ్గుపడకుండా తల్లిదండ్రులను,డాక్టర్నుసంప్రదించిపరిష్కరించుకోవాలని తెలుపుతూ ప్రతి ఒక్కరూ సమతుల్య ఆహ్వానం అనగా ఆకుకూరలు, పండ్లు, తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రతి రోజు వాకింగ్, యోగ చేయడంతో ఒత్తిడి తగ్గుతుందని తెలియజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇంటర్ విద్య అధికారి సిహెచ్ మదర్ గౌడ్ మాట్లాడుతూ కళాశాలలో ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరం ప్రతి పేద విద్యార్థికి ఉపయోగకరమైంది ఎంతో ఏర్పాటుచేసిన కళాశాల ప్రిన్సిపల్నిఎన్ఎస్ ఎస్ విభాగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్ళెం వీరారెడ్డి విద్యార్థులకు అవసరమైన శానిటేషన్ కోసం 5000 రూపాయలు విరాళంగా ప్రిన్సిపాల్ కి అందజేయడం జరిగింది.

ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ చొప్పరి శ్రీనివాస్ వందన సమర్పణ చేయడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి,వార్డ్ కౌన్సిలర్ రవి, బోళ్ళ రాజు, కాట భాస్కర్, సల్వాయి దిలీప్, సరిత, బాలుర కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గణేష్, నయీమ్ పాష, కళాశాల అధ్యాపకులు రవి కిరణ్, శ్రీను,కిరణ్, రియాజ్, స్వాతి, భార్గవి, సరిత, ఉప్పలయ్య, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేవకు దక్కిన అథిధి గౌరవం
# ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి

త్రి నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

మార్కాపురం పట్టణంలోని ఎస్ వి కె పి కళాశాలలో నిర్వహించిన 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పలు రకాలుగా 3 దశాబ్దాలనుండిస్వచ్ఛందంగా సేవలు చేస్తున్నందుకు సామాజిక సేవలో ఉన్నవారికి మార్కాపురం కలెక్టర్ ఎం విజయ సునీత జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు ఓ ఎస్ డి నవజ్యోతి మిశ్రా డి ఎఫ్ ఓ అబ్దుల్ రవూఫ్ ఆర్డీవోలు వెంకట శివరామిరెడ్డి, అజయ్ కుమార్ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చేతులు మీదుగా ఉత్తమ సామాజిక కార్యకర్తగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ గా బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రశంసా పత్రం అందుకున్నారు అనంతరం బి యస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా సేవలు చేస్తున్న సందర్భంగా వేరువేరు స్వచ్ఛంద సేవా సంస్థల దగ్గర అవార్డ్స్ తీసుకున్న రెండు గౌరవడాక్టరేట్స్ పొందినా దాని కంటే మార్కాపురం






జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారుల చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకోవడం చాలా ఆనందాన్నిచ్చిందన్నారు. ఈ క్రెడిట్ అంతా కూడా మా తల్లిదండ్రులు బుసిరెడ్డి పుల్లారెడ్డి బుసిరెడ్డి వెంకటమ్మలు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు పరమ పూజ్య రవిశంకర్ గురూజీకి మరియు నా తోటి పని చేసే ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్స్, వాలంటీర్స్ అందరికి కూడా అంకితం ఇస్తున్నామని తెలియజేశారు. ముఖ్యంగా సేవలు అనాధ శవాలకి అంత్యక్రియలు నిర్వహించడం మిగులు భోజనాలు అన్నార్తులకు పంచడం వృద్ధులకు సేవలు అందించడం అందరూ ఆరోగ్యంగా ఉండడానికి యోగా నిర్వహించడం విద్యార్థిని విద్యార్థులు యుక్తి ముక్తి శక్తితో ముందుకు వెళ్లడానికి శిక్షణ ఇవ్వడం ప్రతి సోమవారం గిద్దలూరు కాశినాయన దగ్గర భోజనం దాతల సహాయంతో ఏర్పాటు చేయడం అందరిని కలుపుకొని ముందుకు వెళుతున్నందుకు ఈ ప్రశంసా పత్రం ఇచ్చారన్నారు. కలెక్టర్ ఎమ్ విజయ సునీతకు మరియు జిల్లా అధికారులు అందరికీ నాకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా అని నారాయణరెడ్డి తెలిపారు.

# ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

త్రి నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

మంగళవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, డైనింగ్ హాల్, వంటశాల మరియు విద్యార్థుల వసతి గదులను స్వయంగా పరిశీలించారు.

తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలను, అభ్యాసన స్థాయిలను పరిశీలించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.మెనూ ప్రకారం విద్యార్థులకు సమయానికి నాణ్యమైన, రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. తాగునీటి శుద్ధి ప్లాంట్, పరిసరాల పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థుల ఆరోగ్య విషయంలో ఎలాంటి అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు.ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా





ప్రణాళికలు రూపొందించాలని, విద్యార్థులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే స్థానిక వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి వైద్యం అందించాలని అన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.భోజనం చేస్తూ విద్యార్థులతో కలెక్టర్ ఆత్మీయంగా ముచ్చటించారు. నిత్యం అందుతున్న ఆహార నాణ్యత, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, హాస్టల్ వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మెనూ ప్రకారం నిర్ణీత సమయానికి వేడివేడిగా, నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని వంటశాల, డైనింగ్ హాల్, తాగునీటి ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలనిఆహారతయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన దినుసులు మాత్రమే ఉపయోగించాలని అన్నారు.

విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటూ శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని, ప్రభుత్వంకల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి శిరీష, ప్రిన్సిపాల్ జయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాలెడ్జ్ పార్టనర్ గా డా: జి వెంకట్రామిరెడ్డి



త్రి నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

మాచర్ల నియోజకవర్గ నాలెడ్జ్ పార్టనర్ గా డా :జి. వెంకట్రామిరెడ్డిని నియమిస్తూ పల్నాడు జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ను పర్యవేక్షిస్తూ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన చేసే వాటిలో సలహాలు, సూచనలు ఇస్తారు. అమరావతిలోని ప్రణాళిక శాఖకు అనుసంధానంగా ఉంటూ ఎప్పటికప్పుడు అభివృద్ధి కొరకు ప్రణాళికలు తయారు చేస్తారు. స్థానిక శాసనసభ్యులుతో అనుసంధానంగా ఉంటూ అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో చేదోడు వాదోడుగా పనిచేస్తారు.

# కొత్త పెన్షన్లు ఎప్పుడు? ప్రభుత్వాన్ని ప్రశ్నించిన డాక్టర్ షేక్ మహబూబ్ వలి

త్రి నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు.అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా ఇప్పటివరకు ఒక్క కొత్త పెన్షన్ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు లక్షల సంఖ్యలో నూతన పెన్షన్ల కోసం అర్జీలు పెట్టి ఎదురుచూస్తున్నారని తెలిపారు.అత్యవసర వైద్య అవసరాల కోసం కలెక్టర్ల పరిధిలో 200 పెన్షన్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినా, ఇప్పటివరకు ఎటువంటి జీవో విడుదల కాలేదని ఆయన గుర్తుచేశారు.ఎన్నికల సమయంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం భర్త చనిపోతే మాత్రమే భార్యకు వితంతు పెన్షన్ ఇస్తున్నారని, కొత్తగా అర్జీ పెట్టుకున్న వితంతువులకు,



బడుగు బలహీన వర్గాలకు, దళితులకు, పేద కుటుంబాలకు పెన్షన్లు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పేద కుటుంబాల పోషణకు పెన్షన్లు అత్యవసరమని, ప్రభుత్వానికి పేదలపై నిజంగా ప్రేమ ఉంటే వెంటనే నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డాక్టర్ షేక్ మహబూబ్ వలి కోరారు.

# ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షురాలు




-నేహా జంతర్ మంతర్ ఉద్యమం వేదికగా పౌర సమాజానికి, విద్యార్థులకు .
-(ఎఐఎస్ఎ ) విప్లవాత్మక అభినందనలు తెలిపారు

త్రి నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

ద్వేషాన్ని వీడి ప్రేమ, ఐక్యతతో పోరాట బాట పట్టిన నేటి జెన్–జీ (Gen ) యువత.ఉద్యమాలను కులం, మతం, లింగం ప్రాతిపదికన విభజించి అణచివేసే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపు.బెంగాల్లో నిరసనకారులపై మత ముద్రలు.. బీహార్లో దళిత విద్యార్థులపై పోలీసుల కుల వివక్షను ఖండించిన విద్యార్థి సంఘాలు.15 ఏళ్ల బాలికలపై కూడా ఎఫ్ఐఆర్లు నమోదు చేయడంపై ఆందోళన.కేంద్ర



ప్రభుత్వ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA), నూతన జాతీయ విద్యా విధానం (NEP 2020)లను వెంటనే రద్దు చేయాలి. నీట్ (NEE౬) వంటి ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలి.విద్యావ్యవస్థలో కార్పొరేట్, ప్రైవేట్ కోచింగ్ మాఫియా లాభాపేక్షను అడ్డుకోవాలని డిమాండ్. ఆంధ్ర ప్రదేశ్ లో ఉద్యోగ నియామక సమస్యలు, ఫీజు రీయింబర్స్మెంట్పై పోరాడుతున్న విద్యార్థులకు పూర్తి సంఘీభావం. పేపర్ లీకేజీలు లేని పారదర్శక విద్యావ్యవస్థ, సమాన ఉచిత విద్య, ఉద్యోగావకాశాల కోసం దేశవ్యాప్త ఐక్య పోరాటం.

# వేల్పూర్: కళ్యాణ లక్ష్మి చెక్ తో పాటు తులం బంగారం ఇవ్వాలి
# బిఆర్ఎస్ నాయకుల నిరసన





త్రి నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

వేల్పూర్ లోని తాసిల్దార్ కార్యాలయం ముందు వేముల ప్రశాంత్ రెడ్డి ధర్నా చేపట్టారు. తెలంగాణ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేద మహిళలు రైతులు, వృద్ధుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా నిర్వీర్యం చేస్తుందని వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తులం బంగారం హామీని కూడా అమల్లోకి తీసుకురావాలంటూ అనంతరం ప్రజల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మహిళలతో కలిసి ఎమ్మార్వో కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

త్రి నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

కోరుట్ల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండా కిషన్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు పడాల నారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని అభినవ చక్రవర్తి తెలంగాణ చత్రపతి బహుజనుల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌడ సభ్యులు మాట్లాడుతూ ఆయన చేసిన పోరాటాలను ఆయన కొనసాగించిన యుద్ధాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని అటువంటి మహావీరుడు మా గౌడ సంఘంలో జన్మించినందుకు ఎంతో గర్విస్తూ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజామాజీ అధ్యక్ష ఉపాధ్యక్షులు కుంట నారాయణ గౌడ్,



వల్లకొండ ధనుంజయ గౌడ్, సుదవేణి రవి గౌడ్, ప్రకాష్ గౌడ్, కుంట రాజన్న, సుదవేణి మహేష్ బోల్లపెల్లి శ్రీనివాస్, పోతుగంటి రాజా గౌడ్, గొల్లపల్లి శ్రీనివాస్, కుంట తిరుమల్,బత్తిని అంజన్న, కుంట పరమేష్, గడ్డం వెంకటేష్, గౌడ సభ్యులు పాల్గొన్నారు.

# ఆలూరు ఎన్ టీ వీ రిపోర్టర్ శ్రీధర్ కొత్త షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి హాజరైన పాత్రికేయులు.







త్రి నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులు శ్రీధర్ ని పూలమాల శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. నూతన వ్యాపార ప్రస్థానం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి పాత్రికేయులను ఆహ్వానించి ఆత్మీయంగా ఆదరించిన శ్రీధర్ అన్నగారికి పాత్రికేయ మిత్రులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలూరు పట్టణానికి చెందిన పలువురు పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులకు శిక్షణా కార్యక్రమము





ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026

గూడూరు మండలం, వెందోడు గ్రామము నందు ఉద్యాన శాఖ ఆధ్వర్యం లో ఆయిల్ పామ్ పంట సాగు , సస్యరక్షణ మరియు యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. డి తిరుపాలు, ఉద్యాన శాస్త్రవేత్త - కె.వి.కె పెరియవరం , యన్. సునీత ఉద్యాన అధికారిణి –గూడూరు , బి. గోపి నాయక్ , సహాయ వ్యవసాయ సంచాలకులు - గూడూరు, వి రమేష్ , మండల వ్యవసాయ అధికారి - గూడూరు మరియు 3 యఫ్ ఆయిల్ పామ్ కంపెనీ ఏ. జి.యం పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమం లో ఆయిల్ పామ్ సాగు ప్రాముఖ్యత, ఉద్యాన శాఖ ద్వారా అందించే ప్రోత్సాహకాలు ,వేసుకొదగ్గ అంతర పంటలు మరియు పంటల యాజమాన్యం గురించి కూలంకుషంగా రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

ఎల్నినో ను అధిగమించడం కొరకు ప్రత్యామ్నాయ పద్ధతులు , మరియు నవధాన్యాలు (పి.యం.డి.యస్) విత్తనాల యొక్క విశిష్టతను వ్యవసాయ అధికారులు రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు యన్.శంకరయ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గంగారం మండలంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం & యూనిఫామ్ క్లాత్ పంపిణి






ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026

గంగారం మండలం: మండలంలోని ప్రాథమిక (పిఎస్) ప్రాథమికఉన్నత(యుపిఎస్)పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం స్థానిక ఎం ఆర్ సి, గంగారంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) సిహెచ్ విష్ణువర్ధన్ రావు మరియు కోమట్ల గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ూా, శ్రీకళ పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులకు పాఠశాల విద్యకు సంబంధించిన వివిధ అంశాలపై అధికారులు దిశ నిర్దేశం చేశారు.అనంతరం మండలానికి వచ్చిన విద్యార్థుల స్కూలు యూనిఫామ్ క్లాతును పాఠశాలల వారీగా సంబంధిత స్థానిక టైలర్లకు కుట్టించేందుకు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థుల యూనిఫామ్ లను నిర్ణిత సమయంలో కుట్టించి, విద్యార్థులకు అందేలా పాఠశాలల వారీగా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గంగారం మండలంలోని అన్ని యాజమాన్యాల పరిధిలోని పిఎస్, యుపిఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

**స్థలం: ఎం ఆర్ సి, గంగారం.**

# సైబర్ మోసాల వలలో పడొద్దు.. ఒక్క క్లిక్ జీవితాన్ని మార్చొచ్చు!



**--- ఎన్టీఆర్ జిల్లా రూరల్ డీసీపీ బి. లక్ష్మీనారాయణ ఐ పి ఎస్**



ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026

జగ్గయ్యపేటలోని విశ్వభారతి డిగ్రీ కళాశాల, మాండవ ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ క్రైమ్‌పై అవగాహనా సదస్సులు

జగ్గయ్యపేట:"మీ ఫోన్ మీ చేతిలో ఉంది.. కానీ మీ ఫోన్‌లోని సమాచారం ఎవరి చేతిలో ఉంది?" --- నేటి డిజిటల్ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన ప్రశ్న ఇది.ఒక్క క్లిక్.. ఒక్క ఓటీపీ .. ఒక్క లింక్ --- చాలు. ఖాతాలోని డబ్బు మాయమవ్వడానికి కొన్నిసార్లు నిమిషాలు కూడా పట్టడం లేదని పోలీసు అధికారులు హెచ్చరించారు. జగ్గయ్యపేటలోని జె ఆర్ సి --విశ్వభారతి డిగ్రీ కళాశాల మరియు మండవ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం సైబర్ క్రైమ్స్‌పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంచడంతో పాటు, సైబర్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.

ఈ కార్యక్రమాలకు ఎన్టీఆర్ జిల్లా రూరల్ డీసీపీ బి. లక్ష్మీనారాయణ ఐ పి ఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సైబర్ నేరాల తీరుపై అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతికతను సైబర్ నేరగాళ్లు ఏ విధంగా తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నారో, ప్రజలను నమ్మించి వారి వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, డబ్బును ఎలా కాజేస్తున్నారో పవర్పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వాస్తవ సంఘటనలను ఉదాహరణలుగా వివరిస్తూ అవగాహన కల్పించారు.

**"నమ్మకం కాదు.. నిర్ధారణ ముఖ్యం"**

ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులను అనుసరిస్తున్న నేపథ్యంలో అప్రమత్తతే ప్రధాన రక్షణ అని అధికారులు సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం, తెలియని వ్యక్తులకు ఓటీపీ లు చెప్పడం, బ్యాంకు వివరాలు, పిన్ లు, పాస్వర్డ్ లు లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వంటి చిన్న తప్పిదాలు పెద్ద నష్టాలకు దారితీస్తాయని వివరించారు.

ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియాను వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్స్ , మెసేజెస్ , లింక్స్ , ఆన్లైన్ ఆఫర్స్ , ఉద్యోగ అవకాశాల పేరుతో వచ్చే సందేశాలను గుడ్డిగా నమ్మవద్దని సూచించారు."సాంకేతికత మన జీవితాన్ని సులభం చేయాలి.. మన జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టకూడదు" అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర , ఏసీపీ చలసాని శ్రీనివాసరావు, జగ్గయ్యపేట సీఐ పి. వెంకటేశ్వర్లు, ఎస్ ఐ రాజు పాల్గొని సైబర్ నేరాల నివారణ, డిజిటల్ భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**విద్యార్థులకు కీలక సందేశం**

సైబర్ నేరాలపై అవగాహన అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు, దాని వెనుక దాగి ఉన్న ప్రమాదాలను కూడా గుర్తించాలని సూచించారు.ఈ సందర్భంగా జె ఆర్ సి --విశ్వభారతి డిగ్రీ కళాశాల సెక్రటరీ ఒ కరస్పాండెంట్ పెనుగొండ రాజీవ్ , ప్రిన్సిపాల్ కె .యన్ . రమేష్ , వైస్ ప్రిన్సిపాల్, డైరెక్టర్లు జె. తిరుపతిరావు, వి వి ఎల్ నారాయణరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మాండవ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యార్థులకు పుస్తకాల్లోని విద్యతో పాటు, జీవితంలో ఎదురయ్యే వాస్తవ సవాళ్లపై అవగాహన కల్పించడంలో భాగంగా ఇలాంటి అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

**చివరగా ఒక హెచ్చరిక.. ఒక బాధ్యత**

"ఓటీపీ మీది.. పిన్ మీది.. పాస్వర్డ్ మీది..అవి ఎవరికీ చెప్పకపోవడం మీ భద్రతకు మొదటి అడుగు."డిజిటల్ ప్రపంచంలో వేగం ఎంత పెరిగిందో.. సైబర్ నేరగాళ్ల మోసాలు కూడా అంతే వేగంగా మారుతున్నాయి. అందుకే అప్రమత్తతే ఆయుధం.. అవగాహనే రక్షణ.. బాధ్యతాయుతమైన డిజిటల్ వినియోగమే భద్రతకు మార్గం అని సదస్సుల ద్వారా విద్యార్థులకు బలమైన సందేశాన్ని అందించారు

# రోడ్డు భద్రత కార్యక్రమం.. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026

మహబూబాబాద్ జిల్లా(ఆగస్టు 18)కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని జె ఎన్ టి యూ హెచ్ ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలోరోడ్డుభద్రతకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ,ట్రాఫిక్ నిబంధనలు, సురక్షిత ప్రయాణంపై అవగాహన కల్పించారు.జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు.మద్యంసేవించి వాహనం నడపకూడదని, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని



సూచించారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వంటి కారణాలతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదని అధికారులు స్పష్టం చేశారు. అలాగే మైనర్లకు వాహనాలు నడపడానికి ఇస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సంబంధిత వాహనం రిజిస్ట్రేషన్ రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు.

తల్లిదండ్రులు,వాహన యజమానులు మైనర్లకు వాహనాలుఇవ్వకుండాబాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.విద్యార్థులురోడ్డుభద్రతపైఅవగాహనపెంపొందించుకుని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని అధికారులు కోరారు. రోడ్డునిబంధనలుపాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్, వెంకట్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర అభివృద్ధికి భట్టి విక్రమార్క 'వరాల జల్లు'.. రూ.11 కోట్ల నిధులు మంజూరు

**-మధిర మండల అభివృద్ధికి నిధుల వరద రహదారులు, వంతెనల నిర్మాణానికి భారీగా నిధులు**

ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026

ఈ రోజు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖల మంత్రి గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క గారి కృషితో మధిర మండల అభివృద్ధికి మంజూరైన రూ.11 కోట్ల నిధుల వివరాలను వెల్లడించారు.పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి (రోడ్లు) శాఖ జి.ఓ.ఆర్‌టి. నం.435 ద్వారా సి ఆర్ ఆర్ 2026-27 గ్రాంట్ కింద మధిర మండలంలో మూడు కీలక రోడ్డు అభివృద్ధి పనులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

**మంజూరైన అభివృద్ధి పనులు**

-నక్కలగరువు ాఔణ రోడ్డు నుంచి బుచ్చిరెడ్డిపాలెం వరకు జిలుగుమాడు మీదుగా 2.50 కి.మీ. రోడ్డు నిర్మాణం -- రూ.4.50 కోట్లు

- జిలుగుమాడు నుంచి నక్కలగరువు వరకు శివాలయం మీదుగా 2.50 కి.మీ. రోడ్డు నిర్మాణం -- రూ.4.50 కోట్లు

-వంగవీడు--నక్కలగరువురహదారిపైపాలవాగుపై





హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం -- రూ.2.00 కోట్లు

మొత్తం రూ.11.00 కోట్ల నిధులు మంజూరు కావడం మధిర మండల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.మధిర అభివృద్ధిని తన బాధ్యతగా భావించి, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, మెరుగైన మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో భట్టి విక్రమార్కగారు నిధులు మంజురు చేయిస్తు అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నారు.

మధిర మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే పట్టుదలతో లిభట్టి విక్రమార్కగారు నిరంతరం కృషి చేస్తూ, అవసరమైన చోట నిధులు మంజూరు చేయిస్తూ మధిర అభివృద్ధికి నిధుల వరద పారిస్తున్నారని నాయకులు కొనియాడారు.

గతంలో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న రోడ్లు, వంతెనల వంటి ప్రజలకు అత్యవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని తెలిపారు.

మధిర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి రూ.11 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో మధిర మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత రామనాథం, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం సర్పంచ్ సంపసాల రామకృష్ణ కౌన్సిలర్లు యన్నం కోటేశ్వరావు, దోర్నాల శిరీష, బెజ్జం రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరువేదుల వెంకటేశ్వరరావు, మువ్వా వెంకయ్య, బాబు సామినేని రామనాథం, డివిజన్ కమిటీ అధ్యక్షులు దోర్నాల నాగ మురళి, తిరువీధుల రమేష్, దోర్నాల సంతోష్, దోర్నాల చిన్నకృష్ణ, దోర్నాల రవి, గొలమందల శీను మొదలగువారు పాల్గొన్నారు

# అల్లిపూర్ లో సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026

జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నా
మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్
ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ...
సర్వాయి పాపన్న సాధారణ గీత కుటుంబంలో జన్మించినప్పటికీ భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా పెట్టుబడిదారుల విధానాలకు వ్యతిరేకంగా బహుజన సమాజాన్ని స్థాపించాలనే లక్ష్యంతోని ఒక పోరాట యోధునిగా మారినాడు
కిలాసాపూర్ కేంద్రంగా ఒక కోట ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటపై జెండా ఎగరవేసినాడు
సర్వాయి పాపన్న గౌడ కులము లో జన్మించడం గీత కార్మికులు గర్వ కారణంగా భావించాలి
సర్వాయి పాపన్న రేణుక ఎల్లమ్మ తల్లి ఆరాధకుడు వారు గీత వృత్తి ప్రోత్సహింపచేయడానికి అనేక విధాల మార్పులు తీసుకురావడం జరిగింది
సర్వాయి పాపన్న భౌతికంగా మనలో లేనప్పటికీ వారి ఆలోచన విధానాలు మనలో ఒక స్ఫూర్తినిచ్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనకు తోడు పడిందని చెప్పక తప్పదుఆనాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ ఆరంభంలో పెద్దలు కేసీఆర్ బహుజన నాయకుల అందరి స్ఫూర్తితోని ఏ విధంగా భోజనం రాజ్యం స్థాపింప చేయడానికి పోరాటం చేయడం జరిగిందో అదే స్ఫూర్తితో ని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం తెలంగాణ రాష్ట్రం సాధింప చేసుకోవడం జరిగిందిసాధారణ గీత కార్మిక కుటుంబంలో జన్మించి గోల్కొండ కోట కిలాపై జెండా ఎగరవేయడం అంటే ఎవరు ఊహించలేదుసర్వాయి పాపన్న ది గెరిల్లా యుద్ధ నైపుణ్యం



కెసిఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేపిస్తే 51% బహుజన్లు ఉన్నారు
రేవంత్ రెడ్డి సర్వేలో బీసీ శాతం ఎలా తగ్గింది ఎక్కడైనా జనాబ పెరుగుతుంద తగ్గుతుందా
గీత వృత్తి అనేది అత్యంత ప్రమాదకరమైనది
కల్లు అనేది ఆరోగ్యానికి మంచిదని డాక్టర్లు కూడా చెబుతున్నారు అలాంటి వృత్తి ఇప్పుడు ప్రమాదంలో పడిపోయింది ఈ బెల్ట్ షాపుల వల్ల గీత వృత్తి పడిపోయింది ప్రభుత్వానికి ఆదాయం కనిపిస్తుంది కానీ ప్రజల ఆరోగ్యం కనిపించడం లేదు
పోలీసు వాళ్లు తాగుమని చెప్పేది వాళ్లే ఊదిపిచ్చేది వాళ్లే పోలీస్ శాఖకు ఇది ఒక ఆదాయం మార్గం అయిందిరాజకీయాలు ఎలా ఉన్నా బలహీనవర్గాల కులవృత్తులు ప్రోత్సహించాలి
అల్లిపూర్ గురుకులం స్కూల్లో 75 శాతం బలహీన వర్గాల వారున్నారు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రతిపాదించారు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కొత్త పాఠశాల కాదు రేవంత్ రెడ్డి నూతన విద్య విధానం మెరుగైన బోధన చేయడానికి కొత్త పాఠశాల ఏర్పాటు చేయండి మేం సంతోషపడతాం కెసిఆర్ ఏర్పాటు చేసినటువంటి ఈ గురుకుల పాఠశాలలు అన్నింటినీ కూడా తరలించి ఇంటిగ్రేటెడ్ స్కూల్లో పెడతారంట ఇది ఆశ్చర్యంగా ఉందిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెనుకబడిన తరగతుల వారికి విద్యా ఉద్యోగ అవకాశాల్లో



అవకాశాలు రావాలని రిజర్వేషన్లు కల్పింప చేస్తే దాన్ని కెసిఆర్ అవలంబించారు
రేవంత్ రెడ్డి కులాలేంటి మతాలు ఏంటి అని అంటున్నారుడబ్బులు ఉన్నవానికి కులం అక్కర్లేదు
తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం ప్రధానమైనది
చెట్లు పెంచడానికి 5 ఎకరాల భూమి ఇవ్వాలని జీవో ఉన్నది భూమి లేనిది ఎక్కడికెళ్ళి ఇవ్వాలని ప్రభుత్వం అంటుంది
భూమి లేకపోతే భూ కొనుగోలు పథకం ద్వారా భూమి కొనుగోలు చేసి అందులో చెట్లు పెట్టి ఇవ్వాలి
ప్రమాద బీమా ఉన్నది అసులు బాసి సంవత్సర కాలం అవుతుంది
ఎలాగైతే షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి కనుమరుగు చేస్తున్నారో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కేసీఆర్ ప్రారంభిస్తే రేవంత్ రెడ్డి దాన్ని కనుమరుగు చేస్తున్నారు
గీతా కార్మికులకు ప్రమాద బీమా సంవత్సరమైనా ఆర్థిక సహకారం సహాయం అందడం లేదు
దేశంలో ఎక్కడలేని విధంగా బీడీ కార్మికులకు పింఛన్లు ఇస్తే ఇప్పుడు కొత్త పింఛన్లు రావడం లేదు
అందరం సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలి. ఎందుకంటే సమాజం మార్పు రాజకీయ మార్పు అనేది మనం కోరుకోవాలి

# తాసిల్దారు ను ఘనంగా సన్మానించిన సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు

ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026

ఉత్తమ తాసిల్దారుగా అవార్డు పొందిన కార్తీక్ కుమారు ను మంగళవారం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద చేర్యూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు ఆధ్వర్యంలో తాసిల్దారును పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు అంకితభావంతో సేవలు అందిస్తూ, ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో



కూడాఇదే విధమైన సేవా నిరతిని కొనసాగించాలని ఆకాంక్షించారు,?అనంతరంతాసిల్దార్‌మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి అవార్డు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పారదర్శకంగా కృషి చేస్తానని,ఈ గుర్తింపు తనపై బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్,ఉప సర్పంచ్ కొండల్, వార్డు మెంబర్లు పురుగుల లాలయ్య, సామ కుమారస్వామి, గొౖరె జంగయ్య, కేశమోని జంగయ్య తదితరులు పాల్గొన్నారు

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
బుధవారం ,ఆగస్టు19, 2026
www.trinetnews.com

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి వార్డ్ మెంబర్ పురుగుల లాలయ్య



ట్రైన్ నెట్ న్యూస్ 18 ఆగస్టు 2026

మండల పరిధిలోని చేర్యూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎనిమిదో వార్డులో మంగళవారం వార్డ్ మెంబర్ పురుగుల లాలయ్య పాత ఇళ్ల ప్రాంగణాల వద్ద పేరుకుపోయిన పిచ్చి మొక్కలు,ముళ్ళ పొదలు చెత్తాచెదారాన్ని ఆయనే స్వయంగా పారపట్టి తొలగించారు, అనంతరం వార్డు మెంబర్లు పురుగుల లాలయ్య మాట్లాడుతూ వర్షాకాలం పరిసరాలు పరిశుభ్రత దృష్ట్యా దోమలు వ్యాపించకుండా, సంక్రమించకుండా ఉండేందుకు ముందస్తుగా ఈ పరిశుద్ధ పనులు చేపట్టినట్లు తెలిపారు, అలాగే గ్రామస్తులు కూడా తమ ఇండ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను నిల్వ ఉంచకుండా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు

## కార్యకర్త కుటుంబానికి గౌతమ్ పరామర్శ.

ట్రైన్ నెట్ న్యూస్ 18 ఆగస్టు 2026

మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త కొంగర ఆంజనేయులు సతీమణి వాసంతి (35) అనారోగ్యం తో మృతి చెందగా.., సమాచారం తెలుసుకున్న టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామంలో పర్యటించిన ఆయన, మృతురాలి భౌతికకాయానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట టీడీపీ సీనియర్ నాయకులు పంగులూరి అంజయ్య, యాగంటి నరేష్, వడ్లవల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



## రాష్ట్రస్థాయి వుషూ పోటీలకు ఎంపికైన జాదవ్ నిషిత.



ట్రైన్ నెట్ న్యూస్ 18 ఆగస్టు 2026

బైంసా : బైంసా పట్టణంలోని నర్సింహ కల్యాణ మండపంలో ఇటీవల జిల్లా వుషూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి (అదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్) వుషు పోటీలలో బైంసా కు చెందిన జాదవ్ నిషిత 12 సంవత్సరాల లోపు బాలికల 35 కేజీల విభాగంలో అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ వుషూ లీగ్ లో పోటీపడి స్వర్ణ పతకాన్ని సాధించింది. పట్టుదలతో సాధన చేస్తూ జిల్లా స్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించడం పట్ల ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు. భవిష్యత్ పోటీల్లో మరింత మెరుగైన ప్రదర్శన కనబరిచి మరిన్నిపతకాలనుసొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. క్రీడారంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకుని, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు.

## ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడాన్ని ఖండిస్తున్నాం.

ట్రైన్ నెట్ న్యూస్ 18 ఆగస్టు 2026

నర్సంపేట మాజీ శాసన సభ్యులు తెలంగాణ ఉద్యమకారులు పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రతో మున్సిపల్ అధికారులతో తొలగింప చేయడం విచారకరమని అన్నారు. ఉద్యమకారులను గౌరవిస్తామని గొప్ప గొప్ప మాటలు చెప్పిన కాంగ్రెస్ పెద్దలు కావాలని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం. మున్సిపల్ అధికారులు యధా స్థానంలో పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



లేనియెడల బిఆర్ఎస్ కార్యకర్తల ఆగ్రహానికి గురికాకా తప్పదని అన్నారు.

ఈ సమావేశం లో జిల్లానాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు గౌడ్ పాల్గొన్నారు

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే



ట్రైన్ నెట్ న్యూస్ 18 ఆగస్టు 2026

మంజూరైన రోడ్ల పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని వినతి బాసరలో బంజారా సంఘానికి ఒక ఎకరం స్థలం ఇవ్వాలని విన్నపం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను మంగళవారం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కలిసి పలు సమస్యలను విన్నవించారు. హామ్ పథకంలో మంజూరైన రోడ్ల పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని విన్నవించారు. నియోజకవర్గంలో ని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు పెద్ద మొత్తంలో దెబ్బతిన్నాయని, గత ప్రభుత్వం, పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ఇకనైనా రోడ్ల నిర్మాణాలు చేపట్టి రవాణా మార్గాన్ని మెరుగుపరచాల్సిందిగా కోరారు. కొన్నిచోట్ల డబుల్ లైన్ రోడ్లు వేయాల్సిందిగా వినతి పత్రంలో పేర్కొన్నారు. నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితిపై, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధిపై వారిద్దరి మధ్య చర్చ జరిగింది. అదేవిధంగా బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో బంజారాల కోసం ఒక ఎకరం స్థలాన్ని ఇవ్వాలని కోరారు.

దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసరకు దేశ నలుమూలల నుండి గిరిజనులు వస్తారని, వారి సౌకర్యార్థం సేవాలాల్ మహారాజ్ సంఘ భవనం నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు.అయన వెంట నాయకులు సాంప్లీ రమేష్ తో పాటు పలువురు ఉన్నారు.

## సోమల పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



ట్రైన్ నెట్ న్యూస్ 18 ఆగస్టు 2026

అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మంగళవారం పుంగనూరు నియోజకవర్గంలోని సోమల పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని నేరాల నమోదు పుస్తకాలు, రౌడీషీటర్ల వివరాలను పరిశీలించారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని



పోలీసు అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ పడొద్దని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ కెమెరాల నిఘాను పెంచాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని సూచించారు. పోలీసు సిబ్బంది యోగక్షేమాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చౌడేపల్లి సీఐ సాయిప్రసాద్, సోమల ఎస్ఐ ఎన్.రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కలిసిన కిసాన్ మోర్చా కర్నూలు జిల్లా అధ్యక్షుడు కురువ బసవరాజు.

ట్రైన్ నెట్ న్యూస్ 18 ఆగస్టు 2026

ఆలూరు కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కురువ బసవరాజు మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలం నిట్రవట్టి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై వంతెన నిర్మించి, గ్రామస్తులు దశాబ్దాలుగా



ఎదుర్కొంటున్న రాకపోకల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కేంద్ర మంత్రి ని కోరారు.

అలాగే మాదాసి కురువ, మా దారి కురుబ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రమేష్, రాజు, సుంకన్న, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ ఎయిడ్స్‌పై కళాజాతరతో అవగాహన

ట్రైన్ నెట్ న్యూస్ 18 ఆగస్టు 2026

మాచర్ల పట్టణంలోని బస్టాండ్‌లో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మంగళవారం వీధి నాటక ప్రదర్శన నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో, దాచేపల్లికి చెందిన రీడ్స్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో దుర్గాప్రసాద్ కళాబృందం సభ్యులు ఈ కళాజాతరను నిర్వహించారు.

పాటలు, వీధి నాటకాలు, కళా ప్రదర్శనల ద్వారా హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, నివారణ, పరీక్షలు, చికిత్స, అందుబాటులో ఉన్న వైద్య సేవలపై ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. హెచ్ఐవీ ప్రధానంగా రక్షణ లేని లైంగిక సంబంధాలు, కలుషితమైన సూదులు లేదా సిరంజిల వినియోగం,



హెచ్ఐవీ సోకిన తల్లి నుంచి బిడ్డకు, కలుషిత రక్తం మార్పిడి వంటి నాలుగు మార్గాల ద్వారా సంక్రమించే అవకాశం ఉంటుందని కళాకారులు వివరించారు. అదేవిధంగా లైంగికంగా సంక్రమించే వ్యాధులు, సిఫిలిస్, హెపటైటిస్ తదితర వ్యాధుల లక్షణాలు, నివారణ, పరీక్షలు, చికిత్సా విధానాలపై అవగాహన కల్పించారు. హెచ్ఐవీ ఉన్న గర్భిణీ నుంచి శిశువుకు వైరస్ సంక్రమించకుండా సకాలంలో పరీక్షలు చేయించుకోవడం, వైద్యుల సూచనల మేరకు చికిత్స పొందడం ఎంతో ముఖ్యమని వివరించారు. హెచ్ఐవీకి సంబంధించిన సందేహాలు, పరీక్షలు, చికిత్స లేదా ఇతర ఆరోగ్య సేవల కోసం 1097 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని సమీకృత సలహా మరియు పరీక్షా కేంద్రంలో హెచ్ఐవీ రక్త పరీక్షలు, కౌన్సెలింగ్ సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని వివరించారు.

కార్యక్రమంలో రీడ్స్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి సమీకృత సలహా మరియు పరీక్షా కేంద్రం కౌన్సెలర్ శ్రీనివాసరావు, కళాబృందం సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. బస్టాండ్‌లో నిర్వహించిన వీధి నాటకాన్ని ప్రజలు ఆసక్తిగా వీక్షించారు.

## నరకంగా మారిన చిల్లకల్లు నుండి మక్కపేట వెళ్లే రోడ్డు మార్గం

- ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య వెంటనే ఈ రోడ్డు సమస్యపై చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే, రాజకీయ నాయకులు, అధికారులు కూడా ఇదే మార్గం వెళ్తారు కానీ ఎవరు పట్టించుకోరు. ఎందుకింత నిర్లక్ష్యం?
- సామాన్య ప్రజలే ప్రమాదాలా పాలవ్వాల?
- కారులో వెళ్లే ప్రభుత్వ అధికారులకు ఈ గుంటలు కనిపించవా?
- ఎక్కడ చూసినా పై పైన మాత్రమే పూడుస్తున్న గుంటలే తప్ప, పర్మినెంట్ సొల్యూషన్ లేదు
- సామాన్య ప్రజలు ఆ గుంటలో పడి ప్రమాదానికి గురైతే తప్ప గుంటలు పుడ్చారా?

ట్రైన్ నెట్ న్యూస్ 18 ఆగస్టు 2026

జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామం నుండి మక్కపేట వెళ్లే రోడ్డు మార్గము ప్రయాణికులకు అత్యంత ప్రమాదకరంగా అత్యంత లోతైన గుంటలతో ఉన్న పట్టించుకోని అధికారులు.

చిల్లకలు గ్రామం నుండి మక్కపేట రోడ్డు మార్గంలో మీరు వాహనముల ద్వారా ప్రయాణం చేస్తున్నారా? అయితే అత్యంత జాగ్రత్త! తప్పక ప్రాణాలు అరచేతిలో



పెట్టుకుని ప్రయాణం చేయండి.. పగలైన.. రాత్రి అయినా మీ ప్రాణం జరభద్రం ద్విచక్ర వాహనదారులారా.

ఈ రోడ్డు మార్గం అత్యంత లోతైనటువంటి గుంటలతో వాహనదారులకుతీవ్రఇబ్బందిగా మారిపోయినప్పటికిని ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోని పరిస్థితి ఈ రోడ్డు మార్గంలోని గుంటల వలన ఆకస్మికంగా యాక్సిడెంట్లు జరిగిన పరిస్థితి అనేకులు ప్రాణాలు కూడా నష్టపోయిన పరిస్థితి, వాహనములు పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితి, పూర్తిగా ప్రజలకు అత్యంత తీవ్ర నష్టము కలుగుచున్నప్పటికిని అధికారుల నిర్లక్ష్యము నాయకులు కూడా పట్టించుకోని విధానము.

ప్రభుత్వము కోట్ల రూపాయల సొమ్మును రోడ్ టాక్స్ రూపముగా ప్రజల వద్ద నుండి వసూలు చేయడంలో అత్యంత శ్రద్ధ కలిగిన విధంగా, నిత్యము వేలాదిమంది ప్రయాణం చేస్తున్న ఈ రోడ్డు మార్గంలో ఉన్న లోతైన గుంటలను పూడ్చడానికి ఎందుకింత చిన్నచూపు అని ఆర్ అండ్ బి అధికారులపై ప్రజల ఆగ్రహం, వెంటనే దీనికి పరిష్కారం చూపకపోతే చిలకల్లు మరియు మక్కపేట ప్రజలు రోడ్డుపై నిరసన చేయుటకు కూడా సిద్ధంగా ఉన్నామని ప్రజల ప్రభుత్వన్ని,అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## జగ్గయ్యపేట రూరల్: సామాజిక శంఖారావం సర్వేలో భాగంగా బలుసుపాడు, బూదవాడ గ్రామాలలో సర్వే

ట్రైన్ నెట్ న్యూస్ 18 ఆగస్టు 2026

జగ్గయ్యపేట రూరల్: సామాజిక శంఖారావం సర్వేలో భాగంగా మండలంలోని బలుసుపాడు, బూదవాడ గ్రామాలలోని ఎస్ సి, ఎస్టీ పేటలలో మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష పోరాట సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.

బలుసుపాడు గ్రామంలో దళితుల స్మశాన భూమికి దారి సౌకర్యం కల్పించి ప్రహరీ గోడ నిర్మించాలని, డ్రైనేజీ వ్యవస్థ అస్తగస్తంగా ఉందని, డ్రైనేజీ బాగు చేయాలని, కమ్యూనిటీ హాలు 20 సెంట్లు ఉందని దాని ప్రహరీ గోడ లేకపోవడం వల్ల అసాంఘిక శక్తులకు నిలయంగా మారిందని ప్రహరీ గోడ నిర్మించాలని, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములు గ్రామ పరిధిలో ఉన్నాయని ఎస్సీలకు పేదలకు మంచాలన్నారు. రెడ్డినాయక్ తండాలో స్మశాన వాటికకు రాతి కట్టడం ప్రహరీ గోడ నిర్మించి మట్టి మేరువు తోలాలని, గ్రామంలో వీధిలైట్లు వెలగడం లేదని వీధిలైట్లు వెయ్యాలని, స్థానిక అల్ట్రాటెక్ పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలిపారు.

బూదవాడ దళితవాడలో ఎస్సీలకు కమ్యూనిటీ హాలు



లేదని కమ్యూనిటీ హాలు నిర్వహణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, స్మశాన వాటిక పేరుకు ఐదు ఎకరాల్లో ఉన్న ఆ భూమి ఆక్రమణ గురవుతుందని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి స్నానాలకు షెడ్ ను నిర్మించాలని తెలిపారు.

అల్ట్రాటెక్ పరిశ్రమలో ఎస్సీలకు పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వకుండా టెంపరరీ పేరుతో కేవలం 400 రూపాయలు ఇస్తున్నారని, చదువుకున్న యువత తమ కాలనీలో చాలా మంది ఉన్నారని, పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా దళితవాడలో



వీధిలైట్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వ్యవసాయ పనులు సరిగా లేవని, ఉపాధి హామీ పనులు కల్పించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్, జిల్లా ఉపాధ్యక్షులు కోట కృష్ణ, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జజ్జువరపు వెంకట్రావు, డి భాస్కర్, బలుసుపాడు గ్రామానికి చెందిన వెంకటరత్నం, ఆనంద్, నాగరాజు, రెడ్డి నాయక్ తండా చెందిన సైదా నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షా బావ నేపథ్యంలో నీటి లభ్యత పై రైతులు దృష్టి సారించాలి మండల వ్యవసాయ శాఖ అధికారి భాను ప్రకాష్

ట్రైన్ నెట్ న్యూస్ 18 ఆగస్టు 2026

దోమ తోటి రత్నరాజు ఆగస్టు 18 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి పంటలు సాగు చేసిన రైతులు నీటి స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి భాను ప్రకాష్ అన్నారు. మండలంలోని పుట్టగుంట ఒద్దుల మెరక గ్రామాలలో మంగళవారం పంట పొలాలను ఏవో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి సాగు స్థితిపై రైతులకు తగు సూచనలు జారీ చేశారు. తీవ్ర వర్షా బావ పరిస్థితుల నేపథ్యంలో నీటి లభ్యత పై రైతులు దృష్టి



సారించాలన్నారు.

రైతన్నలు నీటి కొడత నేపథ్యంలో తక్కువ పెట్టుబడి తో పంటలను పండించాలన్నారు. ప్రతిరోజు పంటలను పరిశీలించి పంటలను కాపాడుకోవడానికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రైతులు ఈ క్రాఫ్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు ఈ క్రాఫ్ నమోదును సంబంధిత వ్యవసాయ శాఖ అసిస్టెంట్ ద్వారా చేసుకోవాలన్నారు. ఈ క్రాఫ్ట్ నమోదు ఐడి ఎప్పుడైనా రైతులు చేసుకోవచ్చన్నారు ఈక్రా పై డి ఈ కేవైసీ వల్ల వ్యవసాయ శాఖ సంబంధించిన ప్రతి పథకం పొందవచ్చును అన్నారు రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ 11 నమోదుకు ఈనెల 31వ తేదీ వరకు గడువు పొడిగించారని ఏవో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# ప్రాచీన విజ్ఞాన వైభవం ఆధునిక మానవుని పరిమితులు: అసలు గొప్పతనం ఎవరిది..?





ట్రై నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

నేడుమనంసాంకేతికతలోఎంతోదూసుకుపోతున్నామని, రాకెట్లు ప్రయోగిస్తూ విశ్వాన్ని చుట్టేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాం. కానీ, కొంచెం వెనక్కి తిరిగి చూస్తే... ఎలాంటి ఆధునిక యంత్రాలు, కంప్యూటర్లు, డిజిటల్ పరికరాలు లేని ఆ రాతియుగంలో, రాజుల కాలంలో మన పూర్వీకులు సాధించిన విజ్ఞానాన్ని చూస్తే విస్మయం కలగక మానదు. నాటి మానవుల మేధస్సు, ఖగోళ పరిజ్ఞానం ముందు నేటి ఆధునిక విజ్ఞానం కూడా చిన్నబోతుందనే చెప్పాలి.

అప్పట్లో గుళ్లు, గోపురాలు, పిరమిడ్లు వంటి అద్భుత కట్టడాలను నిర్మించారంటే అది సాధారణ విషయం కాదు. ఏ కాలంలో, ఏ గడియలో ఏ నిర్మాణం చేయాలి, ఏ ఖగోళ నాడిని పట్టుకోవాలి అనేదానిపై వారికి సంపూర్ణమైన అవగాహన ఉండేది. ఎలాంటి శాస్త్ర సాంకేతిక పరికరాలు లేకుండానే గ్రహాల గతులు, అమావాస్య, పౌర్ణమి సమయాలను కచ్చితంగా లెక్కగట్టారు. వారు చెప్పిన జోస్యం, కాలగణన అక్షరాలా నిజమయ్యేది. మనుషుల ఆయుర్దాయం, భవిష్యత్తును సైతం కచ్చితంగా అంచనా వేయగల దివ్యమైన శక్తి వారి సొంతం.

ఇవాళ మనిషి సంపాదన, చదువు పెరిగినా, ప్రకృతిని శాసించలేకపోతున్నాడు. కానీ నాటి కాలంలో ఋషులు, మహారాజులు చెట్ల కింద నివసించి, తపస్సు ద్వారా సాధించిన తపోబలంతో ఎన్నో అసాధ్యాలను సుసాధ్యం చేశారు. "ఈ గడియకు ఈ కార్యం జరగాలి" అని వారు సంకల్పిస్తే, అది కచ్చితంగా అలాగే జరిగేది. మానవుడు ఎంతగా ఎదిగినా, ప్రకృతి రహస్యాలను, జీవన సత్యాలను సంపూర్ణంగా అవగతం చేసుకున్న నాటి మేధావులే అసలైన గొప్పవారనడంలో ఎలాంటి సందేహం లేదు.

# హే రామ్.. ఈ రాష్ట్రాన్ని ఎక్కడికి తీసుకెళ్తున్నారు?: జగన్

ట్రై నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతల పరిస్థితి మరియు ప్రభుత్వ తీరుపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో క్రమశిక్షణ క్షీణించిపోవడానికి ప్రస్తుత పరిపాలన విధానమే కారణమని విమర్శిస్తూ ఆయన ఒక తీవ్రమైన ట్వీట్ చేశారు.సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో నిబంధనలు గాలికి కొట్టుకుపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా, గంజాయి మరియు మద్యం అక్రమ రవాణాను కట్టడి చేయాల్సిన పోలీసు వాహనాల్లోనే అవే నిషేధిత వస్తువులు, మద్యం బాటిల్స్ ప్రత్యక్షమ వడంఅత్యంతదురదృష్టకరమనిమండిపడ్డారు. చట్టాన్ని కాపాడాల్సిన యంత్రాంగం లోపలే ఇలాంటి అక్రమాలు జరుగుతుంటే సామాన్య ప్రజలకు భద్రత



ఎక్కడ ఉంటుందని ఆయన ప్రశ్నించారు. అసలు ఈ ప్రభుత్వాన్ని, రాష్ట్రాన్ని ఎటువైపు తీసుకెళ్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటూ జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పునః పరిశీలన



ట్రై నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా వివిధ కారణాల వల్ల మ్యాపింగ్ పూర్తి కాని ఓట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు ఎంపీడీవో జి. శ్రీనివాసరావు వెల్లడించారు. గత రెండు రోజులుగా మ్యాపింగ్ కాని ఓట్లకు సంబంధించిన ఓటర్లకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) నేరుగా వారి ఇళ్ల వద్దకే వెళ్లి ఎఫ్ఎం ఫారాలను అందజేశారు. ఓటర్లు లేదా వారి రక్తసంబంధీకులు తగిన గుర్తింపు పత్రాలతో ఈ ప్రక్రియకు హాజరు కావాలని సూచించారు. ఇందులో భాగంగానే ఇంకొల్లు సచివాలయం-2 పరిధిలో జరుగుతున్న ఓటర్ల మ్యాపింగ్ పునః పరిశీలన ప్రక్రియను ఎంపీడీవో జి. శ్రీనివాసరావు స్వయంగా పరిశీలించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నీటి ట్యాంక్, కుళాయిల ఏర్పాటు

ట్రై నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026



మాచర్ల పట్టణంలో ప్రజలకు, విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించే దిశగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మరో మంచి కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని స్థానికంగా ఉన్న పోలీస్ క్వార్టర్స్ లైన్ ప్రాంతంలోని 11వ వార్డు మండల పరిషత్ ఎలిమెంటరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తాగునీరు లేక పడుతున్న ఇబ్బందిని గుర్తించారు.ఈ సమస్యకు స్పందించి, రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో అలాగే మాజీ అధ్యక్షులు తుమ్మల సత్యప్రసాద్ ప్రత్యేక సహకారంతో సుమారు 15 వేల రూపాయల విలువైన వాటర్ ట్యాంక్‌ను మరియు విద్యార్థులకు తాగునీటికి అవసరమైన కుళాయిలను సోమవారం అధికారికంగా ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ఏపీలో స్థానిక ఎన్నికలపై ప్రభుత్వం కీలక ఆదేశాలు



ట్రై నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్‌లో చాలాకాలంగా ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు వెంటనే సన్నాహక ఏర్పాట్లు ప్రారంభించాలని ఉన్నతస్థాయి ఆదేశాలు జారీ అయ్యాయి.ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ మెటీరియల్‌ను సేకరించడం కోసం తక్షణమే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. మరోవైపు, న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులను సత్వరమే పరిష్కరించుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియను ఖరారు చేయడం, తద్వారా అవసరమైన చట్టసవరణలను సకాలంలో పూర్తి చేసి వచ్చే అక్టోబర్ నెలలోనే ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వం వేగంగా కసరత్తు చేస్తోంది. ఈ దిశగా ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి ఈ మొత్తం ప్రక్రియను నిశితంగా సమీక్షిస్తోంది.

# ప్రత్యేక ప్రత్యేక కథనం: గతకాలపు వైభవం నుండి నేటి ఆధునికత వరకు కాలచక్రం, విజ్ఞానం మరియు మాయల ప్రయాణం!

ట్రై నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

మన చుట్టూ ఉన్న ఈ ఆధునిక ప్రపంచంలో సెకన్ల వ్యవధిలో విమానాలు ఎక్కుతున్నాం, క్షణాల మీద ప్రపంచాన్ని చుట్టేస్తున్నాం. మరి విమానాలు, రోడ్డు మార్గాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఏమాత్రం లేని ఆ ప్రాచీన కాలంలో మన పూర్వీకులు ఆకాశంలో ఎలా ప్రయాణించారు? ఆ కాలపు మాయలు, అద్భుతాలు ఎలా సాధ్యమయ్యాయి? నేటి కాలానికి, అప్పటి కాలానికి ఉన్న ఈ అంతుచిక్కని వ్యత్యాసమేమిటో ఇప్పుడు లోతుగా పరిశీలిద్దాం!

ఒకటి. విమానాలు లేని కాలంలో ఆకాశ యానాలు: పుష్పక విమానాలు మరియు యోగ శక్తులు

నేడు మనం చూస్తున్న విమానాలు కాకపోయినా, మన పురాణేతిహాసాలు చెబుతున్న పుష్పక విమానం వంటి అద్భుతాలు ఆనాడు ఉండేవి.

మనస్సు వేగంతో ప్రయాణం: అప్పట్లో కేవలం యంత్రాల మీద ఆధారపడకుండా, మంత్ర శక్తి, యోగ శక్తి మరియు దివ్య శక్తుల ద్వారా గగనతలంలో ప్రయాణించేవారు.

శబ్ద రహిత విమానాలు: రుషులు, మహర్షులు తమ తపోబలంతో కేవలం క్షణాల వ్యవధిలో ఒక లోకం నుండి మరొక లోకానికి ప్రయాణించే సాంకేతికత అప్పట్లో ఆధ్యాత్మిక విజ్ఞానంలో అంతర్భాగంగా ఉండేది.

రెండు. ఆనాడు కనిపించిన మాయలు ఇంద్రజాలం వెనుక ఉన్న అసలు రహస్యం

అప్పట్లో మనుషులు మన చుట్టూ ఉంటూ కనుమరుగవడం, గాలిలో తేలడం, దూర ప్రాంతాల




విషయాలను ఇక్కడే కూర్చుని చూడటం వంటివి జరిగేవి. వీటిని మనం మాయ అంటుంటాం.

ఇవి కేవలం భ్రమలు కావు; అవి ప్రకృతిలోని శక్తులను, పంచభూతాలను తమ ఆధీనంలోకి తెచ్చుకునే అత్యున్నత విజ్ఞాన రహస్యాలు.

అష్ట సిద్ధులు సాధించిన వారు ఇలాంటి అద్భుతాలను అవలీలగా ప్రదర్శించగలిగేవారు.

మూడు. కాలానికి అధిపతి ఎవరు? కాల ప్రవాహంలో లెక్క తప్పని నియమం

ఈ సృష్టిలో ప్రతి క్షణానికీ ఒక ప్రత్యేకత ఉంది.

కాలానికి మహా అధిపతి మహాకాల భగవానుడు.

ఆ కాల చక్రంలో ఏ సమయానికి ఏది జరగాలో, ఏ యుగంలో ఏ పరిజ్ఞానం అందాలో అన్నీ కచ్చితంగా జరుగుతాయి. ఆ కాల గతిని శాసించే శక్తి కేవలం ప్రకృతి లేదా దైవ నియమాలకు మాత్రమే సాధ్యం.

నాలుగు. నాడి వైద్యం మరియు ఆయుర్వేదం: కేవలం చెయ్యి పట్టుకుంటే రోగం చెప్పే దివ్య పరిజ్ఞానం

నేడు ఎన్నో రకాల పరీక్షలు ఉన్నా రోగం ఏమిటో కచ్చితంగాచెప్పలేకపోతున్న సందర్భాలు చూస్తున్నాం. కానీ అప్పట్లో...

నాడి పరీక్ష: కేవలం మనిషి మణికట్టు మీద చేతివేలు పెట్టి, నాడి కొట్టుకునే తీరును బట్టి శరీరంలో ఏ భాగంలో రోగం ఉందో, అది ఎప్పుడు వచ్చిందో, భవిష్యత్తులో ఏ వ్యాధి వస్తుందో కూడా నాడి వైద్యులు కచ్చితంగా చెప్పేవారు.

ఆయుర్వేదం: వనమూలికలు, ప్రకృతి సిద్ధమైన పదార్థాలతో ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా దీర్ఘకాలిక వ్యాధులను కూడా నయం చేసే అద్భుతమైన వైద్య విధానం ఆనాడు విలసిల్లింది.

ఐదు. నేటి కాలానికి అప్పటి కాలానికి ఉన్న తేడా ఏమిటి?

అప్పటి పరిజ్ఞానం: ఆధ్యాత్మికత, ప్రకృతితో మమేకమవడం, అంతర్గత శక్తులను మేల్కొలపడంపై ఆధారపడింది.

నేటి పరిజ్ఞానం: పూర్తిగా బాహ్య యంత్రాలు మరియు భౌతిక వస్తువులపై ఆధారపడింది.

ముగింపు:

కాలం మారుతున్న కొద్దీ మానవుడి ప్రయాణం బాహ్య ప్రపంచం వైపు పరిగెడుతోంది. కానీ, ఒకనాడు మన పూర్వీకులు సాధించిన ఆత్మ విజ్ఞానం, నాడి వైద్యం, ప్రకృతి రహస్యాలు ఇవన్నీ మన భారతీయ సనాతన ధర్మం అందించిన అసలైన అద్భుతాలుగా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతాయి!

# హిమాలయాల్లో 'సింబాలా' (శంభాలా) రహస్య నగరం: పురాణాలు, నమ్మకాలు చెబుతున్న నిజమేమిటి?

ట్రై నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026


హిమాలయాల మంచు పర్వతాల మధ్య, ఎవరికీ కనిపించని ఒక దివ్యమైన, రహస్యమైన నగరం ఉందనే ప్రచారం శతాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోంది. హిందూ పురాణాలు, బౌద్ధ గ్రంథాలు మరియు వివిధ మతాల ప్రాచీన ధార్మిక పుస్తకాలలో ఈ అద్భుత నగర ప్రస్తావన ఉంది. దీనిని 'సింబాలా' లేదా 'శంభాలా' అని పిలుస్తారు. అసలు ఈ నగరానికి సంబంధించిన వాస్తవాలు మరియు నమ్మకాలు ఏమిటి అనే దానిపై ఒక ప్రత్యేక విశ్లేషణ.

ప్రాచీన గ్రంథాలు మరియు పురాణాల ప్రకారం...

భారతీయ సనాతన ధర్మ గ్రంథాలలో ఈ పవిత్ర భూమి మానవ కంటికి కనిపించకుండా ఒక నిర్దిష్టమైన ఆధ్యాత్మిక లేదా భౌతికాయామంలో దాగి ఉంటుందని నమ్ముతారు. ఇక్కడ నివసించే ప్రజలు వృద్ధాప్యం, రోగాలు మరియు మృత్యువుకు అతీతంగా ఉంటారని, అత్యున్నత జ్ఞానం మరియు శాంతి ఈ ప్రాంతంలో వెల్లివిరుస్తాయని ప్రతీతి.

**కైలాస పర్వత ప్రాంతంతో సంబంధం ఏమిటి?**

చాలా మంది పరిశోధకులు మరియు స్థానిక నమ్మకాల ప్రకారం, ఈ రహస్య నగరం లేదా



జ్ఞానగంజ్ ప్రాంతం టిబెట్ పరిసరాల్లోని కైలాస పర్వతం మరియు మానససరోవరం సమీపంలోని దుర్గమమైన హిమాలయ లోయల్లో ఉన్నట్లు భావిస్తారు. ఎంతో మంది సాధువులు, యోగులు ఈ ప్రాంతంలో వేల సంవత్సరాలుగా తపస్సు చేస్తున్నారని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**శాస్త్రీయ దృక్పథం మరియు వాస్తవ పరిస్థితి ఏమిటి?**

ఆధునిక విజ్ఞాన శాస్త్రం మరియు భౌగోళిక శాస్త్రం ప్రకారం, నేటి ఆధునిక ప్రపంచంలో ఇలాంటి మాయా నగరం భౌతికంగా ఉన్నట్లు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు. విజ్ఞాన శాస్త్రం దీనిని కేవలం ఒక పౌరాణిక నమ్మకం, తాత్విక భావన లేదా



పురాణ గాథగానే పరిగణిస్తుంది. చారిత్రక కాలంలో పలువురు యాత్రికులు మరియు విదేశీ అన్వేషకులు ఈ ప్రాంతాన్ని వెతకడానికి ప్రయత్నించినప్పటికీ, దీనికి సంబంధించిన భౌతిక ఆచూకీ ఎవరికీ లభించలేదు.

మొత్తంగా చూస్తే, హిమాలయాల్లోని సింబాలా నగరం అనేది భౌతిక ప్రపంచానికి అంతుచిక్కని ఒక ఆధ్యాత్మిక భావనగా, ప్రాచీన పురాణాల నమ్మకంగా మిగిలిపోయిందే తప్ప, దీనికి సంబంధించిన ఖచ్చితమైన భౌగోళిక నిజాలు ఇప్పటికీ శాస్త్రీయంగా నిరూపించబడలేదు.

# కరీంనగర్ ఎలగందుల ఖిల్లాలో జీవవైవిధ్య పరిశీలనలో వృక్ష శాస్త్ర విద్యార్థులు

ట్రై నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

కరీంనగర్ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి వృక్షశాస్త్ర విభాగము ఆధ్వర్యంలో ఒకరోజు క్షేత్ర పర్యటన ఏర్పాటు చేశారు.

ఈ క్షేత్ర పర్యటనలో కరీంనగర్ ఎలగందుల ఖిల్లాలో ఉన్న వివిధ జాతుల మొక్కలు మరియు సూక్ష్మజీవులు, జంతువుల జీవవైవిధ్యాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా నమోదు చేసుకున్నారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి మరియు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య తిరుకోవెల శ్రీనివాస్ ఆదేశానుసారం వృక్ష శాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ పడాల తిరుపతి నేతృత్వంలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మరియు డిగ్రీ చేస్తున్న విద్యార్థులు స్థానిక ఎలగందుల ఖిల్లా ప్రాంతంలో ఉన్న వివిధ ఉన్న కుటుంబాలకు చెందిన మొక్కలు మరియు మొక్కల జాతులను పరిశీలించి నమోదు చేసుకొని జీవవైవిధ్యాన్ని ఆనందించారు. జీవవైవిధ్య ప్రాధాన్యత, జీవవైవిధ్య రకాలు, జీవవైవిధ్య ఆవశ్యకత, జీవవైవిధ్య



నష్టానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. జీవవైద్య పరిరక్షణలో వృక్ష శాస్త్ర విద్యార్థుల పాత్ర అమోఘమని, వృక్షశాస్త్ర విద్యార్థులు అనునిత్యం తమ ప్రాంతాల్లో, తమ చుట్టుపక్కల ఇరుగు పొరుగు ప్రాంతాలలో మొక్కలను పరిశీలించి, నమోదు చేసుకొని, వాటిని సంరక్షించాలని వృక్షశాస్త్ర విభాగాధిపతి మరియు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య తిరు కోవెల శ్రీనివాస్ పేర్కొన్నారు. వృక్షశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ రౌతు రాధాకృష్ణ, డాక్టర్ మహమ్మద్ తాహీర్ హుస్సేన్, శ్రీమతి కందుకూరి కళాజ్యోతి డాక్టర్ తిరుపతి, శ్రీమతి ఆసంపల్లి స్వరూప రాణి, మహమ్మద్ తాజుద్దీన్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు. క్షేత్ర పర్యటన వల్ల కలిగే లాభాలను, క్షేత్ర పర్యటనలు చేయాల్సిన ఆవశ్యకతను, కరికులంలో భాగంగా వృక్షశాస్త్ర విభాగ విద్యార్థులు ప్రతి సంవత్సరం విధిగా క్షేత్ర పర్యటనలు చేసి, ప్రకృతిని, పంటలను, అడవులను, జీవ జాతుల మొక్కలను నమోదు చేసుకొని పరిరక్షించాలని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ విద్యార్థులకు సూచించారు.ఈ క్షేత్ర పర్యటనను ఏర్పాటు చేసిన కళాశాల వృక్షశాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ పడాల తిరుపతి తో పాటు ఇతర కిరణ్,అధ్యాపకులను.. వృక్ష శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ తిరుక్కోవల శ్రీనివాస్ మరియు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ అభినందించారు

# నాగుల పంచమి సందర్భంగా జగిత్యాల్ భక్త మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మన్

ట్రై నెట్ న్యూస్၊ 18 ఆగస్టు 2026

నాగుల పంచమి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

నాగుల పంచమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆ పరమశివుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం, ఆనందం వెల్లివిరియాలని అడువాల జ్యోతి లక్ష్మణ్ కోరుకున్నారు.



## ఇరుముడితో శబరిమల యాత్రకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి





ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళవారం తిరుపతిలోని తన నివాసంలో అయ్యప్ప స్వామి పూజలు నిర్వహించారు. ఆయన తన నివాసంలో గణపతి హోమం నిర్వహించి అనంతరం ఇరుముడి కట్టుకుని శబరిమల యాత్రకు బయలుదేరారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, కుటుంబ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కూడా ఇరుముడులు ధరించి యాత్రలో పాల్గొన్నారు.

ఇరుముడులు తలపై ఉంచుకుని స్వామి శరణం అంటూ యాత్రను కొనసాగించారు.

శబరిమల చేరుకుని అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

## ఆటో యూనియన్ షెడ్ నిర్మాణానికి 50 వేలు ఆర్థిక సహకారం

ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026



మురమళ్ళ ఆటో యూనియన్ షెడ్ నిర్మాణానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేత.స్వర్గీయ దాట్ల సీతారామరాజు రెండవ వర్ధంతి సందర్భంగా మురమళ్ళలో ఆటో యూనియన్ సభ్యుల సౌకర్యార్థం షెడ్ ఏర్పాటు చేసుకోనున్నారు. మంగళవారం మురమళ్ళ లో ఆటో యూనియన్ షెడ్ నిర్మాణానికి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని దాట్ల పృధ్వీరాజ్ చేతుల మీదుగా యూనియన్ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ, తమ అవసరాన్ని గుర్తించి షెడ్ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడం పట్ల దాట్ల కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.స్వర్గీయ దాట్ల సీతారామరాజు స్మృతిలో సేవా కార్యక్రమంలో భాగంగా ఈ సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేద ఎస్సీ విద్యార్థులకు ఆర్థిక సహాయం





ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా పేద ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తామని దాట్ల పృధ్వీరాజ్ ఇచ్చిన మాట మేరకు మంగళవారం మురమలలో విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు. దాట్ల పృధ్వీరాజ్ అన్నగారైన స్వర్గీయ దాట్ల సీతారామరాజు రెండవ వర్ధంతి సందర్భంగా ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ. పోలవరం మండలానికి చెందిన సుమారు 13 మంది పేద ఎస్సీ విద్యార్థులకు మొత్తం రూ.40,000 ఆర్థిక సహాయాన్ని దాట్ల పృధ్వీరాజ్,కుటుంబ సభ్యులు, స్నేహితుల చేతుల మీదుగా అందజేశారు.విద్యార్థుల విద్యాభ్యాసానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ ఆర్థిక సహాయం అందించడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తెలిపారు.

## వరల్డ్ ఫోటోగ్రఫీ డే ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా

- **సాన్వి డిజిటల్ ఫోటోగ్రాఫర్ పాలోజి శంకర్ చక్రి తీసిన అద్భుత చిత్రాలు**
- **ఫోటోగ్రఫీ లో రాణిస్తున్న పాలోజి శంకర్ చక్రి**



ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన పాలోజి శంకర్ చక్రి గత 28 సంవత్సరాల నుండి ఫోటో గ్రాఫర్ గా వృత్తిని ఎంచుకొని చిన్నతనం నుండే ఫోటోగ్రఫీ రంగం వైపు అడుగు వేసి తన అన్న ఫోటోగ్రాఫర్ కాగా అన్నతో కలిసి ఫోటోగ్రఫీ నేర్చుకొని ఫోటోగ్రఫీ రంగంలోనే ఉండి ఎన్నో మనసుకు హత్తుకునే ఛాయాచిత్రాలు తన మెలికలతో ఎన్నో ఛాయా చిత్రాలను తీసి ఫోటోగ్రఫీ రంగంలో రాణిస్తూ బ్లాక్ అండ్ వైట్ రీల్ ఫోటో నుంచి డిజిటల్ ఫోటోల వరకు అద్భుత చిత్రాలు ఎన్నో తీసి పలు సర్టిఫికెట్స్ సెలెక్ట్ అయిన ఫోటోస్ తీసిన ఎన్నో అద్భుతాలు ఉన్నాయి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తాను తీసిన చాయ చిత్రాలను పలువురిని ఆకట్టుకున్న

చిత్రాలను తీసి మన్ననాలు పొందారు పొందుతున్నారు సాన్వి డిజిటల్ ఫోటో స్టూడియో నిర్వాకులు పాలోజి శంకర్ చక్రి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తీసిన ఛాయాచిత్రాలు

## పేదల ఆత్మబంధువు క్రిష్ణారెడ్డి.



ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

మండలంలోని పేద కుటుంబాల ఆర్థిక స్వావలంబనకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సేవలతో ఆర్థిక చేయూతను అందించి...వారి వారి రంగాల్లో ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు వారికి ఆత్మబంధువుగా నిలుస్తున్నారని ఆ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ పేర్కొన్నారు. పీ4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థికసాయంతో మండలంలోని వడ్లమన్నాడుకు చెందిన రుక్మిణీకుమారికి రూ.49,500తో జీవనోపాధిగా టిఫిన్ హోటల్ యూనిట్‌ను ఏపీఎంఏఎస్ ద్వారా అందజేశారు. అలాగే వేమవరానికి చెందిన మహ్మద్ మునీరునీసాకు రూ.60వేల విలువైన వాటర్ సర్వీసింగ్ యూనిట్‌ను అందించారు. పేద కుటుంబాలకు మెయిల్ క్రిష్ణారెడ్డి ఈ సేవలను అందించి ఆయా కుటుంబాలకు కొత్త జీవితాలను ప్రసాదిస్తున్నారని పెన్నేరు రమేష్, రాంబాబు, మహిళా పోలీస్ రాజ్యలక్ష్మి, బంగారు మిత్ర పుల్లేటి సాయి ప్రియాంక తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి నివాళులర్పించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ

ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026



బడుగు, బలహీన వర్గాల మరియు బహుజనుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా తుంగతుర్తి పట్టణ కేంద్రంలో ఉన్న ఆయన విగ్రహానికి ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. మహానుభావులు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, వారి ఆశయ సాధనకు కృషి చేయడమే మనం వారికోచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు అన్యోన్యంగా, కలిసిమెలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ప్రజలెవ్వరూ గొడవలు, తగాదాలకు పోవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఏదైనా సమస్యలు ఉంటే గ్రామంలోని పెద్దల సమక్షంలో కానీ, లేదా చట్ట పరిధిలో కానీ సామరస్యంగా పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా డీఎస్పీ ప్రసన్న కుమార్, తుంగతుర్తి స్థానిక ఎస్ఐ క్రాంతికుమార్ , మద్దిరాల ఎస్ఐ వీరన్న, నూతనకల్ ఎస్ఐ నాగరాజు, సర్దార్ సర్వాయి పాపన్న సంఘం ప్రతినిధులు, సభ్యులు మరియుస్థానికనాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అసైన్డ్ భూమి క్రయ విక్రయ నిబంధనల ప్రకారం డబ్బులు చెల్లించకుండా మోసం, ఆర్.డి.ఓ కి ఫిర్యాదు



ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

ఫిర్యాదు చేసినవారు:

బొక్కా ప్రసాద్ S/o సుధాకర్, వయసు-47, ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, బలుసుపాడు గ్రామం.

విషయం:

"క్రయ విక్రయ నిబంధనల ప్రకారం డబ్బులు చెల్లించకుండా, మోసం చేసి భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తుల పై చర్యలు తీసుకొని సదరు రిజిస్ట్రేషన్లను రద్దు చేయమని" విజ్ఞప్తి.

అసలు విషయం ఏమిటి?

- భూమి వివరాలు: జగ్గయ్యపేట మండలం, త్రిపురవరం గ్రామంలో సర్వే నెం 77/3 - 1.78 ఎకరాలు మరియు 77/4 - 0.42 ఎకరాలు. మొత్తం 2.20 ఎకరాలు

- ఈ భూమి ప్రసాద్ తాత బొక్కా రాజారత్నం కు గవర్నమెంట్ ఇచ్చిన భూమి. ప్రస్తుతం ప్రసాద్ నాన్న బొక్కా సుధాకర్ పేరున ఉంది.

- ప్రసాద్ ఉద్యోగరీత్యా ఖమ్మంలో ఉన్నారు.

ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ముత్యాల సైదేశ్వరరావు అనే వ్యక్తి, ప్రసాద్ నాన్న దగ్గరకు వచ్చి "ఈ భూమి అసైన్డ్ భూమి దీన్ని నేను విక్రయించి"పెడతాను దానికి నాకు కొంత కమీషన్ ఇవ్వాలి అని చెప్పారు.

- ఒప్పందం: మొత్తం ధర 13,00,000/- . అడ్వాన్స్ గా 3,00,000/- ఇచ్చారు.

- మోసం ఎక్కడ జరిగింది: రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో ముత్యాల సైదేశ్వరరావు, ప్రసాద్ నాన్నతో "డబ్బులు బ్యాంక్ అకౌంట్ లో జమ చేస్తాను" అని చెప్పి సంతకం చేయించుకున్నారు. కానీ రిజిస్ట్రేషన్ అయ్యాక డబ్బులు ఇవ్వలేదు.

- ఇప్పుడు మిగిలిన డబ్బులు అడిగితే బెదిరిస్తున్నారని ఫిర్యాదులో ఉంది.

ఫిర్యాదుదారు ఏం కోరుతున్నారు?

డబ్బులు పూర్తిగా చెల్లించకుండా మోసం చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నందున, ఆ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని మరియు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆర్ డి ఒ ని కోరుతున్నారు.

తరువాత ఏం జరుగుతుంది?

ఆర్ డి ఒ ఈ ఫిర్యాదును విచారణకు తీసుకొని, రెండు పార్టీలను పిలిచి విచారించి, అవసరమైతే రిజిస్ట్రేషన్ రద్దుకు ప్రొసీడింగ్స్ ఎప్పుడు మొదలుపెడతారో అని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన ను వ్యక్తపరిచారు.

## తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎస్పి

- **నేరాల నియంత్రణ, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి.**
- **కేసుల దర్యాప్తు, నేరాల చేదనలో సాంకేతికత వినియోగం.**
- **నేరాలకు పాల్పడితే ఎంతటివారైనా చట్టానికి చిక్కక తప్పదు.**
- **సమస్యాత్మక గ్రామాల్లో రౌడీషీటర్ల హిస్టరీషీటర్లపై నిరంతరం నిఘా.**
- **నిరంతర తనిఖీ , డయల్ 112, ఇంటివద్ద నుండి కేసులు లాంటి వాటితో పోలీసు సేవలు విస్తృతం చేశాం..**
- **సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.**





ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026

వార్షిక తనిఖీల్లో భాగంగా తుంగతుర్తి సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పీ నరసింహ ఐపీఎస్ మంగళవారం సందర్శించి రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ క్రైం రికార్డు ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు. సర్కిల్ పరిధిలో ఉన్న తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో నమోదవుతున్న కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, పెండింగ్ ట్రయల్ కేసులకు సంబంధించిన సీడీ ఫైళ్లను పరిశీలించారు. తీవ్రమైన కేసులు కేసులు, మహిళా సంబంధ కేసులు, దాడి కేసులు, పోక్సో కేసుల్లో నిందితులకు చట్టపరంగా శిక్షలు పడే విధంగా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సూచించారు. ప్రతి కేసులో నిర్దేశిత ప్రణాళిక ప్రకారం దర్యాప్తు కొనసాగించాలని, దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో ఎలాంటి లోపాలకు తావులేకుండా ఆధారాల సేకరణ, సాక్షుల విచారణ, కేసు డాక్యుమెంటేషన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సీఐ తరచుగా తనిఖీ చేస్తూ, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షించాలని అన్నారు.

రౌడీషీటర్ల హిస్టరీ, షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారాన్ని సేకరించి రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా ప్రజలకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, వివిధ సామాజిక అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ఉపయోగాన్ని తెలియజేస్తూ గ్రామాల్లో ఎక్కువ సంఖ్యలో కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. నేరాల నియంత్రణలో విజిబుల్ పోలీసింగ్, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో సంబంధిత శాఖలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. జిల్లాలో నేరాల నియంత్రణ, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాము, కేసుల దర్యాప్తు, నేరాల చేధనలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నాం. చట్టాన్ని అతిక్రమించి నేరాలకు పాల్పడితే ఎంతటివారైనా సరే చట్టానికి చిక్కక తప్పదు. సమస్యాత్మక గ్రామాల్లోనూ, రౌడీషీటర్లు మరియు హిస్టరీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాం. నిరంతర తనిఖీలు, డయల్ 112సేవలు, మరియు ఇంటి వద్ద నుంచే కేసులు నమోదు చేసే విధానాల ద్వారా పోలీసు సేవలను ప్రజలకు మరింత విస్తృతం చేశాం అన్నారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ ఉపేందర్ రావు, ఎస్ఐ లు రుద్ర క్రాంతికుమార్ , వీరన్న,నాగరాజు, స్టోర్ ఆర్ఎస్ఐ అఖిల్, డిసిఆర్బీ సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ భూమి జోలికొస్తే చర్యలు తప్పవు భూ కబ్జాదారులకు..! కలెక్టర్ స్పందనతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు.

ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026







జగ్గయ్యపేట: కోదాడ రోడ్డు పుట్ట బజార్ సమీపంలోని సర్వే నంబర్ 164/2 జిల్లా పరిషత్ భూమిపై ఆక్రమణల ఆరోపణలపై జిల్లా కలెక్టర్ స్పందించారు. ప్రభుత్వ భూమి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో జిల్లా పరిషత్ అధికారులు రంగంలోకి దిగారు.జిల్లా పరిషత్ అధికారులు సంబంధిత స్థలంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి అక్రమార్కులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. జిల్లా పరిషత్‌కు చెందిన భూమిలో ఎవరూ అనుమతి లేకుండా ప్రవేశించడం, మట్టి పోయడం, భూమిని చదును చేయడం, ఆక్రమణకు ప్రయత్నించడం లేదా ఇతర కార్యకలాపాలు చేపట్టడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించినట్లు సమాచారం.సర్వే నంబర్ 164/2లోని విలువైన జిల్లా పరిషత్ భూమిపై రాత్రివేళల్లో మట్టి తరలింపు, భూమిని చదును చేయడం జరుగుతోందంటూ వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌కు ప్రజా పరిష్కార వేదిక ద్వారా ఫిర్యాదు అందింది. ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో జిల్లా పరిషత్ అధికారులు స్థలానికి చేరుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ప్రభుత్వ భూమి విషయంలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా ఉపేక్షించబోమని జిల్లా పరిషత్ అధికారులు హెచ్చరించినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ భూమి.. ఎవరి సొత్తు కాదు. ఆక్రమిస్తే చర్యలు తప్పవు అన్న సందేశాన్ని హెచ్చరిక బోర్డుల ద్వారా అధికారులు స్పష్టం చేశారు.

ఇప్పటికే ఆక్రమణలకు ప్రయత్నాలు జరిగాయా ? భూమిలో మట్టి డంపింగ్ లేదా చదును పనులు ఎవరు చేపట్టారు ? అనే అంశాలపై అధికారులు మరింత లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడాన్ని స్థానికులు స్వాగతిస్తున్నప్పటికీ, భవిష్యత్తులో ఆక్రమణలకు అవకాశం లేకుండా భూమికి హద్దులు నిర్ణయించడం, నిరంతర నిఘా ఏర్పాటు చేయడం, సీసీ కెమెరాలను పర్యవేక్షించడం వంటి చర్యలు కూడా చేపట్టాలని కోరుతున్నారు.

జిల్లా కలెక్టర్ స్పందనతో ప్రభుత్వ భూమి పరిరక్షణకు తొలి అడుగు పడిందని, ఇకపై జిల్లా పరిషత్ అధికారులు హెచ్చరికలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# 673, 975జివో లను రద్దు చేయాలి



ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026

కార్మికుల ఉపాధి దెబ్బ తీసే 673, 975 జిఓ లను రద్దు చేయాలని రిలే నిరాహార దీక్షలు 2వ రోజు యూజీడి, పారిశుధ్యం, వెటర్నరీ 222 మంది కార్మికులు వైజాగ్ గాంధీ విగ్రహం పార్క్, ధర్నా చౌక్ వద్ద కు హాజరయ్యారు. జివియంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గొలగాని అప్పారావు ఉపాధ్యక్షులు అధ్యక్షత వహించారు. తుట్టా నూక రాజు, అధ్యక్షులు ఉరుకూటి రాజు ప్రధాన కార్యదర్శి. మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా మున్సిపల్ రంగంలో ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించి హైకోర్టు ఆదేశాల మేరకు మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ, పిల్లలకు ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు అమలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం అసెంబ్లీలో చర్చ కు పెట్టి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్లాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు రాయబారాలు, చేశామన్నారు. జివియంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్గా 19వ తేదిన బుధవారం, ఉ,. 11గం ,. లకు జివియంసి మెయిన్ ఆఫీస్ వరకు ర్యాలీ, ప్రదర్శన ఉంటుంది జివియంసిలో ఉన్న కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్ వర్కర్స్ అన్ని సెక్షన్ల వారు పాల్గొని మిగిలి ఉన్న రిటైర్మెంట్ లేదా డెత్ పోస్టు భర్తీ చెయ్యాలని డిమాండ్స్ సాధనకే 3వ రోజు ముగింపు రిలే నిరాహార దీక్షలలో పెద్ద సంఖ్యలో పాల్గొని జై పదం చేయాలని పిలుపునిచ్చారు. ముద్దాడ ప్రసాద్, జే. ఆర్. నాయుడు, నక్క నాగరాజు, గణేష్, ఈశ్వరరావు, ఆదినారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్త కుటుంబానికి గౌతమ్ పరామర్శ.





ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026

మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త కొంగర ఆంజనేయులు సతీమణి వాసంతి (35) అనారోగ్యం తో మృతి చెందగా.., సమాచారం తెలుసుకున్న టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామంలో పర్యటించిన ఆయన, మృతురాలి భౌతికకాయానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట టీడీపీ సీనియర్ నాయకులు పంగులూరి అంజయ్య, యాగంటి నరేష్, వడ్లవల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# సీతానగరం రోడ్లకు మహర్దశ: గోదావరి పుష్కర పనులకు శ్రీకారం

ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026

2027 గోదావరి పుష్కరాల సందర్భంగా సీతానగరం మండలంలో రోడ్డు అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంజూరైన రోడ్ల అభివృద్ధి పనుల వివరాలు ఎలా ఉన్నాయి. వంగలపూడి , రామచంద్రాపురం,ఇనుగంటివారిపేట,కాటవరం,పురుషోత్తపట్నం, బొబ్బిల్లంక, మరియు జాలిముడి గ్రామాల్లో సీసీ రోడ్లను నిర్మించనున్నారు. మునికూడలి నుండి కాటవరం-కూనవరం రోడ్డు వరకు, అలాగే కాటవరం నుండి కూనవరం వరకుబీటీరోడ్లనిర్మాణపనులుచేపడుతున్నారు.వంగలపూడినుండి చిన్నకొండేపూడి-పెద్దకొండేపూడి రోడ్డును కలిపే రహదారితో పాటు రఘుదేవపురంలో ఎన్టీఆర్ విగ్రహం నుండి ఘాట్ వరకు డబ్ల్యూబీఎమ్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.

# బీసీల సాధికారతకు చారిత్రాత్మక నిర్ణయం.

## 34 శాతం రిజర్వేషన్ పై జూలకంటి హర్షం

ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం బీసీల సాధికారతకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ఆనాడు ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. హామీలు ఇవ్వడమే కాకుండా వాటిని అమలు చేయడంలో చంద్రబాబు నాయుడు చూపే చిత్తశుద్ధి ఆదర్శప్రాయమన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని ఆనాడు అన్న నందమూరి తారక రామారావు చెప్పారని.., అదే సిద్ధాంతాన్ని చంద్రబాబు ముందుకు తీసుకెళ్తాన్నారని వివరించారు. 2024 కూటమి గెలుపులో బీసీలు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ 24.5 శాతానికి తగ్గించగా .. దాదాపు 17 వేల మంది బీసీ వర్గాల వారు నాయకత్వానికి దూరమయ్యారని వాపోయ్యారు. ఆనాటి పరిస్థితుల నుంచి పరిష్కారం చూపుతూ.. బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యత, సాధికారత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు. స్థానిక సంస్థల కోటాలో బీసీలకు స్పష్టమైన రిజర్వేషన్ కల్పిస్తూ చంద్రబాబు తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోతోందని జూలకంటి పునరుద్ఘాటించారు.

# సిఎం చంద్రబాబు నాయుడు

## నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన రాంబాబు యాదవ్

ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026



బీసీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ.. 34% రిజర్వేషన్లు కల్పించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయానికి బీసీ వర్గాల తరపున పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు యాదవ్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. బీసీల అభ్యున్నతికి అండగా నిలుస్తూ, వారి హక్కుల కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బీసీల అభివృద్ధే లక్ష్యం బీసీల హక్కులే మా నినాదం.. అని రాంబాబు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా కార్తికేయ వర్మ జన్మదిన వేడుకలు

## పుట్టినరోజు సందర్భంగా మొగల్తూరులో పలు సేవా కార్యక్రమాలు

ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026



మొగల్తూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి వీరవల్లి శ్రీనివాసులు అచ్చుతామణి దంపతుల మనవడు ఐనంపూడి జస్విక్ కార్తికేయ వర్మ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వరం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో కార్తికేయ వర్మ చే ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు పులిహార కేక్ పంపిణీ చేశారు. అలాగే గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో తోటి విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఐనంపూడి రామచంద్ర రాజు, బాల నాగ వెంకట సత్య దుర్గా జ్యోతి, ఐనంపూడి సత్యవతి, పణి శ్రావణి సుబ్రహ్మణ్యేశ్వర గ్రామస్తులు మల్లులు నాగరాజు గుత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు. జస్విక్ వర్మ పుట్టినరోజు వేడుకలకు ప్రతి ఏట ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తాతయ్య వీరవెల్లి శ్రీనివాసులు పత్రికా విలేకర్లకు తెలియజేశారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్ట చర్యలు : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**- ఎన్‌కార్డ్ సమావేశంలో గంజాయి అక్రమ రవాణా, నిరోధక చర్యలపై సమీక్ష**
**- గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం**
**- 2025-2026లో ఇప్పటివరకు 50 ఎన్‌డీపీఎస్ కేసులు.. 162 మంది అరెస్టు**
**- 879.5 కిలోల డ్రై గంజాయి స్వాధీనం, 21 వాహనాలు సీజ్ :**
**ఎస్పీ డా. అజిత వేజెండ్ల**

ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026





మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు.

మంగళవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన భవన్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎన్‌కార్డ్ ( ఎన్ సి ఓ ఆర్ డి ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, నమోదైన ఎన్‌డీపీఎస్ కేసులు, అరెస్టులు, స్వాధీనం చేసుకున్న గంజాయి, సీజ్ చేసిన వాహనాల వివరాలను సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ అజితా వేజండ్ల జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి చేపడుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు, కేసుల వివరాలను సమావేశంలో వెల్లడించారు. 2025 సంవత్సరంలో 41 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి 129 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసుల్లో 546.085 కిలోల డ్రై గంజాయి, 0.527 లీటర్ల లిక్విడ్ గంజాయిని స్వాధీనం చేసుకుని 16 వాహనాలను సీజ్ చేసినట్లు వివరించారు.

2026లో ఆగస్టు 17వ తేదీ వరకు 9 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి 33 మందిని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసుల్లో 333.407 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకుని 5 వాహనాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు.

దీంతో 2025, 2026 సంవత్సరాల్లో ఆగస్టు 17వ తేదీ వరకు జిల్లాలో మొత్తం 50 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు కాగా, 162 మంది నిందితులను అరెస్టు చేశారు. మొత్తం 879.5 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకుని 21 వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్పీ వివరించారు.

గత ఎన్‌కార్డ్ సమావేశం నుంచి 2026 ఆగస్టు 17వ తేదీ వరకు జిల్లాలో 3 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి 7 మందిని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసుల్లో 314.545 కిలోల కాంట్రాబాండ్‌ను స్వాధీనం చేసుకుని ఒక వాహనాన్ని సీజ్ చేసినట్లు వివరించారు. పునరావృత నేరస్తులు ఎవరూ గుర్తించబడలేదని, ఒక కేసులో పీఐటీ ఎన్‌డీపీఎస్ చట్టం కింద చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు.

మాదకద్రవ్యాల నియంత్రణపై సమగ్ర కార్యాచరణ సమావేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించిన కేసులపై దర్యాప్తు, ఆర్థిక లావాదేవీల పరిశీలన, అక్రమ ఆస్తుల గుర్తింపు, మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేసే చర్యలపై చర్చించారు.

అలాగే మాదకద్రవ్యాల వినియోగం ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం, హిస్టరీ షీట్ల నిర్వహణ, విద్యా సంస్థల పరిసరాల్లో భద్రతా చర్యలను బలోపేతం చేయడంపై సమీక్షించారు.

పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, తనిఖీలు ముమ్మరం చేయడం, హెల్ప్‌లైన్ సేవలపై ప్రచారం కల్పించడం, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంలో పోలీసు, రెవెన్యూ, వైద్య, విద్య, సంక్షేమ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని, యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా ముందస్తు అవగాహన, నివారణ చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. డ్రగ్ ఇన్స్పెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేయాలన్నారు.

సమావేశంలో ఏఎస్పీలు దీక్ష, సౌజన్య, డిఆర్వో విజయ్ కుమార్, డిఎంహెచ్వో డా. సుజాత సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆటంకం కలిగిస్తే సహించేది లేదు నిరాధారణ ఆరోపణలు చేస్తే తాట తీస్తాం ..ఆకాశరామన్న వార్తలకు బెదిరేదిలేదు: టీడీపీ నేతలు

ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026



విజయపురిసౌత్: అధికార పార్టీ నేతలపై నిరాధారణ కథనాలతో పర్యాటక ప్రాంతమైన విజయపురిసౌత్ లో అభివృద్ధి ని అడ్డుకొని అలజడులు సృష్టించాలని చూస్తే సహించేది లేదని టీడీపీ నేతలు హెచ్చరించారు. మంగళవారం విజయపురిసౌత్ లో టీడీపీ నేతలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.టీడీపీ స్థానిక ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు షేక్ మస్తాన్ మాట్లాడుతూ ఓ దిన పత్రిక లో అధికార పార్టీ నేతలపై నిరాధారణ ఆరోపణలు,తప్పుడు కథనాలతో ఆకాశరామన్న వార్తలు ప్రచురిస్తూ స్థానికులకు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే జులకంటి బ్రహ్మానందరెడ్డి చొరవతో విజయపురిసౌత్ లో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి పనులు జరుగుతుంటే కొంతమంది మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అనుచరులు ఓర్వలేకపోతున్నారన్నారు.వైసీపీ నాయకులతో అంటకాగుతున్న స్థానిక టీడీపీ నేత అధికార పార్టీ నాయకులపై బురద జల్లే కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. వైసీపీ నేతలతో కలిసి అసత్య కధనాలు ప్రచురిస్తూ బురద చల్లాలని చూస్తే తాట తీస్తామన్నారు.మట్టి,ప్రభుత్వ క్వార్టర్ లు, భూములు,సీసీ రోడ్లపై వరుస అసత్య కధనాలు ప్రచురిస్తున్న ఆకాశరామన్న వార్తలకు భయపడేది లేదన్నారు.దమ్ము ధైర్యం ఉంటే తప్పుడు కథనాలపై బహిరంగ చర్చకు వచ్చి నిరూపించాలని సవాలు విసిరారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు,బొబ్బిలి చంద్రశేఖర్,మైలపల్లి అప్పలరాజు,షేక్ మస్తాన్,సిహెచ్ అప్పలరాజు,గంటా ధనుంజయ రావు,అన్వర్,చేపల భూలోక,రమేష్ నాయుడు,బాషా,రావుల శ్రీను,ఏసు తదితరులు పాల్గొన్నారు.

# గింజర్తి గ్రామంలో పునఃప్రారంభమైన పాఠశాల

ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026



అల్లూరి జిల్లా కొయ్యూరు గింజర్తి గ్రామంలో గతంలో 5వ తరగతి వరకు కొనసాగిన పాఠశాల తిరిగి పునఃప్రారంభమైంది. 2025లో విద్యాశాఖ నూతన మార్గదర్శకాల ప్రకారం చింతలపూడి గ్రామంలోని పాఠశాలను మోడల్ స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయడంతో గింజర్తి పాఠశాలలోని 3వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులను చింతలపూడి పాఠశాలలో విలీనం చేశారు.దీంతో తమ పిల్లల విద్య, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకున్న గింజర్తి గ్రామ ప్రజలు పాఠశాలను గ్రామంలోనే కొనసాగించాలని కోరుతూ పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రజల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ఎస్పీ, జిల్లా కలెక్టర్, ఎంఈఓతో పాటు సంబంధిత అధికారులు సమస్యనుఉన్నతాధికారులదృష్టికితీసుకెళ్లారు.అనంతరం ప్రభుత్వం నుంచి గింజర్తి గ్రామంలో పాఠశాలను కొనసాగించేందుకు ఆదేశాలు రావడంతో పాఠశాలను తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కొయ్యూరు సీఐ శ్రీనివాస్, ఎంఈఓ సింహాచలం, మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు విద్య ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్య ప్రాముఖ్యత, బాలికల విద్య, సైబర్ నేరాల నివారణ, మహిళలపై నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, గంజాయి మరియు అక్రమ సారా వల్ల కలిగే అనర్థాలపై గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులకు అవగాహన కల్పించారు.పిల్లల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# విదేశీ గడ్డపై త్రివర్ణ పతాకం... ఇప్పుడు ఏలూరు గడ్డపై విజయగర్వం!

## పుష్ప గుచ్ఛంతో అభినందిన కాపుదాసి రవికుమార్

ట్రై నెట్ న్యూస్। 18 ఆగస్టు 2026



దేశ ఖ్యాతిని ప్రపంచ వేదికపై చాటుతూ... ప్రతికూల పరిస్థితులను ఎదిరించి మంచు పర్వతాన్ని అధిరోహించి జాతీయ పతాకాన్ని రెపరెపలాడించిన ఏలూరు రూరల్ ఎస్సై వి. వెంకటేశ్వరరావు తన సాహస యాత్రను విజయవంతంగా ముగించుకుని ఈరోజు ఉదయం ఏలూరు చేరుకోన్నారు. ఏలూరు చేరుకున్న వి.వెంకటేశ్వరావు ను దళిత ప్రజా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాపుదాసి రవికుమార్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద కలిసి పుష్ప గుచ్ఛంతో అభినందించారు.మౌంట్ ఎల్బ్రస్‌పై 100 మీటర్ల పొడవైన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన అరుదైన ఘనత ఆయన సొంతం చేసుకున్నారు. ఇది కేవలం ఒక సాహస యాత్ర కాదు... దేశభక్తి, పట్టుదల, ఆత్మవిశ్వాసానికి నిదర్శనం.

పోలీస్ విధుల్లో నిత్యం ప్రజల భద్రత కోసం పనిచేస్తూనే మరోవైపు ఇంతటి సాహసోపేతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించడం ప్రత్యేక ప్రశంసలకు దారితీస్తోంది. ఎత్తైన పర్వతం కఠినమైన వాతావరణం ఎన్నో సవాళ్లు అయినా వెనక్కి తగ్గకుండా “దేశం కోసం ఏదైనా సాధించాలి” అనే సంకల్పంతో ముందుకు సాగారు వెంకటేశ్వరరావు.విదేశీ గడ్డపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... తిరిగి స్వదేశానికి వచ్చిన ఆయనను ఏలూరు ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈరోజు ఉదయం ఏలూరు చేరుకోన్న సాహసవీరుడికి స్వాగతం పలికేందుకు పోలీస్ శాఖతో పాటు అభిమానులు, ప్రజలు ఆసక్తిగా ఎదురువచ్చారుఒక పోలీస్ అధికారి ఒక పర్వతారోహకుడు ఒక దేశభక్తుడు మూడు పాత్రల్లోనూ తనదైన ముద్ర వేసిన వి. వెంకటేశ్వరరావు రానున్న రోజుల్లో మరిన్ని సాహసాలు చేసి మరిన్ని విజయలు పొందాలని దళిత ప్రజా సమితి అధ్యక్షులు కాపుదాసి రవికుమార్ అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుడిపూడి రమేష్,ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కాగిత డేవిడ్ రత్నం,ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షులు బత్తుల అశోక్,ఏలూరు నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు కాకర్ల రతన్ కుమార్ పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



## ఇందిరా ఈవెంట్స్ ఆధ్వర్యంలో




**చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 18 :**
తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని లలితా కళా వేదికలో నిర్వహించారు. ప్రముఖ గాయనీ సీతాదేవి నిర్వహణలో మధుర గాయనీ గాయకులు మాస్టర్ బాలాజీకుమార్ , వెంకట విశ్వనాథ్ ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## అలరించిన రాధికా సప్తస్వర రాగ వర్షిణి ఈవెంట్స్





**చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 18 :**
రాధికా సప్తస్వర రాగ వర్షిణి ఈవెంట్స్ " ఆధ్వర్యంలో రాధికా రాగరంజని – అఖిల స్వరమంజరి సమర్పణలో "సరిలేరు నీకెవ్వరు నరపాల సుధాకర " పేరిట సినీ సంగీత విభావరి త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికలో నిర్వహించారు. రాధిక శర్మ నిర్వహణలో మధుర గాయకులు దేవకృష్ణ, కూరపాటి రాంగోపాల్ సీతా రామయ్య, ఏ. నాగరాజ శర్మ అజయ్ కుమార్ వారణాసిడా. శాస్త్రి కొండేటి, సుబ్బ రెడ్డి, గాన సరస్వతి అఖిల , బి.మోహన కృష్ణ తదితరులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి. సహ వ్యవస్థాపకులు, వెంపటి వెంకటేశ్వర్లు సమన్వయ కర్తగా వ్యవహరించారు.

## అలరించిన 'ఆల్ టైమ్ బాలీవుడ్ హిట్స్ సంగీత విభావరి




**చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 18 :**
సుబ్బు మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రముఖ హిందీ చిత్రాల మధుర గీతాలతో "ఆల్ టైమ్ బాలీవుడ్ హిట్స్ – హాత్ మే మెహందీ.." పేరిట సినీ సంగీతవిభావరి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళా వెంకట దీక్షితులు కళావేదికలో నిర్వహించారు. సుబ్బు మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకులు రామ సుబ్రహ్మణ్యం నిర్వహణలో ప్రముఖ గాయనీ, గాయకులు కృష్ణ ప్రసాద్ ప్రభాల, గోపి, నాగేందర్, కమలేష్ దేశాయ్, అరుణ్ కుమార్, దిలీప్ కొఠారి, అనంత జ్యోతి, ఆమ్నా, అనుష , కిరణ్మయి సూరి, అంజలి కులకర్ణి, పూజా మహేంద్ర, సోనాలి తదితరులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి. కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షురాలు ఎస్. ప్రసన్న లక్ష్మి తెలిపా




## అద్భుతమైన సాహితీమూర్తి వెంకట్ నాగం: ఆచార్య కొలకలూరి ఇనోక్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 18 :**
తెలుగు సాహిత్యంలో తనదైన ముద్ర వేసిన రచయిత వెంకట్ నాగం ఒక అద్భుతమైన సాహితీమూర్తి అని ప్రముఖ రచయిత, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనోక్ అన్నారు. మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ , తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త నిర్వహణలో రచయిత వెంకట్ నాగం రచించిన "రచ్చబండ చర్చలు" , "కలగూర గంప" పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం గానసభ అధ్యక్షుడు కళావిఎస్ జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ కాలం రచయితగా, నిక్కచ్చిగా వ్యాసాలు రాసే నిఖార్సయిన విశ్లేషకుడిగా ఆయన సమాజానికి దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. వెంకట్ నాగం రాసిన ప్రతి వ్యాసంఎంతోతృప్తిగా, ఆనందంగా, అంకితభావంతో రాసినట్లుగా స్పష్టమవుతుందని తెలిపారు. కళలు, సాహిత్యం, సమాజ పోకడలపై ఆయన చూపిన నిక్కచ్చితనం,సత్యసంధతపాఠకులనుఆలోజింపజేస్తాయని వివరించారు. సభను ప్రారంభించిన తెలుగు అకాడమీచైర్మన్ఆచార్యకూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ మాతృభాషపై ఉన్న మక్కువతో రచయిత వెంకట్ నాగం "భాషను అభివృద్ధి చేయాలి", "రక్షించుకోవాలి" అనే రెండు విశిష్టమైన గ్రంథాలనురచించడంఅభినందనీయమని కూరపాటి వెంకటనారాయణ పేర్కొన్నారు. మాతృభాషలో సమాజానికి ఉపయోగపడే అనేక అంశాలపై పుస్తకాలను తీసుకురావడం శుభపరిణామమని ఆయన అన్నారు. రోజురోజుకూ విధ్వంసమవుతున్న సామాజిక విలువలను పరిరక్షించుకోవడానికి, తెలుగు భాషా వికాసానికి ఇటువంటి పుస్తకాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. మాతృభాషను








కాపాడుకుంటూ, తదుపరి తరాలకు అందించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వంశీ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ వంశీ రామరాజు పాల్గొన్నారు. రచయిత వెంకట్ నాగం మాట్లాడుతూ తన పుస్తకాల వెనుక ఉన్న భావజాలాన్ని, రచనలోని అనుభవాలను సభతో పంచుకున్నారు. కాగా కలగూర గంప గ్రంథాన్ని ఆచార్య కొలకలూరి ఇనాక్ కు రచయిత వెంకట్ అంకితమిచ్చారు. సభా కార్యక్రమానికి ముందు సంయుక్త చే సంగీత విభావరీ, అనంతరం నిప్పాని



వెంకట రత్నమాల చే సంగీత నృత్య కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా అలరించాయి.

## వారణాసి -- ప్రపంచ స్థాయిలో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న రాజమౌళి--మహేష్‌బాబు చిత్రం

**ట్రై నెట్ న్యూస్, 18 ఆగస్టు 2026**
తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్‌స్టార్ మహేష్‌బాబు కలయికలో రూపొందుతున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం లి'వారణాసి'లిపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మహేష్‌బాబు 'రుద్ర' పాత్రలో కనిపించనున్నారు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం సినిమా చిత్రీకరణ దాదాపు 80 శాతం పూర్తయింది. మిగిలిన భాగాన్ని పూర్తి చేసే పనిలో రాజమౌళి బృందం నిమగ్నమై ఉంది.

మహేష్‌బాబు పుట్టినరోజున ప్రత్యేక కానుక
ఆగస్టు 9న మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా 'వారణాసి' నుంచి విడుదలైన కొత్త చిత్రాలు అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని కలిగించాయి. రుద్ర పాత్రలో మహేష్‌బాబు లుక్ ఇప్పటివరకు ఆయన కనిపించిన పాత్రలకు పూర్తి భిన్నంగా ఉంది. గంభీరమైన రూపం, సాహసోపేతమైన శరీర భాష, ప్రత్యేకమైన వేషధారణతో కనిపించిన మహేష్ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అయ్యాయి.

మహేష్‌బాబు పాత్రను దర్శకుడు రాజమౌళి ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్లు ఈ చిత్రాల ద్వారా స్పష్టమవుతోంది. అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ సినిమా నుంచి వచ్చిన తాజా దృశ్యాలు సినిమాపై ఉన్న ఆసక్తిని మరింత పెంచాయి.

**ఐమాక్స్ సాంకేతికతతో చిత్రీకరణ**
'వారణాసి'కి సంబంధించిన మరో ముఖ్యమైన విశేషం దాని చిత్రీకరణ సాంకేతికత. ఈ సినిమాను పూర్తిగా ఐమాక్స్ ధృవీకరించిన డిజిటల్ కెమెరాలతో చిత్రీకరిస్తున్నట్లు రాజమౌళి వెల్లడించారు. ఈ విధంగా పూర్తిగా ఐమాక్స్ కోసం చిత్రీకరించబడుతున్న అరుదైన చిత్రాల్లో 'వారణాసి' ఒకటిగా నిలుస్తోంది. ప్రపంచ ప్రఖ్యాత దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన 'ది ఒడిస్సీ' తర్వాత ఈ స్థాయిలో ఐమాక్స్ చిత్రీకరణకు ప్రాధాన్యం ఇస్తున్న సినిమాగా 'వారణాసి'పై అంతర్జాతీయంగా కూడా ఆసక్తి ఏర్పడింది.ఇలాంటి సాంకేతికతను ఉపయోగించడం వల్ల భారీ యాక్షన్ సన్నివేశాలు, ప్రకృతి దృశ్యాలు, యుద్ధ ఘట్టాలు, ప్రత్యేక ప్రభావాలతో కూడిన సన్నివేశాలు ప్రేక్షకులకు మరింత అద్భుతమైన అనుభూతిని అందించే అవకాశం ఉంది.

**రాజమౌళి మార్క్ భారీ యాక్షన్**
సినిమా ప్రధాన యాక్షన్ సన్నివేశాల్లో చాలా భాగం ఇప్పటికే పూర్తయినట్లు రాజమౌళి గతంలో



వెల్లడించారు. ప్రస్తుతం కథను ముందుకు తీసుకెళ్లే అనుసంధానసన్నివేశాల చిత్రీకరణ జరుగుతున్నట్లు సమాచారం. సెప్టెంబర్ లేదా అక్టోబర్ నాటికి ప్రధాన చిత్రీకరణ పూర్తయ్యే అవకాశాలున్నాయి.

రాజమౌళి సినిమా అంటే కథతో పాటు యాక్షన్, భావోద్వేగం, దృశ్య వైభవం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' చిత్రాలతో ప్రపంచ ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆయన ఈసారి మహేష్‌బాబునుమరింత విశాలమైన ప్రపంచంలోకి తీసుకెళ్తున్నారనే వార్తలు అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

**ప్రియాంక చోప్రా పాత్రపై ఆసక్తి**
ఈ సినిమాతో ప్రియాంక చోప్రా తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆమె, రాజమౌళి దర్శకత్వంలో మహేష్‌బాబుతో కలిసి నటించడం 'వారణాసి'కి అదనపు ఆకర్షణగా మారింది.

ప్రియాంక స్వయంగా ఈ సినిమా కోసం సుమారు 14 నెలలుగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. రాజమౌళి చిత్రీకరణ విధానం ఎంతో సమయం తీసుకుంటుందని, సినిమాలో తనకు అనేక సాహసోపేతమైన నెమ్మది దృశ్యాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.

తెలుగు భాషపై కూడా ఆమె ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటున్నట్లు గతంలో వెల్లడించారు. ఆమె పాత్రకు తెలుగులో స్వయంగా గాత్రదానం చేస్తారా లేదా అన్నది ఇంకా అధికారికంగా తేలలేదు.

పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా
మలయాళ అగ్ర నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ చిత్రంలో కీలకమైన ప్రతినాయక పాత్రలో కనిపించనున్నారు. ఆయన పాత్ర గురించి చిత్రబృందం పూర్తి వివరాలను ఇప్పటికీ రహస్యంగా ఉంచుతోంది. మహేష్‌బాబు--పృథ్వీరాజ్ మధ్య పోరాట సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశం ఉంది.

**పురాణం--సైన్స్ ఫిక్షన్ కలయిక?**
'వారణాసి' కథకు సంబంధించి అధికారికంగా వెల్లడైన సమాచారం చాలా పరిమితంగానే ఉంది. అయితే సినిమా కాల ప్రయాణం, సాహసం, పురాణ అంశాలు, ఆధునిక సాంకేతికత వంటి విభిన్న అంశాలను కలిపి రూపొందిస్తున్నట్లు అనేక కథనాలు వెలువడ్డాయి. రామాయణానికి సంబంధించిన ఒక భారీ ఘట్టం సినిమాలో ఉండబోతుందనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ వివరాల్లో చాలా వరకు ఇంకా అధికారికంగా ధృవీకరించబడలేదు.

కథలోని కీలక అంశాలను రాజమౌళి ఉద్దేశపూర్వకంగానే రహస్యంగా ఉంచుతున్నట్లు తెలుస్తోంది. ప్రేక్షకులు థియేటర్లలోనే కథను అనుభవించాలన్నది ఆయన ఉద్దేశంగా కనిపిస్తోంది.

**2027లో ప్రపంచ ప్రేక్షకుల ముందుకు**
ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం 'వారణాసి' 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే తుది విడుదల తేదీపై చిత్రబృందం నుంచి వచ్చే అధికారిక ప్రకటనే ఖచ్చితమైనదిగా పరిగణించాలి.మొత్తం మీద 'వారణాసి' కేవలం ఒక తెలుగు సినిమా మాత్రమే కాకుండా భారతీయ సినిమాను ప్రపంచ ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లే మరో భారీ ప్రయత్నంగా కనిపిస్తోంది. మహేష్‌బాబు స్టార్ ఇమేజ్, రాజమౌళి దర్శకత్వ ప్రతిభ, ప్రియాంక చోప్రా అంతర్జాతీయ గుర్తింపు, పృథ్వీరాజ్ నటన, అత్యాధునిక చిత్రీకరణ సాంకేతికత---ఖశ్రీశ్రీ కలిసి ఈ చిత్రంపై అంచనాలను ఆకాశానికి చేర్చాయి.

ఇప్పటికే విడుదలైన మహేష్‌బాబు 'రుద్ర' రూపం అభిమానులను ఆకట్టుకోగా, మిగిలిన చిత్రీకరణ పూర్తయ్యే కొద్దీ మరిన్ని ఆసక్తికరమైన వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. టీజర్, గ్లింప్స్, పాటలు, ట్రైలర్ వంటి తదుపరి ప్రచార కార్యక్రమాల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

'వారణాసి'తో రాజమౌళి మరోసారి భారతీయ సినిమా సరిహద్దులను దాటి ప్రపంచ వేదికపై తన ముద్ర వేయనున్నారా? మహేష్‌బాబు రుద్రగా ఎలాంటి సంచలనం సృష్టించనున్నారో తెలుసుకోవాలంటే 2027 వరకు వేచి చూడాల్సిందే.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136